ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 259, పేజీలు : 12 వెల : 6.50

బిల్కిన్ బానో కేసు: నవంబర్ 29కి వాయిదా

జయలలిత మృతి కేసు: శశికళపై విచారణ!

9లో



## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి. రాజా

### మోడీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యం: మహాసభల తీర్మానం

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** అసమర్థ విధానాలతో దేశాన్ని అధోగతి పాల్జేస్తున్న ప్రధాని నరేంద్రమోడీని గద్దె దించే పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మరో పర్యాయం స్పష్టం చేసారు.ఈ ప్రధాన లక్ష్యం కోసం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులనే ఏకం చేసేందుకు సిపిఐ ప్రయత్నిస్తోందని తెలిపారు.ఆయన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ గురుదాస్ గుప్తా నగర్‌లో సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి.ఈ నెల 14వ తేదిన ఆరంభమైన ఈ మహాసభల తొలి రోజున భారీ ర్యాలీ, బహిరంగ సభజరిగింది. ఆ మరుసటి రోజు ≫11



సుగంబాబు (ఫైల్)

## 'రెక్కలు' కవి సుగంబాబు కన్నుమూత

**హైదరాబాద్ / గుంటూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ కవి, పైగంబర కవుల్లో ఒకరైన సుగంబాబు(74) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు.. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.. గుంటూరుకు చెందిన సుగంబాబు రచయిత, దర్శకుడు, జర్నలిస్టుగా కూడ పనిచేశారు. జర్నలిజంలోకి రాకముందు ≫2



## మిర్చి బంగారం!

### క్వింటాలు రూ. 90 వేలు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండు మిర్చి బంగారం ధరను మించిపోయింది. దేశీ మిర్చి ధర మరోసారి ఆల్ టైం రికార్డును నమోదుచేసింది. రాష్ట్రంలోని వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి ఏకంగా 90 వేలరూపాయలుపలికి చరిత్రను సృష్టిం ≫2

## ఆరుతడి పంటలకు మద్దతు ధర పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశంలోని రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. రైతుల ఆదాయం, పంటల ఉత్పత్తి పెంపునకు ప్రోత్సాహంలో భాగంగా ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో మంగళవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) రబీ పంటలకు మద్దతు ధర పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ ఆరుతడి పంటలకు మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశంలో గోధుమ,కందులు, శన ≫2

## పట్టణ ప్రాంతాల్లోనూ భూరక్ష పథకం



### 123అర్బన్ ప్రాంతాల్లో 15లక్షల ఎకరాల్లో సర్వే

### తొలివిడత హక్కుపత్రాలు నవంబర్‌లో అందజేత

### సమగ్రభూసర్వేతో రెవెన్యూ ప్రక్షాళనం: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ,నగర ప్రాంతాల్లో కుడా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మున్సిపాలిటీలు,నగర పంచాయతీలు,నగరపాలక సంస్థలతో కలిపి 123 ప్రాంతాల్లో 15,02,392 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తామన్నారు.నవంబరులో తొలివిడుత సర్వే నిర్వహించిన గ్రామాల్లో హక్కుల పత్రాలు అందిస్తామని తెలిపారు.వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై సమీక్షను నిర్వహించారు, ఈ సందర్భంగా సమగ్ర సర్వే పురోగతిపై అధికారుల నుంచి నివేదికలను సీఎం జగన్ తీసుకున్నారు.సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ 2023 జనవరిలో సర్వే ప్రక్రియను ప్రారంభించి మే నెల నుంచి హక్కులపత్రాలను పంపిణీ ప్రారంభమయ్యేలా ముందుకుసాగుతామన్న అధికారులు ఆ దిశలో కార్యచరణ చేపట్టాలన్నారు.అందుకు అనువుగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు.ఆగస్టు23 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు.తమ ప్రభుత్వం చేపట్టిన ఈ పని వలన రెవెన్యూ వ్యవస్థ సమగ్రం ప్రక్షాళనవుతుందన్నారు.దీని వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దుగ్ధతో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.తాము ఎటువంటి అడ్డంకులు సృష్టి చేస్తున్నామన్నారు.ప్రజలు నమ్మి పాలన అప్పగించారని,వారికి మంచి చేసే దిశలోనే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు(మొబైల్ ట్రైబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసుకునిరావాలని అధికారులను ఆదేశించారు.వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.సర్వేకి సంబంధించినప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి,సంచార న్యాయశాలలు,గ్రామాల సచివాలయాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితరంశాలపై అధికారులనుంచి సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు.సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వ పరమైనవి.వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు. సర్వేనంబర్లు జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు.దీనివల్ల కొనగోలుదారులకు ఈభూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా?లేదా? ≫2

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కలిసి నడుస్తాం

### చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంఘీభావం

### తెలియజేయడానికి వచ్చానన్న చంద్రబాబు

### అన్ని రాజకీయ పార్టీలతో కలిసి వైఎస్సార్సీపై పోరాటం

### టిడిపి, జనసేనకే కాదు, మిత్రపక్షమైన బిజెపికి కూడా ఇలాంటి పరిస్థితే రావొచ్చు: పవన్



మంగళవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్


**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు స్పష్టం చేసారు.జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను మంగళవారం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు,అసెంబ్లీలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు కలుసుకున్నారు. ఇది ఏపీ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యతాంశంగా మారింది. దాదాపు ఐదేళ్ల తరువాత పవన్, చంద్రబాబులు భేటీ అయ్యారు.విశాఖ పట్టణంలో నిన్న,మొన్న చోటు చేసుకున్న సంఘటనలు,పవన్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపట్ల చంద్రబాబు ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శలు చేసారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో బసచేస్తున్న పవన్ కల్యాణ్‌ను ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆయనను కలుసుకున్నారు.భారత జనతా పార్టీతో జనసేనకు పొత్తు ఉన్న వారితో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నామని పవన్ తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో చంద్రబాబు జనసేనాని పవన్‌ను కలుసుకుని,పలు అంశాలపై చర్చలు జరిపారు.కీలకంగా ప్రభుత్వం విపక్షాలను అణచివేసేందుకు పోలీసు యంత్రాంగాన్ని పూర్తి దుర్వినియోగం చేసుకుంటుందనే అంశంపై వారిద్దరి మధ్య ప్రస్తావనకు వచ్చింది.ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రతి పోరాటానికి

### ప్యాకేజి స్టార్‌నంటే చెప్పుతో కొడతా.. | బిజెపితో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నాం: పవన్

2లో

జనసేనకు తెలుగుదేశం మద్దతు ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. రాజకీయంగా తాము కొత్త వ్యూహాన్ని అనుసరిస్తామని, ఈ విషయంలో పార్టీలో చర్చించుకుంటామని పవన్ చంద్రబాబుకు స్పష్టం చేశారు. ≫2

## వేగంగా వ్యాపిస్తున్న బిఎఫ్-7 కొత్త వేరియంట్



### మొదటికేసు గుజరాత్‌లో గుర్తింపు

### మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

**ముంబయి, అక్టోబరు 18:** అత్యంత వేగంగా వ్యాప్తిచెందే కరోనా ఉపవేరియంట్‌ను కొత్తగా గుర్తించారు. బిఎఫ్.7 వైరస్‌ను భారత్‌లో మొదటిసారి గుర్తించారు. మొదటి సారి చైనాలో గుర్తించిన ఈవైరస్ శరవేగంగా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, బెల్జియం లకు విస్తరించింది. మొట్టమొదటి కేసును గుజరాత్‌లో గుర్తించారు. ≫11

## కుప్పకూలిన హెలికాప్టర్

### కేదార్‌నాథ్‌లో దుర్ఘటన

### పైలట్ సహా ఏడుగురు మృతి

**డెహ్రాడూన్, అక్టోబరు 18:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌కు సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో వెళుతున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. కేదార్‌నాథ్ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోఉన్న గరుడ్ చట్టీ ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పైలెట్ సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు యాత్రికులతో బయల్దేరిన ఈ హెలికాప్టర్, టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కూలిపోయింది. ≫2



కేదార్‌నాథ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ దగ్ధమవుతున్న దృశ్యం

## రాష్ట్రంలో జంగిల్ రాజ్

### ఏపీలో అంబేద్కర్ రాజ్యంగం అమలు కాలేదు, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోంది

### కడప కేంద్ర కారాగారంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన నారా లోకేష్

**కడప క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ ధ్వజమెత్తారు. అక్రమ కేసులతో కడప కేంద్ర కారాగారంలో ఉన్న ప్రొద్దుటూరు తెదేపా ఇన్‌ఛార్జి జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం నారా లోకేష్ పరామర్శించారు. హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు తెదేపా నాయకులు కడప పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా ఇన్‌ఛార్జి ఆర్. శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మల్లెల లింగారెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, కడప మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు



మంగళవారం మీడియాతో లోకేష్

మార్గం ద్వారా కడప కేంద్ర కారాగారానికి చేరుకున్న లోకేష్ సుమారు గంట పాటు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మిలాకత్ నిర్వహించారు. నారా లోకేష్ కడపకు రానున్న నేపథ్యంలో జిల్లా పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించి అడుగడుగునా బందోబస్తు నిర్వహించారు. జైల్లో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కలిసే సమయంలో 5 మందిని మాత్రమే లోకేష్‌తో పాటు అనుమతించారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టు నుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపరిపాలన కొనసాగుతోందని అవినీతి ఆరోపణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన రాష్ట్ర సీఎం జగన్ తెదేపా నాయకులు, కార్యకర్తలపై ఇప్పటికే ఎన్నో కేసులు పెట్టారన్నారు. 60 మంది ముఖ్య నాయకులు, 5వేల మంది కార్యకర్తలు, 70 మంది కార్యకర్తలను, నాయకులను హత్య చేశారన్నారు. వేల కోట్ల ఆస్తిని పేదలకు దానం చేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు అని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి వేధించిన చెత్త ప్రభుత్వమని విమర్శించారు. అంతే కాకుండా సీనియర్ నాయకులు ఎనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చిన్నరాజప్ప కాకినాడలో ఓ వివాహానికి వెళ్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ నిలదీస్తున్నారని ≫11

## పవన్ ప్యాకేజి స్టారే, దత్తపుత్రుడే

### మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు మూమ్మాటికి పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టారే నని,చంద్రబాబుకు దత్తపుత్రుడే మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.వైకాంగ్రెస్ నేతలను మంగళగిరిలో జరిగిన జనసేన కార్యకర్తల సమావేశంలో అత్యంత పచ్చిబూతులు,తిడుతూ వైకాంగ్రెస్ కార్యకర్తలను చెప్పు తీసుకుని కొడతానని రెచ్చిపోయాడన్నారు. ఇప్పటి వరకు తాను పవన్ ప్యాకేజీ స్టార్ అనలేదని,ఇప్పుడు జరిగిన పరిణామాలతో నమ్ముతున్నారన్నారు.ఎక్కడ ఎవ్వరిని కొడతాడో చెబితే అక్కడికి వస్తామన్నారు.తనను ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతానంటూ,రాయడాని వీలులేని భాషలో ఆరోపించారు.దీంతో వైకాంగ్రెస్ నేతలు రంగంలోకి దిగారు. వారిలో జోగి రమేష్, అమర్నాథ్‌రెడ్డి,అంబటి రాంబాబు, కొట్టు సత్యనారాయణలు, పలువురు శాసనసభ్యులు పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అని ఆరోపించారు. ఏ సెంటరుకు రమ్మంటే వస్తామని, తమపై దమ్ముంటే యుద్ధం చేయాలన్నారు. రౌడీలు,గుండాలు ఈ వెనుక ఉన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో నువ్వు పార్టీ కార్య కర్తలు ముసుగులు కప్పి దాడులు చేయిం చావన్నారు.ఈ నేపథ్యంలో పవన్ మాట్లాడిన వెంటనే సహజంగా వెంటనే ప్రత్యారోపణలకు దిగే మాజీ మంత్రి పవన్‌పై



మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభలో నువ్వు మాట్లాడలేదు, చంద్రబాబు స్క్రిప్ట్ చదివావు అన్నారు.నీకో స్థిరత్వం లేదు,నోటికి వచ్చింది వాగుతావు. ≫11



మంగళవారం జోడో యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ

## జోరుగా జోడో యాత్ర

### రాహుల్‌కు మద్దతుగా యాత్రలో పాల్గొన్న కెవిపి, రఘువీరా, బాపిరాజు ప్రభృతులు

**ఆలూరు,అక్టోబరు 18,ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల తనయుడు ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుండి ప్రారంభమైన భారత్ జోడో యాత్ర మంగళవారం ఉదయం 7గంటలకు ఏపిలోని కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వికి చేరుకుంది. రాహుల్ గాంధీకి రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ మంత్రులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆయనకు పూల మాలతో ఘనస్వాగతం పలికారు. హాలహర్వి బస్టాండ్ వద్ద ఉదయం 7.15ని॥లకు ప్రారంభమైన జోడో యాత్ర కురువల్లి,అగ్రహారం మీదుగా,ఆలూరు సమీపానికి చేరుకుంది. అల్పాహారం సేవించి విరామం తీసుకున్నారు. సాయంత్రం 4గంటలకు యాత్ర ప్రారంభమై ఆలూరు,హులేబీడు,మణేకుర్తి గ్రామానికి చేరుకుని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశాన్ని అప్పుల ఊబిలో బిజెపి పడేసిందన్నారు. గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గిస్తామని,రైతులకు రూ.3లక్షల రుణమాఫీ అందిస్తామని, నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.6వేలు అందిస్తామని, ఏపికి ప్రత్యేక హోదా అమలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం రాత్రి చాగి గ్రామానికి చేరుకుని బసచేశారు. హాలహర్విలో ప్రారంభమైన పాద యాత్రకు మద్దతుగా ఏపిలోని పలువురు కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సన్నిహితుడు కెవిపి రామచంద్రరావు, మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి,పి సుబ్బరామిరెడ్డి, కనుమూరి బాపిరాజు, చింతామోహన్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్,తెలంగాణ పిసిసి మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి జెడి శీలం, పొప్పుల రాజు,ఏపి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్,మాజీ ఎంపి హర్షకుమార్,వరదరాజులురెడ్డి, కర్ణాటక కెపిటిసి అధ్యక్షులు డికె శివకుమార్, పార్థసారథిరెడ్డి, లక్ష్మీనరసింహయాదవ్ తదితరులు యాత్రలో పాల్గొన్నారు.

ఆలూరు నియోజకవర్గంలో మంగళవారం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలూరు పట్టణం జనసంద్రంగా మారింది. అలాగే రాహుల్‌గాంధీ పాద యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



జనసేన సభలో చెప్పును చూపిస్తున్న పవన్ కల్యాణ్

# ప్యాకేజి స్టారంటే ఇక ఊరుకోను,చెప్పుతో కొడతా

**చర్చా వేదికలకు వెళ్లండి, వైకాంగ్రెస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాదండంటూ క్యాడర్‌కు ఆదేశం**

**పల్నాటి బ్రహ్మనాయుడు నాకు ఆదర్శం,అందరిని గౌరవిస్తా, అధికారపార్టీ కాపు నాయకులు ఆ పార్టీకి ఊడిగం చేసుకోండి**

**తెలంగాణలో 2 నుంచి 7 ఎంపి స్థానాలకు పోటీ చేస్తా: పవన్**

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీతో పొత్తున్నా, ఆ పార్టీతో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నామని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేసారు.తమను ఆ పార్టీ రోడ్డు మ్యాప్ అడగడమేమిటని,దీనిపై అనేక విమర్శలు వస్తున్నాయన్నారు.ఈ పార్టీపై తమ సంబంధాల గురించి ఆయన మాట్లాడుతూ ఇక ఈ రోజు నుంచి రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారుతుందన్నారు.ఆయన మంగళవారం జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీ నేతలపై తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేసారు.తనను తరచు ప్యాకేజ్ స్టార్ అంటూ వైకాంగ్రెస్ నేతలు అంటున్నారన్నారు.ఇకపై ఎవరైనా అలా మాట్లాడితే చెప్పుతీసుకుని కొడతానన్నారు.తాను ఎవ్వరినైనా గౌరవ భావంతో మాట్లాడతానన్నారు. తక్కువ చేసి మాట్లాడితే తాను తీవ్రంగా మాట్లాడతానన్నారు. తాను ఏదీ మాట్లాడినా భావస్వేచ్ఛకు లోబడే మాట్లాడతానన్నారు. తనను చులకన చేసి మాట్లాడితే వారిని సహించనన్నారు.చెప్పు తీసుకుని కొడతానన్నారు.సభ పూర్వకంగా ఆయన చెప్పు తీసి చూపించారు.గతం,వర్తమానం,భవిష్యత్తు అన్ని మాట్లాడుకుందామన్నారు. తాను స్కార్పియోలు కొంటే ఎవ్వరిదగ్గరది ప్రశ్నించారన్నారు..గత 8 ఏళ్లగా తాను ఆరు సినిమాలు చేసానన్నారు.రూ.100కోట్ల నుంచి రూ.120 కోట్లు ఆదాయం సంపాదించానన్నారు.రూ.33 కోట్లపైగా పన్నులు చెల్లించానన్నారు. తన పిల్లల పేరిట ఉన్న ఫిక్సిడ్ డిపాజిట్లు తీసి పార్టీ కార్యాలయం కోసం ఇచ్చామన్నారు. రెండు రాష్ట్రాల సీఎం సహాయనిధికి రూ.12 కోట్లు అయోధ్య రామాలయ నిర్మాణానికి రూ.30లక్షలు ఇచ్చానన్నారు.పార్టీ పెట్టిన దగ్గర నుంచి బ్యాంకుల్లో రూ.15.58కోట్లు కార్పస్‌ఫండ్ విరాళాలు వచ్చాయన్నారు.కౌలు రైతు భరోసా యాత్ర కోసం రూ.3.50కోట్లు వచ్చాయన్నారు.. నా సేన కోసం నా వంతు"కు రూ.4కోట్లు అందాయన్నారు.తనను ప్యాకేజీ.ప్యాకేజీ అంటే వైకాంగ్రెస్ గుండాల దవడ వాచిపోయేటట్లు కొడతానని, ఇంతకాలం తన సహనం వారిని కాపాడిందన్నారు.వారిని ఒంటి చేత్తో పీక పిసికి చంపేస్తానన్నారు.తను యుద్ధానికి సిద్ధంగా ఉన్నానని,రాడ్లతోనా,హాకీ స్టిక్కులతోనా దేనితో వస్తారో రండి ,తేల్చుకుందామంటూ సవాల్ చేసారు.అధికార పార్టీలో అందరు నీచులని తాను అనన్నారు.కానీ వారి సమూహం ఎక్కువ అన్నారు.కులాల పేరు పెట్టి విమర్శలు ఏమిటన్నారు.కాపులు పెద్దన్న పాత్ర పోషించాలని నేను ఊరికే చెప్పలేదన్నారు.పల్నాటి బ్రహ్మనాయుడిని ఆదర్శంగా తీసుకుని చెప్తానన్నారు. నిమ్నవర్గానికి చెందిన కన్నమనాయుడుని సైన్యాధిపతిని చేసారన్నారు.,అన్ని కులాలు సమానమని చెప్పేందుకు చాపకూడు సిద్ధాంతం తెచ్చారన్నారు.అధికార పార్టీ కాపు నాయకులు ఊడిగం చేసుకోవచ్చునన్నారు.కానీ కాపులను లోకువ చేయొద్దని వ్యాఖ్యానించారు.భారతమ్మను తిడితే మీకు బాధ కలిగింది,మా అమ్మ అంజనమ్మను తిట్టినప్పుడు మీ క్యాడరును ఎందుకు అదుపు చేయలేక పోయారన్నారు.వైకాంగ్రెస్ పార్టీ గుండాలు పద్ధతిగా మాట్లాడితే పద్ధతిగానే వ్యవహరిస్తానన్నారు.లేకుంటే చెప్పుతో కొడతానని, ప్రతి ఒక్కరు డిబేట్లకు వెళ్లండి, ఏమైనా తేడాగా మాట్లాడితే పబ్లిక్ బాదేయండంటూ పవన్ సంచలన వ్యాఖ్యలు చేసారు.భారతీయ జనతాపార్టీతో పొత్తు ఉన్నా.వారి తీరు బాగోలేదన్నారు.తమకు భారతీయ జనతా పార్టీ అన్నా, ప్రధాని నరేంద్ర మోదీ అన్న అపార గౌరవం,అభిమానం ఉన్నాయన్నారు.అంత మాత్రం చేత వారికి ఊడిగం చేయలేమన్నారు.బిజెపితో కలిసి పూర్తి స్థాయిలో ముందుకు వెళ్లలేకపోతున్నామన్నారు.ఈ విషయం ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి తెలుసునన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తుంటే విశాఖ వాళ్లకు ఉండాలి కోసం రావడం లేదన్నారు. కార్మికుల్లారా..మీరు కదలిరండి,నేను నిలబడతానని ఆయన ఆవేశంగా మాట్లాడారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నేను అడ్డంగా నిలబడతానన్నారు.అవసరమైతే ప్రాణాలిస్తానన్నారు. పటేల్ తరువాత అత్యంత బలమైన అమిత్‌షాతో నేను ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని మాట్లాడన్నారు. విశాఖ స్టీలు ప్లాంటుకు గనులు ఎందుకు కేటాయించరని?ప్రశ్నించారు.జిందాల్ స్టీలుకు ప్రైవేటు గనులు ఉండగా లేనిది, విశాఖ స్టీల్ ప్లాంటుకు ఎందుకు ఉండకూడదన్నారు. ఉత్తరాంధ్ర గురించి వైకాంగ్రెస్ వారికి ఏమీ తెలుసునన్నారు. ఈ నేల మీద నాకు ప్రేమ ఉందన్నారు. కోనసీమలో వాళ్ళ మంత్రి ఇల్లు వాళ్లే తగలబెట్టేసి, చిచ్చు పెట్టే ప్రయత్నం చేసారన్నారు.పోలీసులంటే మాకు కోపం లేదని, గౌరవమన్నారు.రేపు వాళ్లు తమ గొడుగు కింద పని చేయాలన్నారు.తెలంగాణ మహా చైతన్యం ఉన్న భూమి అన్నారు.త్యాగాల వలనే తెలంగాణా వచ్చిందన్నారు.ఆ రాష్ట్రంలో రెండు లేదా ఏడు ఎంపీ సీట్లకు పోటీ చేస్తామన్నారు.

# కలిసి నడుస్తాం

ఏపీ నుంచి తెలంగాణ వేరు పడిన పరిణామాల్లో 2014లో పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రకటించారు.ఇది జరిగిన తరువాత 2015లో పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు నేరుగా ఆయన ఇంటికి వెళ్లి చర్చలు జరిపారు.ఆ తరువాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకున్నా టీడీపీ,బిజెపి కూటమికి మద్దతుగా నిలిచింది. 2019ఎన్నికల నాటికి జనసేన, తెలుగుదేశంపార్టీల మధ్య వైరుధ్యాలు రావడంతో ఆ రెండు పార్టీలు విడిగా పోటీకి సిద్ధపడ్డాయి, వామపక్షాలు, బిఎస్‌పితో కలిసి జనసేన ఎన్నికలకు వెళ్లింది. కేవలం రాజోలు సీటు గెలుచుకుంది.టీడీపీ 23 సీట్లతో విపక్షానికి పరిమితమైంది. ఈ క్రమంలో ఎన్నికల అనంతర పరిణామాల్లో జనసేన బిజెపితో సహవాసం చేస్తోంది.అయితే తెలుగుదేశం తో భావ సారుప్యం ఉన్నట్లుగా వ్యవహరిస్తూ వచ్చే విమర్శలను అధికారపార్టీ నుంచి ఎదుర్కొంటుంది.జనసేన కల్యాణ్ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగానే వ్యవహరిస్తున్నారు. టీడీపీ, జనసేన కలిసికట్టుగా ముందుకు వెళ్లాయనే ప్రచారం ఈ మధ్య రాజకీయాల్లో కొత్తగా ప్రచారంలోకి వచ్చింది.ఈ క్రమంలో చంద్రబాబు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.జనసేన పార్టీ నాయకులు నాగేంద్రబాబు, నాదెండ్ల మనోహర్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు మీడియాతో కలిసికట్టుగా మాట్లాడారు.చంద్రబాబు మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు నుంచి వస్తూ పవన్ ఇక్కడున్నారని తెలిసినేరుగా వచ్చానన్నారు. ముందుగా ఈ విషయం ఎవ్వరికి చెప్పలేదన్నారు.పవన్‌ను కలిసి సంఘీభావం తెలిపేందుకే వచ్చానన్నారు.నాగరిక ప్రపంచంలో ప్రజాస్వామ్యంలో విశాఖలో జరిగిన తీరు చూస్తే బాధేస్తోంది.పవన్ కల్యాణ్ విశాఖలో కార్యక్రమం పెట్టుకునేందుకు వెళ్తే పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు.ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఒక ఉన్మాది పాలనలో పైశాచికానందం పొందేందుకు తప్పుడు పనులు చేసేందుకు పోలీసులను దిగజారుస్తున్నారు. ఒక పోలీసు అధికారి నడిరోడ్డుపై పవన్‌వాహనం ఎక్కి నిలబడి,లైట్లు ఆపి తీసుకుని వెళ్ళే పరిస్థితి నెలకొందన్నారు .ప్రజాస్వామ్యం ఉందో లేదన్నారు.రాజకీయం లేక పోతే ప్రజా స్వామ్యం లేదన్నారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో వైకాంగ్రెస్ అంత నీచమైన పార్టీ లేదన్నారు. .ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కలిసి రావాలని పవన్ కోరామన్నారు.ఎవ్వరెలా పోటీ చేస్తారో తరువాత విషయం,ప్రజాస్వామ్య పరిరక్షణకు రాష్ట్రంలో భావసారూప్యతగల పార్టీ కలిసి పనిచేయాలన్నారు. విశాఖలో జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న క్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారు.సంఘీభావం తెలిపేందుకు వచ్చిన చంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాస్వామ్యంలో తమకు,టీడీపీకి ఎదురైన పరిస్థితులు తమ మిత్రపక్షమైన పరిస్థితులు బిజెపికి రావొచ్చునన్నారు. అందుకే జగన్ అప్రజాస్వామిక విధానాలపై అన్ని పార్టీలతో కలిసి పోటీ చేస్తామని పవన్ స్పష్టం చేసారు.ప్రశ్నించే రాజకీయ పార్టీలను నలిపేసే స్థితిలో ఉన్న జగన్‌కు తగిన రీతిలో బుద్ధి చెబుతామన్నారు.

# పట్టణ ప్రాంతాల్లోనూ భూరక్ష పథకం

అన్నది తెలుస్తోందన్నారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 154 డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు. ఇప్పటి వరకు సుమారు 6,037కుపైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు.డ్రోన్లు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలికాప్టర్లు,విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు.దీని ద్వారా1,545 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు ఈ సమావేశంలో అధికారులు తెలిపారు.ప్రతినెలా 13,335 చదరపు కిలో మీటర్లు విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోని రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వే ను వచ్చే ఏడాది 2023 ఫిబ్రవరిలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామనా న్నరు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు,సర్వేసిబ్బందికి కుడా సంప్రదాయానికి సర్వే,అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.ఇందులో ఇప్పటికే 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతున్నదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పం చామన్నారు. ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,పురపాలక గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ సమీర్‌శర్మ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు అజేయ కల్లం, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయి ప్రసాద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ, రెవెన్యూశాఖ ఎస్ సీఎస్ రజత్ భార్గవ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది. భూవివాదాల పరిష్కార రికార్డుల కమిషనర్ సిద్ధార్థ జైన్, సీసీఎల్ఏ కార్యదర్శి ఏ ఎండీ ఇంతియాజ్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ ఐజీ వి.రామకృష్ణ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు,.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:18/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 469496
2nd Prize Rs.7000/- 34977
3rd Prize Rs.3500/-
08886 22753 22854 40115 44158
54421 59793 74774 89087 92720
4th Prize Rs.200/-
1454 1603 2472 3867 4037 4262 5274
6263 6649 8665
5th Prize Rs.100/-
0285 0523 1368 2344 4726 4927 5093
5825 7651 8606
6th Prize Rs.50/-
0079 1567 2999 4534 5910 8264 9115
0146 1575 3035 4690 5912 8290 9151
0175 1718 3119 4736 6069 8314 9455
0269 1721 3301 4754 6165 8376 9457
0297 1896 3368 4759 6889 8418 9521
0674 2146 3375 4789 6964 8548 9654
0778 2237 3580 4930 7018 8556 9655
0793 2291 3639 5162 7033 8557 9914
1040 2442 3681 5345 7163 8635 9973
1115 2504 3695 5358 7262 8689 9990
1133 2606 3898 5429 7463 8884
1224 2698 3973 5612 7629 8924
1383 2705 4098 5750 7708 8952
1399 2800 4147 5758 8077 9035
1557 2840 4485 5830 8099 9037

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 267589
2nd Prize Rs.7000/- 33530
3rd Prize Rs.3500/-
17332 39288 55177 65939 66103
70546 72106 77886 83140 93979
4th Prize Rs.200/-
0230 1746 1776 2607 2823 4119 4744
4890 4930 7658
5th Prize Rs.100/-
0842 3702 6553 7107 8350 8838 8913
9146 9443 9705
6th Prize Rs.50/-
0083 1730 2975 4109 6397 7503 8851
0304 1784 3022 4239 6407 7596 8856
0308 1828 3109 4722 6468 7660 9060
0438 1833 3190 4792 6534 7782 9164
0584 1963 3229 5246 6669 7803 9202
0706 2065 3395 5255 6728 7816 9219
0714 2214 3424 5359 6782 7825 9403
0816 2260 3558 5364 6839 7960 9483
1036 2279 3647 5410 6885 8092 9792
1157 2522 3654 5502 7042 8236 9825
1218 2603 3706 5669 7125 8273
1347 2641 3835 5798 7243 8295
1550 2801 3846 5932 7298 8392
1562 2865 3919 6043 7341 8441
1659 2886 3967 6354 7413 8712

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:18/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 936752
2nd Prize Rs.7000/- 00845
3rd Prize Rs.3500/-
06934 11552 11577 20992 40023
45032 50503 91019 92461 99958
4th Prize Rs.200/-
0680 0748 1765 2397 3807 4951 5121
5837 5959 9603
5th Prize Rs.100/-
1452 2551 2989 5767 6307 7007 7366
8904 9799 9963
6th Prize Rs.50/-
0082 1519 2741 4040 5866 7324 9020
0233 1680 2795 4118 5910 7510 9229
0450 1689 2825 4251 6145 7650 9273
0557 1786 2873 4299 6203 7863 9319
0615 1925 2878 4423 6220 7959 9375
0779 1997 2916 4435 6242 7967 9444
0812 2305 3118 4523 6489 7973 9460
0840 2324 3121 4565 6550 8350 9698
0850 2337 3165 4816 6782 8623 9728
1151 2383 3261 4949 6791 8686 9962
1161 2388 3329 5074 6937 8780
1200 2543 3548 5177 6964 8831
1274 2604 3573 5500 6988 8905
1296 2646 3633 5653 7016 8947
1475 2666 4007 5663 7259 9004

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 192624
2nd Prize Rs.7000/- 04633
3rd Prize Rs.3500/-
12369 30140 36698 47696 51019
73273 74674 84573 88491 94839
4th Prize Rs.200/-
0357 0759 1193 2252 3438 3551 8315
8521 8617 9879
5th Prize Rs.100/-
1268 1483 3161 3632 3742 5091 5756
7084 7206 9597
6th Prize Rs.50/-
0084 2299 3610 5204 6489 7676 9104
0141 2354 3656 5260 6517 7754 9244
0225 2393 4016 5322 6567 7776 9344
0240 2469 4137 5358 6695 7825 9491
0844 2470 4149 5390 6803 7952 9598
1037 2665 4197 5543 6806 7955 9627
1129 2683 4340 5637 6947 8271 9861
1307 2763 4611 5721 6957 8278 9873
1338 3015 4612 5772 7091 8364 9899
1380 3112 4616 6046 7306 8443 9940
1498 3198 4815 6081 7332 8510
1515 3283 4949 6204 7342 8952
2048 3484 4989 6326 7379 8967
2144 3557 5073 6329 7474 8995
2205 3559 5177 6460 7509 9034

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:18/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 571648
2nd Prize Rs.7000/- 87399
3rd Prize Rs.3500/-
15052 18202 28980 54112 62954
65010 78410 83721 87078 96617
4th Prize Rs.200/-
1899 3378 3545 3798 6592 8759 8762
9178 9266 9903
5th Prize Rs.100/-
0359 2175 2567 2882 4543 4908 5822
7338 9275 9579
6th Prize Rs.50/-
0006 1049 2525 4408 6625 8555 9680
0109 1065 2693 4549 6825 8584 9731
0139 1080 2767 4952 6905 8626 9786
0150 1138 2781 5034 6923 8797 9847
0248 1246 3250 5058 6930 8954 9870
0278 1267 3252 5237 6966 8995 9878
0312 1336 3366 5298 7038 9025 9913
0330 1467 3605 5328 7045 9166 9917
0365 1525 3672 5443 7496 9211 9935
0567 1595 3694 5532 7512 9218 9943
0615 1639 3797 5671 7593 9253
0621 1693 3938 5697 7684 9446
0692 1839 4209 6167 7871 9609
0927 2050 4295 6391 8124 9627
0964 2253 4376 6411 8358 9633

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 798926
2nd Prize Rs.7000/- 50766
3rd Prize Rs.3500/-
01804 05347 14151 17376 27540
40383 50119 77259 91417 97828
4th Prize Rs.200/-
0064 0452 0743 0964 1701 3968 4949
5824 8367 8795
5th Prize Rs.100/-
0421 0514 0755 2072 5544 6337 6915
7848 7992 8118
6th Prize Rs.50/-
0055 1127 2534 4196 5065 6746 8283
0074 1276 2566 4216 5097 6756 8768
0110 1347 2842 4284 5162 6998 8875
0254 1434 2860 4305 5282 7123 8889
0351 1742 2893 4472 5399 7268 8922
0463 1860 3013 4519 5418 7414 9637
0507 1920 3175 4585 5695 7466 9671
0603 1931 3295 4630 5715 7476 9870
0614 1973 3475 4817 5910 7531 9916
0724 1994 3509 4913 6280 7795 9967
0771 2068 3523 4939 6397 7975
0966 2249 3639 4948 6470 8057
0973 2270 3719 5026 6586 8124
0993 2461 3869 5055 6637 8209
0996 2505 4025 5061 6671 8235

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:18/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 696139
2nd Prize Rs.7000/- 28140
3rd Prize Rs.3500/-
01650 05781 06685 14957 27450
30249 45720 47131 53837 55770
4th Prize Rs.200/-
1961 3239 3895 5082 5450 6261 6989
7451 9344 9468
5th Prize Rs.100/-
1393 2335 3346 3810 4698 6253 6375
6415 8242 8593
6th Prize Rs.50/-
0460 2110 3394 4514 5909 7294 9194
0501 2248 3493 4590 6024 7351 9289
0556 2397 3531 4623 6105 7378 9290
0592 2467 3535 4656 6200 7434 9291
0711 2650 3696 4727 6319 7454 9307
0812 2815 3703 5078 6351 7561 9442
0889 2875 3705 5094 6405 8012 9465
1320 2941 4011 5131 6464 8267 9688
1346 2950 4188 5158 6769 8282 9833
1347 2969 4194 5249 6817 8308 9860
1564 3045 4203 5614 7006 8441
1592 3059 4221 5620 7056 8596
1925 3116 4317 5672 7166 8663
1988 3312 4362 5676 7206 8891
2027 3331 4395 5763 7241 9191

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 571225
2nd Prize Rs.7000/- 08787
3rd Prize Rs.3500/-
06923 13792 14282 18349 52813
57771 60587 74868 91498 94697
4th Prize Rs.200/-
0608 0640 3706 3863 5919 6793 6979
7765 7797 7908
5th Prize Rs.100/-
0188 0780 1219 1567 4047 4926 5601
6127 7942 8253
6th Prize Rs.50/-
0077 1279 3187 4651 6714 7898 8910
0219 1475 3210 4667 6723 7926 8987
0432 1603 3232 4718 6727 8062 9049
0466 1915 3372 4804 6767 8151 9296
0555 1957 3445 4833 6882 8209 9411
0620 2024 3502 5255 7268 8246 9429
0625 2112 3624 5296 7277 8550 9581
0652 2261 3626 5662 7357 8558 9749
0740 2655 3632 6194 7385 8592 9921
0906 2680 3760 6341 7460 8678 9931
0909 2915 3787 6429 7542 8714
0922 2966 3877 6525 7840 8754
1028 3069 3923 6528 7857 8756
1086 3075 4075 6550 7877 8809
1087 3110 4327 6570 7886 8873

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:18/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 136824
2nd Prize Rs.7000/- 32713
3rd Prize Rs.3500/-
07986 09468 34532 43336 48246
75612 87612 87767 95663 95675
4th Prize Rs.200/-
1189 1362 2474 4055 4906 5657 5932
6407 7191 8011
5th Prize Rs.100/-
0022 0853 1286 1941 5901 6589 7269
7627 8247 9664
6th Prize Rs.50/-
0444 1873 3450 5344 7024 7922 9358
0676 1933 3603 5363 7200 8026 9488
0912 2013 3644 5416 7267 8036 9550
0917 2266 3777 5803 7289 8096 9561
0995 2322 3997 5852 7425 8198 9640
1247 2422 4299 6238 7436 8303 9665
1384 2477 4428 6295 7468 8424 9669
1497 2597 4497 6321 7475 8539 9713
1556 2683 4791 6396 7562 8565 9860
1569 2902 4836 6455 7605 8584 9929
1607 2996 4937 6479 7610 8697
1634 3017 4987 6562 7631 8711
1642 3300 5076 6610 7643 8717
1690 3405 5119 6911 7665 8812
1859 3447 5270 6957 7816 8972

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 237321
2nd Prize Rs.7000/- 43548
3rd Prize Rs.3500/-
00943 04029 24416 28258 51040
64244 73735 74915 77583 93215
4th Prize Rs.200/-
0501 0519 3979 4474 4666 6579 6929
7556 8018 8565
5th Prize Rs.100/-
1233 1337 1654 3373 4828 5473 5605
6006 8277 9522
6th Prize Rs.50/-
0079 2199 3138 4451 6433 7828 9124
0171 2509 3322 4585 6463 7883 9314
0228 2535 3400 4594 6660 7949 9465
0243 2554 3457 4705 6844 8057 9518
0617 2676 3613 4762 6871 8306 9544
0873 2682 3745 4906 6889 8354 9648
0981 2686 3768 5080 6895 8367 9699
1430 2720 3785 5191 6924 8419 9780
1623 2793 3787 5214 7055 8631 9821
1673 2798 3871 5470 7286 8708 9972
1681 2840 3922 5768 7353 8800
1708 2854 3974 5780 7375 8833
1729 2876 4192 6015 7492 8903
1791 3014 4243 6027 7499 8953
2035 3120 4286 6431 7788 9015

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:18/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 638621
2nd Prize Rs.7000/- 73253
3rd Prize Rs.3500/-
16725 27837 38145 49629 51442
62528 73628 84272 84946 95345
4th Prize Rs.200/-
1420 2599 3234 5018 7209 7808 7870
8767 9353 9786
5th Prize Rs.100/-
0586 2413 3400 6152 6403 6434 7110
8084 9315 9413
6th Prize Rs.50/-
0239 2033 3708 5418 6530 7529 9138
0346 2048 3884 5419 6559 7533 9165
0562 2057 4037 5450 6598 7553 9527
0623 2141 4121 5591 6620 7661 9537
0660 2194 4294 5699 6752 7695 9548
0968 2254 4340 5701 6768 7753 9553
1110 2300 4468 5703 6860 7895 9614
1173 2403 4492 5899 6983 7919 9775
1418 2407 4586 6059 7038 7923 9806
1657 2446 4721 6097 7066 7937 9968
1727 2565 4729 6130 7086 8292
1786 2626 4847 6135 7158 8338
1858 2976 5062 6176 7292 8525
1931 3661 5148 6197 7333 8536
1938 3701 5375 6301 7443 8853

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 126207
2nd Prize Rs.7000/- 37745
3rd Prize Rs.3500/-
15616 26315 37258 48820 59832
61424 72581 83704 94137 94721
4th Prize Rs.200/-
0370 1276 2089 2168 3729 5139 5512
5634 5834 5836
5th Prize Rs.100/-
1158 1280 2492 3819 4066 4371 4806
6179 7280 8868
6th Prize Rs.50/-
0019 1426 2686 5284 6466 7211 8941
0029 1435 2784 5316 6492 7260 9017
0036 1514 3259 5404 6568 7661 9023
0052 1706 3456 5560 6576 7749 9101
0223 2029 3942 5620 6645 7752 9338
0563 2048 4034 5776 6665 7982 9657
0577 2222 4116 5785 6691 8064 9734
0609 2258 4186 5854 6752 8097 9774
0709 2323 4530 5916 6754 8224 9836
0742 2398 4715 6036 6886 8356 9999
0782 2427 4719 6041 6921 8398
0920 2452 4764 6066 6952 8459
1186 2562 4815 6150 6987 8462
1254 2624 4974 6299 7032 8679
1414 2628 5254 6366 7103 8935



మంగళవారం న్యూఢిల్లీలో 90వ ఇంటర్‌పోల్ జనరల్ అసెంబ్లీని ప్రారంభించిన ప్రధాని మోడీ

# మద్దతు ధర పెంపు

గలు, సన్‌ఫ్లవర్, బార్లీ, ఆవాలకు కనీస మద్దతు ధరను పెంచుతూ తీర్మానం చేసింది. ఇందులో భాగంగా కందుల కనీస మద్దతు ధర క్వింటాలుకు 500 రూపాయలను పెంచింది. అలాగే గోధుమలపై క్వింటాలుకు 110 రూపాయలు, ఆవాలుపై 400 రూపాయల చొప్పున పెంచింది. ఈ పెంపు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కందులకు క్వింటాలుకు 500 రూపాయలు పెంచడంతో కనీస మద్దతు ధర 6,000 రూపాయలకు చేరింది. అలాగే శనగలకు 105 రూపాయలు పెంపు ఫలితంగా దీని కనీస మద్దతు ధర క్వింటాలుకు 5,335 రూపాయలు, సన్‌ఫ్లవర్‌కు 209 రూపాయలు పెంపు ఫలితంగా క్వింటాలు 5,650 రూపాయలు, ఆవాలకు 400 రూపాయల పెంపు కారణంగా క్వింటాలు 5,450 రూపాయలకు, గోధుమలకు 110 రూపాయలు చొప్పున క్వింటాలు 2,125 రూపాయలు, బార్లీకి క్వింటాలుకు 100 రూపాయలు పెంచడం వల్ల 1,735 రూపాయలకు కనీస మద్దతు ధరలు పెరిగాయి.

# కన్నుమూత

ఆయన అప్పటి మద్రాసులో 'మనసు కవి' ఆత్రేయ, ప్రముఖ నిర్మాత ఎమ్మెస్ రెడ్డి వంటి ప్రముఖుల వద్ద పనిచేశారు.. కొన్ని సినిమాలకు మాటలు, రచయితగా అంతేకాకుండా దర్శకత్వ శాఖలోనూ పనిచేశారు..ఇతరుల మెప్పుకోసం ఏనాడూ పాకులాడని సుగంబాబు... ఎవరికి కోపాలు వచ్చినా, నిజాన్ని నిర్భయంగా చెప్పేవ్యక్తిగా, ముక్కుసూటి మనిషిగా ఉండేవారాయన. 1984లో తీసిన 'గురజాడ అప్పారావు-జీవితం-సాహిత్యం' లఘుచిత్రానికి గానూ 1985లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బంగారు నంది అవార్డు అందించింది. ఆయన 'రెక్కలు' అనే వినూత్న సాహితీ ప్రక్రియకు ఆద్యుడిగా నిలిచారు.. కొన్ని భాగాలుగా వెలువడిన 'రెక్కలు'ను ఒకే సమగ్ర సంపుటిగా ప్రచురించారు. ఏ కళ అయినా దుఃఖంలోంచే పుడుతుందని, దుఃఖాన్ని పోగొట్టేందుకు దుఃఖం నుంచే రాశానని, ఏదీ ఊహించి రాయలేదని, చూసి అనుభవించి రాశానని ఆయన చెబుతుండేవారు.. ఈ సంపుటిలో రెక్కలు అంతార్థనం, శిఖరం, దారి, చెరుగ్గడ అనే అయిదు విభాగాలున్నాయి.. 'రెక్కలు' కొన్ని విదేశీ భాషల్లోనూ, తమిళంలోనూ అనువాదానికి నోచుకున్నాయి.. అంతేకాదు విదేశీయుల ప్రశంసలు కూడ ఆయనకు దక్కాయి.. ఆయన రచనలు ఆయన యొక్క గొప్ప దార్శనికుడు, తాత్వికుడుగా అర్థమయ్యేలా ప్రస్ఫుటించేవి. పైగంబర కవుల్లో ఒకరైన సుగంబాబు చాలాకాలం పాటు పాత్రికేయునిగా వివిధ పత్రికల్లో పనిచేశారు. అంతేకాదు అప్పట్లో 'మయూరి' వారపత్రికలో 'ప్రముఖుల పేజీ' అనే శీర్షికన గడచిన తరం కవులు గురించి తెలియజేశారు. జీవితాంతం కవిత్వంలోనే బతికి, కవిత్వం కోసమే తపించిన సుగంబాబు మృతిపట్ల పలువురు సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు, పుస్తకప్రియులు, అభిమానులు సంతాపం వ్యకం చేశారు.

# మిర్చి బంగారం!

చింది, ఉమ్మడి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మోహన్‌రావ్ అనే రైతుకు చెందిన మిర్చిని మంగళవారం మార్కెట్ యార్డులో వ్యాపారులు 90 వేల రూపాయలకు కొనుగోలు చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్ చరిత్రలో క్వింటాల్ మిర్చి ధర ఈ రేటు పలకడం ఇది రెండోసారిగా మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. గత నెలలో హన్మకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన అశోక్ అనే రైతు పండించిన ఎండు మిర్చి పంటకు క్వింటాలు 90 వేల రూపాయలు పలికి రికార్డ్ ధర నమోదు చేసింది. ఈ రైతు తెచ్చిన బస్తాల్లో ఒకే బస్తాకు మాత్రం ఈ రేటు పలకడం విశేషం.

# కుప్పకూలిన హెలికాప్టర్

దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదంలో హెలికాప్టర్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఒకరు పైలట్ కాగా, ఆరుగురు యాత్రికులు. దట్టంగా మంచు కురుస్తుండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఇతర శాఖ అధికారులు, ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను ఘటనా స్థలంలో గుర్తించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి హెలికాప్టర్ ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. మరోవైపు ప్రమాద ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి జోతిరాదిత్య సింధియా విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని కేంద్ర మంత్రి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

## వారం - వర్జ్యం

19-10-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
నవమి ఉ.11-16; పుష్యమి ఉ.06-30
వర్జ్యం రా.08-34 ల 10-19
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనుకోని ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**సింహం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. సాహితీ సభలు వాయిదా.

**కన్య:** చిరకాల కోరిక తీరుతుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు. వాహన ప్రాప్తి.

**తుల:** వ్యవసాయ భూమి కొనుగోలు. అకారణంగా మానసిక ఒత్తిడికి గురవుతారు.

**వృశ్చికం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.


**ధనుస్సు:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వ్యాపారులకు యథాతథం.

**మకరం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** శుభ వార్తలు వింటారు. క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.04 కోట్లు
మరణాలు-65.73 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు -1537
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 76
మృతులు -0

# అన్నదాన ట్రస్టు విరాళాలు రూ.1502 కోట్లు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఏడుకొండలు విచ్చేస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదంకు దాతలు ఇచ్చిన విరాళాలు 1502 కోట్లు రూపాయలకు చేరింది. ఈ విరాళాల డిపాజిట్ పై వచ్చే వడ్డీతోనే నిత్యం తిరుమలలో 90వేలమంది వరకు భక్తులకు అవసరమైన అన్నప్రసాదం వడ్డిస్తున్నారు. 17వ శతాబ్దంలోనే నాందిపలికిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఇప్పటి అవసరాలకు అనుగుణంగా రోజువారిగా 12 టన్నుల బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారాలు, అన్నప్రసాదం రుచిగా శుచిగా వితరణ చేస్తోంది. వేలాది మంది భక్తులు వచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ యజ్ఞాన్ని నిరాఘాటంగా కొనసాగిస్తోంది.

**గతంలో స్వల్పధరలకు భోజనం:** శ్రీనివాసుడి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు తొలినాళ్లలో 1933లో టిటిడి ఏర్పడిన మూడుదశాబ్దాల తరువాత స్వల్ప ధరలకే అల్పాహారాలను అందించే ఓ క్యాంటీన్‌ను ప్రారంభించారు. 1965కు ముందు ఇప్పటి అఖిల హరినామసంకీర్తన జరిగే మండపంలో క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో ఇడ్లీ 10పైసలు, వడ 15పైసలు, టీ,కాఫీ 25పైసలు, మసాలా దోశ 40పైసలు, భోజనం 1.25రూపాయలకు విక్రయించేవారు. 1970 నుంచి 1980వరకు ఏఎన్‌సి ప్రాంతంలో ఓ కాటేజీలో ఎస్వీసి పేరుతో కాంప్లెక్స్ ప్రారంభించారు. ఇక్కడ కూడా స్వల్ప ధరలకే ఆహార దార్థాలు విక్రయించారు. 1971లో ప్రముఖుల కోసం ఎస్వీ గెస్టుహౌస్‌లో అప్పటి ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి ప్రత్యేకంగా క్యాంటీన్‌ను ప్రారంభించారు. 1981నుంచి 1984వరకు ఆర్టీసి బస్టాండు కాంప్లెక్స్‌లో టిటిడి సెంట్రల్ క్యాంటీన్‌ఏర్పాటుచేసి ప్లేట్‌మీల్స్ 1.75రూపాయలకు, ఫుల్‌మీల్స్ 3రూపాయలకు విక్రయించారు.1980 జూన్ 5న అప్పటి ఇఓ పివిఆర్‌కె ప్రసాద్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. అప్పట్లోనే ప్రతినిత్యం ఐదువేల భోజనాలను విక్రయించేవారు.



**1985లో రూ.10లక్షలతో అన్నప్రసాద వితరణ:** తిరుమలలో భక్తుల సంఖ్య తగ్గట్టు అప్పట్లో ఉచిత అన్నప్రసాద వితరణకు టిటిడి శ్రీకారం చుట్టింది. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఉచిత అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. ఎల్వీ రామయ్య అనేభక్తుడు ఇచ్చిన 10లక్షల రూపాయల విరాళంతో టిటిడి ఉచిత అన్నప్రసాదానికి శ్రీకారం చుట్టింది. అప్పట్లో శ్రీవారి దర్శనం చేసుకున్న భక్తులకు మాత్రమే ఆలయంలో ఉచిత భోజనం టోకెన్లు అందించేవారు. తొలుత రెండు వేలమందికి మాత్రమే భోజనం అందించేవారు.

**అన్నదానట్రస్టులో రూ.1502కోట్ల నిధులు**

టిటిడి తిరుమల అన్నప్రసాద ట్రస్టుకు 1502 కోట్ల రూపాయలు నిధులు విరాళాల రూపంలో అందాయి. ప్రస్తుతం సాధా రణ రోజుల్లో 70వేలమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో లక్షమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. భక్తులకు మరింత పోషకాలతో అన్నప్ర సాదాలు అందించేందుకు భవిష్యత్తులో ప్రకృతి వ్యవసా యం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతల రైతులనుంచి కొనుగోలు చేయనున్నారు.



## నవంబర్ 1న శ్రీనివాసుడికి పుష్పయాగం

**తిరుమల,అక్టోబర్ 18 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారికి నవంబర్1వ తేదీ మధ్యాహ్నం ఆగమోక్తంగా టిటిడి అధికారులు పుష్పయాగం నిర్వహించనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణ నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి. ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణనక్షత్రం నవంబర్ 1న వస్తుండటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్ప యాగం జరుగుతుంది. నవంబర్ 1న ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవగంట, నైవేద్యం అనంతరం శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్ప స్వామి ఉత్స వర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు.అక్కడ పాలు, పెరుగు, తేనె,చందనం,పసుపు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకంచేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటలవరకు వివిధరకాలపుష్పాలు,పత్రాలతో వేడుకగాపుష్పయాగం నిర్వహిస్తారు.

## పంట నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటాం: మంత్రి అంబటి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు, అక్టోబరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అమరావతి, పెదకూరపాడు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను మంత్రి రాంబాబు పరిశీలించారు. అమరావతి మండలంలోని నరుకుళ్లపాడు, ఎండ్రాయితోపాటు పెదకూరపాడు మండలంలోని పరస, కంభంపాడు గ్రామాల్లో పంటలను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, జిల్లా జాయింట్‌కలెక్టర్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. రైతులకు భారీవర్షాల కారణంగా కలిగిన నష్టాన్ని. మేడవాగు వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులు వివరించారు. ఈసందర్భంగా మంత్రి అంబటి మాట్లాడారు.. రాష్ట్రంలో అధిక వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పల్నాడు జిల్లాలో ప్రతి చోటా అధికారులు,ప్రజాప్రతినిధులు,వ్యవసాయశాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసేపనిలోఉన్నారని తెలిపారు. గత ఏడాది అక్టోబర్‌లో 11.77 శాతం అధి కంగా వర్షపాతం నమోదైతే, ఈ ఏడాది 19.72 శాతం అధిక శాతం వర్షపాతం నమోదైందని తెలిపారు. అధిక వర్షాలతో పత్తి, మిరపతోపాటు ఉద్యాన పంటలకు కూడ అపార నష్టం వాటిల్లిందని తెలిపారు. త్వరలోనే పంట నష్టాన్ని అంచనాల వేసి ప్రతి ఒక్కరైతును ఆడుకునే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తారని తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని తెలిపారు..

**మేడవాగు సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తాం: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు:** పెదకూరపాడు నియోజకవర్గంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర రావు అన్నారు.ఇప్పటికే ఆయానమండలాల్లో పంట నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. మేడవాగును బాగుచేసేందుకు తాము ప్రయత్నిస్తున్నామని అనర్నారు. మంత్రి అంబటి, జెసి ద్వారా మేడవాగు ఇబ్బందులను సిఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించటానికి కృషిచేస్తామన్నారు. కాగా ఇ-క్రాప్ బుకింగ్‌తో పాటు కెవైసి తప్ప నిసరిగా చేయించుకోవాలని రైతులను కోరారు. పంట నష్టపోయిన రైతులను పార్టీలకు అతీతంగా ఆదుకుంటామని తెలిపారు.

## రాజకీయ సేవారంగానికి పవన్ అనర్హుడు: ఉపముఖ్యమంత్రి కొట్టు



**సచివాలయం, అక్టోబర్18, ప్రభాతవార్త:** ఉన్మాదమైన ఉపన్యాసాలు ఉగ్రవాదిలా ఉసిగొల్పే జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ రాజకీయ సేవా రంగానికి అనర్హుడని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. మంగళవారం ఏపీ సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పవన ప్రసంగం విన్నవారెవరైనా రాజకీయ నాయకులుగా గుర్తించరని, నీతిమాలిన రాజకీయ నేతగా ప్రజలు గుర్తించేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాపు సామాజిక వర్గానికి అసలు మీరేం చేశారో ముందుగా తెలుసుకోవాలని కాపు నేతలు అయిన ఎంజీ రంగా హత్యకు పాల్పడిన పార్టీతో పొత్తుపెట్టుకునే కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కుటుంబసభ్యులను టీడీపీ ప్రభుత్వంలో చిత్రహింసలకు గురిచేసిందన్నారు. ఈ పరిణామాలన్నీ రాష్ట్రంలోని కాపులందరికీ తెలుసని.. మీరే కాపులను తాకట్టు పెట్టేలా ప్రవరిస్తున్నారన్నారు. మీకు నిజంగా కాపు సామాజిక వర్గం మీద ప్రేమ ఉంటే ఒంటిరిగా పోటీ చేయాలి తప్ప ప్రతిపక్ష నేతకు రాజకీయ లబ్ధి జరిగేలా మాట్లాడడం పొత్తులు పెట్టుకోవడం కాపు నేతగా పవన్ కళ్యాణ్ సిగ్గు పడాలన్నారు. భారతదేవ చరిత్రలో ఏ రాజకీయ నేత ఈ విధంగా ప్రవర్తించలేదని.. పవన్‌కు మతిభ్రమించి ఇష్టాను రాజ్యంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సహచర కాపు నేతలను అవమానించేలా మాట్లాడడం పవన్‌కు తగదని.. అసలు ఆ అర్హతే పవన్‌కు లేదన్నారు. సొంత జిల్లాలోనే ఎమ్మెల్యేగా గెలవలేని నువ్వు సిగ్గుపడాలన్నారు. పార్టీ స్థాపించి అధ్యక్షుడిగా పోటీ చేసిన రెండు స్థానాల్లో హీన చరిత్ర పవన్‌ది అన్నారు. పవన్‌కళ్యాణ్ వంటి వ్యక్తుల ద్వారా కాపు సామాజిక వర్గం గాడి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌తో ఆడుకోవడంతో పాటు కాపు సామాజిక వర్గాన్ని నాశనం చేసే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. చంద్రబాబు రాజకీయ చరిత్ర ముగుస్తుందేమోనని పవన్‌ను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ చేసిన రాజకీయ హత్య వంగవీటి మోహన్‌రంగాదని రాష్ట్ర ప్రజలందరికీ తెలిసినా నీవు తెలుసుకోలేకపోవడం అవివేకం అన్నారు.

## అమరావతి రైతులపై దాడి దుర్మార్గం

### త్యాగాలు చేసిన రైతులకు ఇచ్చే గౌరవం ఇదేనా?

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, అక్టోబరు 18, ప్రభాతవార్త :** శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అమరావతి రైతులపై వైసీపీ ఎంపి మార్గాని భరత్ ఆధ్వ ర్యంలో దాడికి దిగడం జగన్‌రెడ్డి యొక్క అరా చక పాలనకు అద్దం పడుతుందని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విమ ర్శించారు.ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి, నేరస్తుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ నాశనమవు తున్న విషయం మరోసారి ఈ సంఘటన ద్వారా బహిర్గతమైందన్నారు. పట్టపగలు పెట్రోల్ సీసాలు,బీరుసీసాలు, కర్రలతో దాడులు చేస్తున్నా పోలీసులు మౌనంగా ఉంటూ సహకరించడం దుర్మార్గం అన్నారు. న్యాయస్థానం అనుమతితో చేస్తున్న పాదయాత్రకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉం దన్నారు.త్యాగాలు చేసిన రైతులకు జగన్‌రెడ్డి ఇచ్చే గౌరవం ఇదేనా? ఒకవైపు అక్రమ కేసులతో వేధింపు చర్యలకు దిగుతూ,మరోవైపు దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.రైతులపై దాడికి పాల్పడ్డ వైసీపీ ఎంపి మార్గాని భరత్‌తో పాటు వైసీపీ నేతలందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.



## 'వికేంద్రీకరణ అంటే బుర్రను మూడు ముక్కలు చేయడం కాదు'

### మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు

**ప్రభాతవార్త,విజయనగరం:** వైసీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 22వ డివిజన్‌లో మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడి ఆతో మాట్లాడుతూ వికేంద్రీకరణ మాటల్లో తప్ప చేతల్లో కనిపించడం లేదన్నారు. నిధులు, అధికారాల్లో వికేంద్రీకరణ లేదని, ప్రజల దృష్టి మరల్చేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మహనీయులను గుర్తు చేసుకునేందుకు పేర్లు పెడుతుంటారని, భూమి ఇచ్చేవారి పేరు పెడతారా? అని ప్రశ్నించారు. చాలావాటికి మహనీయుల పేర్లు పెడుతుంటారు. అంత మాత్రాన వాళ్లు ఆస్థలం ఇచ్చినట్లా? అని అన్నారు. పేర్లు మార్చే సంస్కృతి మంచిది కాద న్నారు. భయపడితే భయపెట్టే నేతలు ఉంటారని, చట్టాలు, రాజ్యాంగాలు పట్టిం చుకోవడం లేదన్నారు. వికేంద్రీకరణ అంటే బుర్రను మూడు ముక్కలు చేయడం కాదన్నారు. గురజాడ లైబ్రరీకి తన తండ్రి స్థలం దానం ఇచ్చారని, అంత మాత్రాన మేము గురజాడ పేరుతొలగిస్తామా? పెద్దలను గౌరవించడం మన సంప్రదాయమని, విజ్ఞత ఉండాలని అశోక్ గజపతిరాజు అన్నారు.

# తిరుపతిజిల్లా ఖరీఫ్ లక్ష్యం 1.6లక్షల ఎకరాలు

### గంగద్వారా సాగునీరు

### జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

### ఇ-క్రాప్,ఇకెవైసిపై ప్రత్యేక దృష్టి

**తొట్టంబేడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో 1.6లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు తెలుగుగంగ జలాల తోను రాజులనాటి చెరువుల నీటిలో సస్యశ్యామలంగా ఉండేవి. చిత్తూరు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1.6లక్షల ఎకరాలు వరిసాగుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. రైతు సంక్షేమమే ప్రధానలక్ష్యంగా ప్రభుత్వం పరిపాలిస్తోందని ఈనేపథ్యంలోనే రాబోవు రోజుల్లో రైతులను రాజులుగా చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం ఆదేశించిన సూపర్‌చెక్‌తో జిల్లా కలెక్టర్ ధాన్యాగారాలైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పంటల పరిస్థితిని రైతుల సమస్యలను సమీక్షించారు. ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు అందిస్తున్న పథకాలేమిటి? రైతులుకు ఇంకేం కోరుకుంటున్నారు అనేదిశగా ఆయన రైతులతో చర్చించారు. ఉదయం నుంచి గ్రామాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తెలుగుగంగ కాలువ పరిధిలోని రైతులు వరుణుడు కరుణించకున్నా ప్రభుత్వ సహాయసహకారాలు స్థానిక శాసనసభ్యుని చొరవతో రెండు పంటలను పుష్కలంగా పండించుకుంటున్నామని కలెక్టర్‌కు వివరించారు.



దొమ్మరమిట్ట గ్రామంలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ఈసందర్భంగా కలెక్టర్ రైతులను ప్రతి ఒక్కరు ఈకెవైసి నమోదు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం తెలిపారు. రైతు సంక్షేమానికి పథకాలు రూపొందించి ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు చైతన్య వంతులై వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ఉద్యోగులు, క్రమశిక్షణతో ప్రభుత్వ ఆదేశాలకు కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈ క్రాప్ నమోదు, రైతుల ఈకెవైసి పూర్తి చేయాలన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ సూపర్‌చెక్‌తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొట్టంబేడు మండలంలోని పొయ్య గ్రామం దొమ్మరమిట్టలో రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?లేదా అని తెలుసుకున్నారు. ఈక్రాప్ నమోదుపై ఆరాతీశారు. రైతులు చెంగయ్య, సుబ్బారావు, లక్ష్మమ్మ, సూర్యప్రకాష్‌లతో భూమివివరాలు పంటల వివరాలు అడిగి తెలుసుకున్నానరు. తక్కువ భూమి ఉన్న రైతులు రీసర్వేలు తప్పనిసరిగాగా చేసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. దొమ్మరమిట్ట సాగుకు తెలుగుగంగ కాలువ ఆధారమని రైతులు కలెక్టర్‌కు తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 95శాతం పూర్తయిందని మరో ఐదుశాతం గ్రామాల్లో రైతులు అందుబాటులో లేకపోవడంతో ఆలస్యం అవుతోందన్నారు. ఈకెవైసి చేసినపుడు వారిపోన్‌కు ఓటిపి తప్పనిసరిగా వస్తుందని బయట నివాసం ఉన్నవారు ఓటిపిని తెలపలేకపోతున్నారన్నారు. భూమిమీద ఉన్న రైతుకే ఈ కెవైసి వల్ల పథకాలు వర్తిస్తాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 100 సంవత్సరాల తర్వాత చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో ఒక నంబర్‌రావడానికి ఎల్‌పిఎం జనరేట్ అవుతోందని త్వరలోనే వీటికి కూడా పరిష్కారం లభించనుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు అధికసంఖ్యలో నంబర్లు ఉండడంతో వీటన్నింటిని ఒకేనంబర్‌లో మార్చడానికి చర్యలుతీసుకుంటున్నామన్నారు.

విధి నిర్వహణలో అలస త్వం ప్రదర్శిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరిం చారు. రైతులకు సంబంధించిన రికార్డులు తీసుకురావ డంతో అలసత్వం ప్రదర్శించిన పొయ్య విఆర్‌ఓ విద్యావ తికి జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని తహశీల్దార్ సుధీర్‌ను ఆదేశించడంతో నోటీసులు జారీచేసినట్లు వివరించారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో కెఎస్.రామారావు, ఎడిఎ మనో హర్, రౌతుసూరమాల విఆర్‌ఓ ఝాన్సీరాణి, సచివాలయ సర్వేయర్ రాఘవ పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ పేరుతో ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం చైతన్య వంతులైన ప్రజలు.2014 ఎన్నికల్లో వైకాపా నాయకుడు పరాజయం పొందారు. అయితే నియోజకవర్గంలో వైకాపాను పటిష్టం చేయటానికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ఆయన గెలిచినప్పటి నుంచి నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య లను తమ సమస్యలుగా పరిష్కరిస్తున్నారు.ఇక ఎవరు కష్టంలో ఉన్నా ఎవరు బాధల్లో ఉన్నా తానున్నానని భరోసా కల్పిస్తున్నారు. ఇక ఆయన గెలిచిన తరువాత ప్రభుత్వ పథకాలే కాకుండా తన సొంత పథకాలు అందజేస్తున్నారు.తోపుడు బండ్లు, కరోనా కష్ట కాలంలో నేనున్నానని ఆదుకోవటం,పేద ముస్లిం వధువులకు సుమారు 40వేలనుంచి 50వేల విలువచేసే బహుమానాలు,ఇక కార్యకర్తలకు తనతో నమ్మకం గాఉన్న వారికి మోటార్ సైకిళ్లు, ప్రతిగ్రామంలోనూ తన అనుచరునికి ఏర్పాటుచేసు కొని వారికి జీతాలు,పార్టీకార్యాలయంలో అందులో సుమారు వందమంది ఉద్యో గులు వారికి జీతభత్యాలు అందిస్తున్నారు.గెలిచిన తరువాత బెంగళూరు వెళతాడులే మా ఇష్టారాజ్యంగా పరిపాలించివచ్చునని భావించిన నాయకుల అంచనాలు తలకిం దులయ్యాయి. ఆయన గెలిచినప్పటినుంచి నియోజకవర్గంలోనే ఉంటూ పార్టీ కార్యక్ర మాలను రాష్టంలో ఏ శాసనసభ్యుడు అమలు చేయనిరీతిలో అమలు చేస్తూ గడప గడపకు కార్యక్రమం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం 'ప్రజా దర్బార్' పేరుతో పార్టీ కార్యాలయంలో సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇలా తనకు ఎదురు లేకుండా చేసుకుంటూ పార్టీ తిరుగులేని రీతిలో తీర్చి దిద్దారు.

## 'యు' జీనియస్ నేషనల్ క్విజ్, లక్ష్యాల్లోనే ఉత్తమమైన విద్య

**విజయవాడ, అక్టోబరు 18, ప్రభాతవార్త :** లక్ష్యాలలో ఉత్తమమైన విద్య వెదికి వెదికి ఎంపిక చేసుకోవాలని జిఎస్‌డబ్ల్యుఎస్ జివిఎంవి స్టేట్ డైరెక్టర్ సగిలి షాన్ మోహన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రాబ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్) జాతీయ స్థాయిలో నిర్వహించిన 'యు' జీనియస్ నేషనల్ క్విజ్ కార్యక్రమంలో 18 జిల్లాల నుండి 400 పాఠశాలల నుండి హాజరైన సుమారు 850 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులకు మొమెంటోలు, కప్‌లు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్ర మంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఫీల్డ్ జనరల్ మేనేజర్ నవనీత్ కుమార్, డిప్యూటి జోనల్ హెడ్ పివిజెఎస్ మూర్తి, డిజిఎమ్ వి.రమేష్, రీజనల్ హెడ్ రజనీకాంత్'లు పాల్గొన్నారు.



## అల్లూరి జిల్లాలో లంపిస్కిన్ వ్యాధి

**రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశాన్ని వణికిస్తున్న లంపిస్కిన్ వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులో లేదు. ఒరిస్సా, చత్తీష్‌గడ్, తమిళనాడు బోర్డర్లలో ఈవ్యాధి బయటపడగా ఆబోర్డరు జిల్లాల్లో మాత్రమే వ్యాక్సిన్ వేస్తున్నట్లు పశువైద్యులు ధ్రువీకరిస్తున్నారు. ఈవ్యాధి సోకిన పశువుల్లో శరీరం అంతా బొబ్బలు ఏర్పడి తరువాత పుండ్లుగా మారి పశువు యొక్క ఆరోగ్యస్థితి క్రమేపీ తగ్గుతూ చనిపోవడం జరుగుతుంది, అల్లూరి సీతారామరాజు జిల్లాలో రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంఈవ్యాధి బయట పడింది. చికిలింత పంచాయతీ మద్ది బందల గ్రామసమీప కాళ్ల గోవింద్ అనే గిరిజనుడుకి చెందిన పశువులు, చిన్నయ్యపాలెం గ్రామానికి చెందిన చీమల అప్పల కొండకు చెందిన రెండు ఎద్దులు, చిన్ని నూకరాజుకు చెందిన పశువులు, జమ్మిచావిడి గ్రామానికి చెందిన బొడ్డు నానాజీకి చెందిన నాలుగు దూడలుల్లో ఈవ్యాధికి గురైనాయి. జెడ్డంగి పశువైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావును ప్రభాతవార్త వివరణ కోరగా వ్యాధి సోకిన పశువులకు మెలోనెక్స్, డిసిఆర్, ఎవిల్, వంటి మందులను వేస్తున్నామన్నారు. మూడు రోజులు పాటు ఈమందులు క్రమం తప్పకుండా వేస్తే వ్యాధి తగ్గుదల ఉంటుందని అన్నారు. ఈవిషయంపై రాజవొమ్మంగి మండల పశువైద్యాధికారి తరుణ్‌ను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా ఈవ్యాధికి ఇంకా వ్యాక్సిన్ రాలేదన్నారు. ప్రస్తుతం పశువులు ఎక్కడా చనిపోయిన దాఖలాలు లేవన్నారు.

## పవన్ ఓ పొలిటికల్ జోకర్: మంత్రి కాకాణి

**నెల్లూరురూరల్, అక్టోబరు18 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఓ పొలిటికల్ జోకర్ అని రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి విమర్శించారు. మంగళవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని వైయస్సార్సీపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుపుత్రునిపై నమ్మకంలేని ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడైన పవన్‌తో రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం అంశాల్లో ఏమీ మాట్లాడలేని ప్రతిపక్షాలు ఏదో ఒక అంశంతో రాజకీయ దుమారాన్ని లేపాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. హైదరాబాద్‌ను గ్రేటర్ స్థాయిలో అభివృద్ధి చేసినందువల్లే ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిందని గతంలో పవన్ పదేపదే వ్యాఖ్యానించారన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలు న్నాయన్నారు. ప్రస్తుతం మాట మార్చి మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాల అభివృద్ధిని వ్యతిరేకించడం తగదన్నారు. ఆయా వ్యాఖ్యలపై ఆయనకే స్థిరత్వం లేదని ఎద్దేవా చేశారు. గతంలో 64 అసెంబ్లీ స్థానాలు గెలిచి, పటిష్ట ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్టులో రన్‌వే మీదే అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఆరోజు' నారా' వారి రాజ్యాగం అమలులో ఉందన్నారు. ప్రస్తుతం కేవలం ఒక్క స్థానం గెలువక పోయినా పవన్ స్వేచ్ఛగా విహరించేందుకు అమలులో ఉన్న అంబేద్కర్ రాజ్యాంగమే కారణమని స్పష్టంచేశారు. రహస్య ఒప్పంద రాజకీయాలు చేస్తోన్న చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్‌లు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. ప్రతిపక్ష హోదాకు అర్హతలేని పవన్‌కు ముఖ్యమంత్రిని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. విమర్శలు స్థాయికి తగినట్టుగా ఉండాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



## చంద్రబాబుకు పదవి కట్టబెట్టడమే పవన్ లక్ష్యం

### ప్రజలకు మంచి చేస్తే.. వైసీపీ విముక్తి నినాదమా!: అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి పదవిలో కూర్చో బెట్టాలన్నదే పవన్‌కళ్యాణ్ తాపత్రయం తప్పా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఏ కోశానా లేవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్రంలో ప్రజా ఆమోదం లేదని, గత ఎన్నికల్లో రెండు చోట్ల ఓడిపోవడమే ఇందుకు నిదర్శనమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్‌లో మంగళవారం స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్న తపన తప్పా ప్రజలకు మేలు చేయాలన్న ఆకాంక్ష ఏ మాత్రం లేదన్నారు. గతంలో జనసేన టీడీపీ, బిజెపికి మద్దతు ఇచ్చి ఐదేళ్లపాటు వారు అధికారంలో ఉన్నా రాష్ట్ర అభివృద్ధిపట్ల, ప్రజా సంక్షేమం పట్ల ఏ ఒక్క నాడూ ఐదేళ్ల పాలనలో ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. నేడు అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార వికేంద్రీకరణకు ప్రయత్నం చేస్తుండటం అందుకు మద్దతుగా విశాఖ వాసులు నిర్వహించిన సదస్సు విజయవంతం కావడంతో ఓర్వలేని పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన వ్యక్తిగత కక్షతో విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ వైసీపీ విముక్తి నినాదం ఎందుకు చేస్తున్నారని, అన్నివర్గాలు సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నందుకా, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని చేరువ చేస్తున్నందుకా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకా వైసిపి విముక్త ఆంధ్ర ప్రదేశ్ కావాలని ఆయన ప్రశ్నించారు. ఎవరో వ్యక్తిగత అజెండాతో నపిచేస్తున్న పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. మూడేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు గడప వద్దకే చేరాయన్న ఆనందంతో ఉన్నారని వైసీపీ ప్రభుత్వంతోనే మాకు మేలు జరుగుతుందన్న భావన ప్రజల్లో ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వైసీపీ ప్రభుత్వంకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓ బిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, బిసి రమేష్‌గౌడ్, పోతులయ్య, చిరంజీవి, ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, ఆరెకటిక సంఘం నేతలు దివాంజీ, నాగేంద్ర, సంపంగి రాయుడు, గోవిందు, చంద్ర నాయక్, రామయ్య, కార్పొరేటర్లు సైఫుల్లాబేగ్, లీలావతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.4.60 లక్షల విలువ గల పనులకు నెట్ నెం.62/ఇ.ఇ/ఆర్&బి/ నరసరావుపేట/2022-23, తేది: 13.10.2022 ద్వారా ఆహ్వానించబడుచున్నవి. వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in 21.10.2022, సా.3 గం. నుండి 28.10.2022 సా.3 గం.వరకు వెబ్‌సైట్ నందు చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్&బి) డివిజన్, నరసరావుపేట.
DIPR.No. 6336/CL/Advt/1/1/2022-23 తేది: 18.10.2022

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.10.00 లక్షల విలువ గల పనులకు నెట్ నెం.61/ఇ.ఇ/ఆర్ & బి/ నరసరావుపేట/2022-23, తేది: 13.10.2022 ద్వారా ఆహ్వానించబడుచున్నవి. వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in 21.10.2022, మ.3.00 గం. నుండి 07.11.2022, మ.3.00 గం. వరకు వెబ్‌సైట్ నందు చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్&బి) డివిజన్, నరసరావుపేట
DIPR.No.6337/CL/Advt/1/1/2022-23, తేది: 18.10.2022


వార్త

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.
–థామస్ జఫర్సన్

# యువతపై 'మాదక' వలయం

దేశంలో అదుపులేకుండా పెరుగుతున్న మాదకద్రవ్యాల ఉత్పత్తి,సరఫరా, వినియోగం ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. ఒకనాడు కేవలం నగరాలకే పరిమితమైన ఈ విష సంస్కృతి ఇప్పుడు పొగమంచులా పట్టణాలకు, గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. భారతదేశ జనాభాలోదాదాపు ఐదు శాతం మత్తుమందులకు బానిస అయ్యారనే వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. మత్తువ్యాపారం ఇప్పటి కిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. యేడాదియేడాదికి ఇది పెరిగిపోతున్నది. ప్రమాదకర పరిస్థితులను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వయంత్రాంగం కంటితుడుపు దాడులతో చేతులు దులుపుకుంటున్నది.మాదకద్రవ్యాలపై కొన్ని పాశ్చాత్య దేశాలు యుద్ధమే చేస్తుంటే మన దేశంలో ఆ పరిస్థితి ఏమాత్రం కన్పించడంలేదు.ఎలా నిరోధించాలో స్పష్టంగా తెలిసినా ఈ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసికోరల్లో చతికిల పడుతున్నాడు. మనదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఈ మత్తుసామ్రాజ్యం విస్తరించిపోతున్నది. కేంద్ర సామాజిక, న్యాయ సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అఖిలభారత వైద్యవిజ్ఞానసంస్థ నేషనల్ డ్రగ్స్ డిపెడెన్సీస్ సెంటర్ సంయుక్తంగా చేసిన సర్వేలో అనేక విస్తుపోయే వాస్తవాలు ఇటీవల వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా నూటఎనభైఆరు జిల్లాల్లో దాదాపు రెండు లక్షలకుపైగా ఇళ్లల్లో నాలుగు లక్షల డెబ్భైవేల మందిని పైగా కలుసుకుని వివరాలు సేకరించారు. మత్తుమందుల వినియోగంలో క్షేత్రస్థాయిలో ఇంతటిసమగ్రంగా పరిశీలన గతంలో ఎప్పుడూ జరగలేదనే చెప్పొచ్చు.దేశజనాభాలో 2.8శాతంగంజాయి, రెండు శాతం ఓపియం వంటి నల్లమందు, హెరాయిన్ వంటి మత్తుమందులు వాడుతున్నట్లు సర్వేలో బయటపడింది. కొద్దిమంది మాత్రమే రసాయనాలతో కూడిన మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు వెల్లడయింది. ఇప్పుడు ఇక గంజాయి సాగు విపరీతంగా పెరిగిపోయింది. అటు రసాయనిక మాదకద్రవ్యాల ఉత్పత్తి నేరుగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఖరీదైన మత్తుమందులు ముఖ్యంగా యువతను మత్తుకోరల్లో విలవిల్లాడిస్తున్నాయి. దేశంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో భారీగా వినియోగం, ఉత్పత్తి జరుగుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో ఉన్న అడవుల్లో భారీస్థాయిలో గంజాయి సాగు జరుగుతుంది. ఈ విషయం ఇటు అధికారులకు, అటు పాలకులకు తెలిసినా భౌగోళిక పరిస్థితుల కారణంగా అడ్డుకోలేకపోతున్నారు. ఆ ప్రాంతాల్లో పండే గంజాయి భారతదేశం మొత్తానికి ఎగుమతి అవుతున్నది. ముంబయి నుంచి జలమార్గంలో విదేశాలకు కూడా సరఫరా అవుతున్నట్లు ఇటీవల పట్టుబడుతున్న కేసులు వెల్లడిస్తున్నాయి. అమెరికా తర్వాత గంజాయిని అత్యధికంగా భారతదేశంలోనే స్వాధీనం చేసుకుంటున్నారు. యాంపిటమైన్ టై స్టిమ్యూలెన్స్ తరహా రసాయనిక మందుల తయారీలో ఆసియాఖండం మొత్తంమీద మయన్మార్,ఇండియాలోనే అత్యధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. ఔషధతయారీ పరిశ్రమకు కేంద్రంగా మారిన హైదరాబాద్‌లో చాపకింద నీరులా ఎటిఎస్‌తరహా మత్తుమందుల ఉత్పత్తి విస్తరిస్తున్నది. మూతబడ్డ ఔషధ పరిశ్రమలను లీజుకు తీసుకొని కొంతమంది మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే వ్యాపారం చేస్తున్నారు. హైదరాబాద్ నగర శివారులో ఇలాంటి పరిశ్రమ ఒకటి పట్టుబడింది.ఆ పరిశ్రమ నుంచి ఆసియా దేశాలకు ఈ మత్తుమందును ఎగుమతి చేస్తున్న విషయం కూడా వెలుగు చూసింది. నాచారం పారిశ్రామిక వాడలో కూడా ఇలాంటి పరిశ్రమను కొనుగొన్నారు. ఇక విదేశాల నుంచి వస్తున్న కొకైన్,బ్రౌన్‌షుగర్ లాంటివి పెద్ద ఎత్తున పట్టుబడుతున్నాయి.మొన్న జలమార్గంలోవస్తున్న పన్నెండువందల కోట్ల విలువైన మత్తుమందులు ఆకస్మిక దాడుల్లో కొనుగొన్నారు. మంగళవారం పంజాబ్‌లో రెండున్నర కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ప్రతి రోజూ దేశంలో ఎక్కడో దగ్గర వందలాది కోట్ల విలువైన ఈ మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. సరఫరా అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అధికారవర్గాలే చెప్తున్నాయి. ఈ పట్టుబడిన కేసుల్లో కూడా నేరస్తులు జైళ్లకు వెళ్లి వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు.పోలీసులు,చట్టాలు, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. చాలా కేసులు వీగిపోతుండడం కూడా ఇందుకు కారణం. ఈ వ్యాపారం,వాడకం ఏరూపంలో ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు.ఇప్పుడు ఈరక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాఠశాలలకు కూడా విస్తరించడంఆందోళన కలిగిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే.ఎనిమిది,తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈమత్తులోకి దించుతున్నారు.ఈమాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దీనిని సమైక్యంగా ఎదుర్కొని నిరోధించాలని ఎందరో పెద్దలు ఏనాటి నుంచో పిలుపునిస్తున్నారు.ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా ఈ మహమ్మారిపై పోరుతలపాల్సిన సమయమిది.

ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.




బ్లెస్సింగ్‌టన్

ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం. అది ఓట్లను లెక్కించగలదే కాని, దాని బరువును చూడలేకపోవడం దాని దౌర్బల్యం.



విలియం రాల్ఫ్‌ఇంగే

## ప్రజావాక్కు



### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్ ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలుప్రజలు,ఉద్యోగులు,ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీ నెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థల ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీదకోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్ ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి నెల్లూరుజిల్లా

### రైతుల పరిస్థితి దయనీయం!

అటు దేశంలో, ఇటురాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది.అధికవర్షాలు,అనూహ్యంగా పెరిగిన ఎరువుల, క్రిమిసంహారక మందుల ధరలు, కూలీల సమస్యతో వ్యవసాయం ఏ మాత్రంగిట్టుబాటుకావడం లేదు. పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు తీవ్రనష్టం కలిగిస్తున్నాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న పాలకులు అందుకు భిన్నంగా రైతుల వ్యవసాయ, కుటుంబ ఖర్చులను రెట్టింపు చేశారు. మరల ఏదోరైతులకు పెద్ద సాయం చేసినట్లు రైతు భరోసా, కిసాన్ సమ్మాన్ అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాము చేసిన వాగ్దానాలమాట మరిచి కోట్ల రూపాయల ఖర్చుతో మభ్యపెట్టే భారీప్రకటనలు విడుదల చేయడం సిగ్గుచేటు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### బయటపడేస్తున్న బయో వ్యర్థాలు

ఆస్పత్రులు,ల్యాబ్‌లలో వినియోగించే సిరంజీలు, చీము, రక్తం అద్దినదూది,చేతితొడుగులు,మాస్క్‌లు, కాలంచెల్లిన మందులు, ఇంజక్షన్ సీసాలు తదితర ఆస్పత్రి వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం జరగట్లేదు. ప్రభుత్వ ఆస్పత్రులలో కొంతమేర నిబంధనలను పాటిస్తున్నా, కొన్నిప్రైవేట్ ఆస్పత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నవారు తమ ఇష్టానుసారంగా వీటిని బయట పడేస్తున్నారు.బయటపడేసిన సూదులు, బ్లేడ్లు గుచ్చుకొనిచెత్తసేకరణ సిబ్బందిఅనారోగ్యం పాలవుతున్నారు. నిబంధనలను చాలా ఆస్పత్రులు పాటించడం లేదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆకలి తీర్చని ఆర్థికశక్తి!

ప్రపంచ ఆకలి సూచీ తాజా గణాంకాల ప్రకారం భారత్ 121 దేశాలో దిగువన 107వస్థానంలోఉంది. ఆసియాలో పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా తీసికట్టుగా ఉంది. అంతర్గత అలజడులతో సతమతమవుతున్న అఫ్గానిస్థాన్ కన్నా మాత్రమే కాస్తా మెరుగ్గా ఉంది. ఈ స్థితి గత సంవత్సరం ఉన్న స్థితి కన్నా దిగజారింది. ఈ మధ్యనే ఆర్థిక శక్తిగా బ్రిటన్‌ని వెనక్కినెట్టి భారత్ ప్రపంచంలోనే ఐదోస్థానం ఆక్రమించిన ఘనతను చూశాం. మరికొన్నేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా అవతరించబోతుందన్నవార్తలు వింటున్నాం. అయితే ఆర్థిక శక్తి నాణేనికి మరోవైపుఆకలిశక్తిగా అవతరిస్తే ఫలితమేముంటుంది? ప్రపంచ ఆకలిసూచీగణాంకాలు కూడా ఆషామాషీగా లెక్కించినవి కాదు. 2030సంవత్సరానికల్లా ఆకలిని నిర్మూలించాలన్న ఐక్యరాజ్య సమితి లక్ష్యానికి భారత్ దూరంగానే ఉందనిచెప్తోన్న గణాంకాల్లో ఉన్నవాస్తవాన్ని గుర్తించిప్రభుత్వం తగుపథకాల్ని చేపట్టాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రధాని చెప్పాలి

రాష్ట్రానికి రాజధాని అమరావతేనని రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలక్రితం అమరావతిలో రాజధాని శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ రాజధాని విషయంలో అనేక వాగ్దానాలు చేశారు. అంతేగాక దేశ ప్రధానిగా రాష్ట్రం బాగోగులు చూడాల్సిన బృహత్తర బాధ్యత ఆయన మీద ఉంది. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలోనూ అమరావతి గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ఈ విషయంలో ప్రధానిగా ఆయన వ్యవహారశైలి బాధ్యతారాహిత్యంగా ఉంది. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విభజన హామీల అమలులో రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధి కోణంలోనే చూస్తున్నారు. హామీలు అమలు చేయకుండా మనుగడ లేదన్న సత్యాన్ని నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ,ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ముందడుగు

ఎవరైనా ఒక కార్యం చేయతలపెడితే చాలు వీరిని అనేక సమస్యలు చుట్టుముడుతుంటాయి.అవరోధాలు,ఆటంకాలు ఏర్పడుతూంటాయి. వారంటె ఇష్టంలేని వారు ఏవేవో అంటుంటారు. తమ మాటలతో వీరినినిరుత్సాహ పరుస్తుంటారు. కార్యసాధన కోసంవేగంగా వెళుతున్న వీరికి మోకాలు అడ్డుపెట్టి పడేయాలని చూస్తుంటారు. అయితే ఇలాంటి వారిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ సంకల్పబలంతో ధైర్యంగా తమ లక్ష్యం వైపు సాగిపోవటం చేయాలి. అదే ఉత్తమం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల గోడు పట్టని మునుగోడు ఎన్నిక!

**ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి.**



మేకిరి దామోదర్

మునుగోడు ఉప ఎన్నిక ఎందుకోసం. ఈ నియోజకవర్గంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి అభివృద్ధిలో ఎవరిది ఎంతపాత్ర ఉంది. ఈ నియోజకవర్గంలో ఏ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని పరిశీలిస్తే బిసి, ఓబిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బహుజనులు అధికంగా నివసిస్తున్నారు. కానీ ఈ నియోజకవర్గం అగ్రకులాల ఆధిపత్య కబంధహస్తాల్లో ఇన్నాళ్లు కొనసాగుతుంది. సుమారు 90 శాతం ఉన్న బహుజనుల మధ్య అనైక్యతను రెచ్చగొడుతూ కులాల, మతాల మధ్య చిచ్చుపెడుతూ విభజించి పాలిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల వేళ ఓట్ల కోసం ధనం, మద్యం, ఉచితాలు, బహుమతులు,తాయిలాల పేరుతో మెజారిటీ ఓట్లను కొల్లగొడుతూ స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి అగ్రకులాల వారు చట్టసభలో కూర్చుంటున్నారు. మెజార్టీ జనాభా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అన్నిపార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఈ ఉపఎన్నికలో ఏ ఒక్క ప్రధాన పార్టీ కూడా బహుజనులకు అవకాశంఇవ్వడం లేదు. అగ్రకులాలకు ఓట్లు వేసే అనామకులుగా బహుజనులు భావిస్తున్నారు. నేడు ఉప ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యంలోని బహుళపార్టీల వ్యవస్థలో ప్రజాభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నామని బూటకపు మాటలతో వారి వారి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల ప్రతిష్టగా భావించి మధ్యంతరంగా ఉప ఎన్నికలకు సిద్ధపడ్డారు. పార్టీ ఏదైనా, నాయకులు ఎవరైనా అందరూ 'ఎర్ర గురిగింజ నీతి'నే అవలంభిస్తున్నారు. ఎన్నికలు వస్తేగాని ప్రజల సమస్యలు, బాధలు గుర్తుకురావడం లేదు. ఓట్ల వేటలో వాటినే వల్లె వేస్తూ కపట ప్రేమను ప్రకటిస్తారు. ద్వితీయ శ్రేణి నేతలకు డబ్బులు వలవేస్తూ జంపింగ్ జిలానీలుగా మారుస్తున్నారు. కోట్ల ధనం కుమ్మరిస్తూ రణక్షేత్రంగా మారుస్తున్నారు. అప్యాయంగా కలిసి ఉండే ప్రజలు తోపులాటలు, ఘర్షణలు, కక్షలతో వీడు ఆ పార్టీవాడు, వాడు ఈ పార్టీ వాడని విభజన రేఖలు సృష్టించుకుని గొడవపడుతున్నారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓట్లు కలిగిన పద్మశాలి, యాదవ, గౌడ కులాలను కులసంఘాల పేరుతో విందులు నజరానాలతో ఆశల వల వేస్తున్నారు. ఒకరిని మించి ఒకరు ఎత్తులు, జిత్తులు వేస్తూ చిత్తు చేస్తున్నారు. బహురూపుల వేషాలు, మాటలతో మునుగోడు ప్రజలతో మైండ్‌గేమ్ (మానసిక క్రీడ) మొదలెట్టారు. ఇది ప్రజల కోసమా! వారి స్వార్థ ప్రయోజనాల కోసమా! అనేది విచక్షణతో ఆలోచించాలి ఓటరు మహాశయులు. మునుగోడులో తాజా గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్లు రెండు లక్షల 41వేల 367 కాగా, పురుషులు ఒక లక్ష 21వేల 501, స్త్రీలు ఒక లక్ష 19వేల 859గా నమోదు అయినారు. ఇందులో బోగస్ ఓట్లుఎన్ని ఉన్నాయో! ఏ పార్టీ వాటా ఎంతో ఓటింగ్ తర్వాత తెలుస్తుంది. ఇవన్నీ పార్టీలు, నాయకులు ఆడే ఓటు గేమ్‌గానే విశ్లేషకులు భావిస్తున్నారు. 'ఏరు దాటాక బోడ మల్లయ్య' అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. ఉపఎన్నిక అనేది ఏదో ప్రత్యేక అసాధారణ పరిస్థితుల్లో వస్తే ఆహ్వానించక తప్పదు. వ్యక్తుల, పార్టీల స్వార్థ ప్రయోజనాల కోసం మధ్యంతరంగా ఉపఎన్నికలకు పాల్పడుతున్నారు.ఓటర్లు ఓట్ల ద్వారా ఐదేళ్ల ఆయుష్షు పోస్తే, ఆయా నియోజకవర్గాలకు ప్రజలకు అభివృద్ధి చేయమని,కంటికి రెప్పలా కాపాడుకోవాలనే దాన్ని విస్మరించి స్వార్థ అనైతిక రాజకీయ క్రీడకు వేదికగా ఉప ఎన్నికలను మార్చుతున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాదు, నేడు మునుగోడు ఉప ఎన్నికలు ఆయా నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షించినవి కావు. దుబ్బాక, హుజురాబాద్ నియోజకవర్గాల్లో గతంలో ఇచ్చిన ఉపఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉన్నాయి. పార్టీల స్వార్థ ప్రయోజనాలు తీరినాయి కానీ ప్రజలపై భారం తప్పలేదు.త్వరలో ఎలాగూ శాసనసభ సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉండగా




మునుగోడు నియోజకవర్గం ప్రజలపైన ఉపఎన్నికల పిడుగు పడింది. కాదుకాదు పార్టీ నాయకులే వేసినారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడడం భావ్యమా! పారదర్శకంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో విఫలమవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధనం, మద్యం, ఉచితాలతో అరచేతిలో స్వర్గం చూపుతూ ఓటర్లను మభ్యపెడుతున్న అన్నిపార్టీల, నాయకులు ఆగడాలకు అంతులేకుండాపోతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన సంస్థలను దుర్వినియోగం చేస్తూనే ఉంది. పేరుకే ప్రజాస్వామ్యం ఎన్నికల్లో అంతా ధనస్వామ్యమే చెలామణి అవుతుంది. దీనికి అన్ని పార్టీలు నాయకులు బాధ్యులే. బాధ్యత వహించాల్సిందే. రాబోయే మునుగోడు ఉపఎన్నిక తీర్పుతో ఓ పార్టీ అధికారం మాదే అని, మరో పార్టీ వారు జాతీయ పార్టీకి బహుమానమని,సెక్యులరిస్టులకు మేమే పేటెంట్లమని, ఇంకో పార్టీవారు మెజార్టీ ప్రజల భావజాలానికి పేటెంటు మాదే అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఇక్కడ చెప్పొచ్చే విషయమేమంటే? నియోజకవర్గ ప్రజల సమస్యలు, బాధలు వారి ఆకాంక్షలు ఈ ఉపఎన్నికల్లో చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో నేడు ప్రధాన రాజకీయ పార్టీలు నిలబెట్టింది ఒకే ధనిక సామాజిక ఉన్నతవర్గం వారినే. మెజార్టీ ప్రజలైన బహుజనులను ఏ ఒక్కపార్టీ అభ్యర్థిగా నిలపలేదు. ప్రజల ముందు మాత్రం గెలుపు గుర్రాలంటూ చిలుక పలుకులు పలుకుతున్నారు. ఓట్ల కోసం మాత్రం అనైతికంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రజాధనాన్ని ఖాజేసేవారు. వీరిలో అంతర్గతంగా ఉన్న ఐక్యతను బహుజనులు గ్రహించాలి. వీరి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలు పార్టీల ఆధిపత్య ధోరణులకు ఆటస్థలంగా చేస్తూ ఉప ఎన్నికలను తెస్తూ ప్రజాస్వామ్యాన్ని నడమంతరాన ఖూనీ చేస్తున్నారు. విడ్డూరం ఏందంటే ఓటర్ మహాశయుడు తన ఓటుతో వీరికి ఐదేళ్ల ఆయుష్షు పోస్తే ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని ఇంతదారుణంగా అపహాస్యం చేస్తూ ఇది అభివృద్ధి కోసం, ప్రజల కోసం అంటూ మాయమాటలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. అంతెందుకు నేటికీ పార్టీల్లో అగ్రకుల ఆధిపత్యం కొనసాగుతుంది. రాజరికంలోనూ నేడు కూడా ప్రజాస్వామ్యంలో రూపం మారి చెలామణి అవుతూనే ఉంది. పార్టీలు, నాయకులు ప్రజలకు ఏం చేయకపోయినా అండగా ఉంటారనుకుంటున్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా నెత్తినెత్తుకొని ఊరేగుతారు అనుకుంటున్నారు.ఎందుకంటే నేతలదంతా ఒకే కులం,ఒకే మతం.అందరూ 'ఆ తాను ముక్కలే' అదే ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడంలో ఆరితేరినారు. అందరిది ఇందులో అందవేసిన చేయే. ప్రజలను కులాలు, మతాల పేరుతో అజ్ఞానంలో మూఢ త్వంతో తన్నుకు చచ్చేలా చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ప్రజలకు గానుగెద్దులా కండ్లకు గంతలు కట్టడం పరిపాటిగా మారింది. 75 ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు దేశంలో జరుపు కున్నాం కానీ ఆకలి, పేదరికం, రైతుల ఆత్మహత్యలు, మహిళా రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం, రాజకీయ, ఆర్థిక,సామాజిక సమానత్వం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. అధికారం,దేశ సంపద, కొన్ని ధనిక అగ్రవర్ణాల కులాల చేతుల్లోనే బంధీ కాబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన నియోజక వర్గాల్లో మాత్రమే వారికి ప్రాతి నిధ్యం తప్ప వేరేచోట్ల అన్ని పార్టీల్లో అగ్రవర్ణాలదే పెత్తనం చెలామణి అవుతుంది. ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి. ●

# మహిళా ఖైదీల హక్కులకు రక్షణ ఏది!

ఎం. సుమన్‌గౌడ్

పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా అన్నిసంస్థల అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం పనిచేయాలి. కానీ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడమేకానీ అభివృద్ధికి దూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేవలం మహిళలకు స్పెషల్ జైలు ఒకటి మాత్రమే ఉంది. అన్ని జిల్లా జైలులో పురుషులతో పాటే మహిళా జైళ్లు కలిగి ఉన్నాయి. వాటికి పురుషులే అధికారులుగా ఉండడం వలన వారి కిందనే మహిళా సిబ్బంది పనిచేయాలి. పురుష అధికారుల కింద పనిచేయడం మహిళలకు ఇబ్బందికరమే. మహిళాఖైదీలకు పురుష ఖైదీలకు ఒక్కరే డాక్టర్‌గా ఉండడం వలన అది ఇబ్బందికరం. మహిళలకు అనేక ఆరోగ్యసమస్యలు ఉంటాయి. ఇతర సమస్యలు అన్నీ మహిళా ఖైదీలు సమస్యలను పురుష అధికారులకు చెప్పలేరు. వారు పొందవలసిన హక్కులు పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారు. అదే మహిళా జైలుకి మహిళలే అధికారులుగా ఉంటే సాటి మహిళగా అన్ని సమస్యలు అర్థం చేసుకొని వారికి పూర్తి న్యాయం చేయవచ్చు. దానికి అనుగుణంగా మహిళా సిబ్బందిని నియమించి మహిళా జైలు నడపాలి. అనేక మంది మహిళా ఖైదీలువారి సమస్యలు పురుషఅధికారులకు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి మహిళా జైలుకి ఒక మహిళా అధికారి, ఒక మహిళా డాక్టర్ ఒక సైకాలజిస్టును నియమించి ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారి హక్కులను పొందేలా చూడాలి. ఎన్నో సార్లు ప్రముఖ వ్యక్తులు వివిధ సందర్భాలలో అరెస్టయి జైలు జీవితం గడిపిన వారు పురుషులు అధికారులు సిబ్బంది మహిళల బ్యారక్లోకు వస్తున్నారు. రక్షణ లేదు అని పత్రికల మీడియా



ముందు చెప్పినా సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. వరంగల్ సెంట్రల్ జైలులో మహిళా స్పెషల్ జైలు ప్రతిపాదన వచ్చినా దానిని కూల్చివేసి ఇంతవరకు ముగ్గు కూడా పోయలేదు. నిర్మాణ జరగలేదు. అక్కడి మహిళా ఖైదీలను సిబ్బందిని హైదరాబాద్, దూర ప్రాంతాలకు తరలించారు. అన్నింటికీ దూరంతో ఇబ్బందిపడుతున్న సందర్భాలు ఉన్న నిజామాబాద్ సంగారెడ్డి సెంట్రల్ జైల్ ప్రతిపాదన ఉన్నా నిజామాబాద్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నా జైలు సెంట్రల్ జైలుకు అనుమతి ఇచ్చి మహిళలకి ప్రత్యేక జైలు ఏర్పాటు చేయాలి. మహిళా అధికారులను మహిళా సిబ్బందిని నియమించాలి. మహిళలకు ప్రత్యేక జైళ్లు ఏర్పాటు చేయడం వలన మహిళా అధికారి ఉంటుంది. కాబట్టి వారి సమస్యలు అన్ని చెప్పుకోవడానికి మహిళగా వారి సమస్యలు తీర్చడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మహిళ వృత్తి నైపుణ్యం వారికి ఆశ్రమలో శిక్ష అనుభవించిన తరువాత బయటకి వస్తే సమాజంలో తమ స్వశక్తితో సంపాదన చేసుకునేలా వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు, కుట్టుమిషన్ ఇంకా అనేకరకాల శిక్షణఇచ్చి వారికి నైపుణ్యం పెంపొందిస్తే తన స్వశక్తితో బయట సమాజంలో బతకడానికి సులభం అవుతుంది. హైదరాబాద్‌లో తప్ప మిగతా అన్ని చోట్ల పురుషులతో పాటే వాటి పక్కనే మహిళలకు ప్రత్యేక బ్యారక్‌లు పెట్టి మహిళా ఖైదీలను ఉంచుతున్నారు. వాటికి పురుషులే అధికారులుగా ఉన్నారు. మహిళా జైళ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే మహిళా అధికారిగా చేస్తారు. ప్రమోషన్స్ కూడా తొందరగా వచ్చే అవకాశాలు ఉంటాయి. సిబ్బందికి కూడా పోస్టులు పెరిగి ప్రమోషన్స్ తొందరగా వస్తాయి.మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి అని చట్టాలు చెబుతున్నాయి. ప్రభుత్వం అన్ని విధాల ఆలోచన చేసి వారికి తగిన న్యాయం చేయాలి. ●

# హింసాత్మకంగా హిజాబ్ వ్యతిరేక నిరసనలు

బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇరవై రెండేళ్ల కుర్దిష్‌స్థాన్ ప్రాంత యువతి 'మహసా అమిని' సెప్టెంబర్ 16,2022న టెహరాన్ పోలీస్ కస్టడీలో మరణించిన వార్త విన్న ఇరానీ మహిళా లోకం గళమెత్తి పలుపట్టణ వీధుల్లో ముస్లిం సంప్రదాయ ఛాందసవాద ప్రభుత్వానికి వ్యతిరేక ఉద్యమాలను తీవ్రతరం చేయడంతో పలువురి ప్రాణాలు గాలిలో కలవడం జరిగింది. గత నెల మహసా అమిని ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలో ముస్లిం సంప్రదాయ దుస్తువులతో హిజాబ్ సరిగ్గా ధరించలేదనే చిన్న కారణంతో ఆ దేశ 'మొరాలిటీ పోలీస్' విభాగం కస్టడీలోకి తీసుకొన్న పిదప మూడు రోజులు కోమాలోకి వెళ్లి చివరకు 16 సెప్టెంబర్‌న ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. ఇబ్రహీమ్ రైసీ అధ్యక్షుడిగా నడుస్తున్న ఇరాన్ ప్రభుత్వం గత 15ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మొరాలిటీ పోలీస్ (గస్ట్ -ఈ- ఆశబ్) విభాగంలోని మహిళా పోలీసులు మహానగరాల్లో గస్తీ తిరుగుతూ సంప్రదాయ ఛాందస వస్త్రాధారణ, హిజాబ్ నియమాలను మహిళలు కఠినంగా పాటించేలా విధులను నిర్వహిస్తున్నారు. నగరాల్లో హిజాబ్‌ను పాటించని మహిళలకు అవగాహన కల్పించడం, హద్దుమీర వద్దంటూ హెచ్చరికలు చేయడం, దుస్తువులు వేసుకునే పద్ధతులను వివరించడం జరుగుతోంది. మహసా అమిని అనే యువతి హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదని, టైట్ దుస్తువులు ధరించిందన్న ఆరోపణలతో మొరాలిటీ పోలీసులు అరెస్టు చేయడం, కస్టడీలో మూడు రోజులు ఉన్న తరువాత గుండె పోటుతో మరణించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని నమ్మని ఇరాన్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ తీవ్రతరం చేశారు. ఈ ఉద్యమానికి ప్రపంచ దేశాల పౌరులు, మహిళలు తమ సంఘీభావాన్ని తెలపడం ఉప్పెనలా మొదలైంది. మహసా అమిని మరణంతో మొదలైన హిజాబ్ వ్యతిరేక మహిళా ఉద్య మాలు వీధుల్లో చెలరేగడం, ఇరాన్ పోలీసులు అమానవీయంగా అణచివేయడం, అరెస్టులు చేయడం, జైలులో వేయడం జరుగు తోంది. మహసా అమిని మరణానికి వ్యతిరేకంగా ఇటీవల టెహ్రాన్ నగర వీధుల్లో హిజాబ్ వ్యతిరేక గళాలను వినిపిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేయడం చూశాం. 1979 తరువాత ఇలాంటి భారీ ఉద్యమం జరగడం ఇదే మొదటిసారి అని తెలుస్తు న్నది. ఈ మహిళా ఉద్యమంలో మహిళలు హిజాబ్ మాస్కులను కాల్చడం, బోడిగుండు చేసుకోవడం, పొట్టి దుస్తువులు (బికినీ) ధరించడం జరిగింది. ఖురాన్ బోధనల ప్రకారం పబ్లిక్ ప్లేసుల్లో మహిళలు వదులు దుస్తువులను, కాళ్లు, చేతులు, కప్పేలా ధరించడం, హిజాబ్ విధిగా వినియోగించడం నేటి ఛాందసవాద ఇబ్రహీమ్ రైసీ ప్రభుత్వం కఠిన నిబంధనల అమలుకు మోరల్ పోలీసు



విభాగాన్ని ఏర్పాటు చేసి కట్టడి చేస్తూ వస్తున్నది. మహసా అమిని ప్రాంతమైన కుర్దిస్థాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. ఇరాన్‌లోని 46 ప్రధాన పట్టణాల్లో మహిళా ఆందోళనలు, హింసాత్మక ఘటనలు, పోలీసులు, సైన్యం కాల్పులతో అణచివేయడం ఏకకాలంలో జరుగుతోంది. 'నా దేహం నా ఇష్టం' మహిళా స్వేచ్ఛ, మహిళలు -జీవితం- స్వేచ్ఛ, నిరంకుశ పాలకులు మరణించాలి' అంటూ నియంత ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు కలిగిన ప్లెకార్డులు ధరించి మహిళా లోకం చూపిస్తున్న తెగువ, ధైర్యం ఉద్యమాలకు ఊపిరిపోస్తున్నాయి. ఇరానీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అలీ కరామీ, ప్రముఖ నటులు పాంటీ బెహరామ్, మాజీ ఇరానీ అధ్యక్షుడు మహమ్మద్ కటామీ, నోయిడా మహిళలు (బోడిగుండు చేసుకొని), బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, బరాక్ ఒబామా దంపతులు లాంటి పలువురు ప్రముఖులు ఈ ఉద్యమానికి గళాలు కలపడంతో వీధులు నినాదాలతో మార్మోగుతున్నాయి. ఇరానియన్ నటి ఇల్నాజ్ నరోజీ మహిళా ఉద్యమానికి సంఘీ భావంగా హిజాబ్‌ను తొలగించుకోవడంతోపాటు బికినీ ధరించి తన వ్యతిరేకతను వ్యక్తం చేయడం చర్చనీయాంశం అయింది. గత కొన్ని రోజులుగా వందకుపైగా పోలీసులు, పౌరులు ఈ ఉద్యమంలో చనిపోవడం, ప్రభుత్వ కార్యాలయాలు అగ్గిపాలవడం జరిగింది. హిజాబ్ వ్యతిరేక ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సౌజన్యంతో హిజాబ్‌ను సమర్థిస్తూ కూడా ప్రదర్శనలు జరుగు తున్నాయి. ఇరాన్ నగరాల్లో నిర్వహించిన సర్వేలో 72 శాతం మహిళలు హిజాబ్‌ను వ్యతిరేకించడం, 15శాతం మాత్రమే సమర్థించడం గమనించారు. కరుడుగట్టిన సంప్రదాయ ఛాందస వాది ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ వ్యక్తిగతంగా హిజాబ్, మహిళా దుస్తుల నియమాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న విషయం మనకు విదితమే. ప్రపంచవ్యాప్తంగా పలువురు హిజాబ్ సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ తలనీలాలు ఇవ్వడం, నియమాలకు విరుద్ధంగా డ్రస్సులు ధరించడం కొనసాగుతోంది. సంప్రదాయాలు సౌలభ్యం కోసమని, దుస్తువులు ఆరోగ్య పరిరక్షణకని, మతబోధనలు పౌరుల సుఖమయ జీవనానికని, మతగ్రంథాలు జీవన మార్గాలను చూపడానికని మానవాళి నమ్మాలి. మతం ముసుగులో ఛాందస భావాలకు చరమగీతం పాడాలని, మారుతున్న కాలంతోపాటు మానవ జీవనశైలిలో మార్పులను అంగీకరించాలని తెలుసుకుందాం. డిజిటల్ యుగంలో వేషధారణ వ్యక్తిగతమని, అసభ్యతకు తావులేని దుస్తువులు ధరించడం మహిళల హక్కు అని నమ్ముదాం. ఇరాన్‌లో మహిళలకు సమాన హక్కులు లేవనే విషయం నేటి ప్రపంచ సమాజానికి నమ్మశక్యంగా లేదు. లింగ వివక్ష లేని మానవ సమాజం నిర్మితం కావాలని, పురుషులకు సమానంగా స్త్రీలకు కూడా మానవ హక్కులు కల్పించబడాలని కోరుకుందాం. మహిళాలోకాన్ని మర్యాదగా చూసుకుందాం. ●

గుంటూరు వార్త



## రైతులపై వైకాపా నేతల దాడి అమానుషం

**అధిక వర్షాలతో పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**
**-నేడు రైతులను పరామర్శించేందుకు చంద్రబాబు రాక: ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), అక్టోబరు18,ప్రభాతవార్త: అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని కోరుతూ అరసవెల్లికి హైకోర్టు అనుమతితో పాదయాత్రగా వెళుతున్న రైతులపై వైసిసి యంపి మార్గాని భరత్ సమక్షంలో రాజమండ్రిలో కుర్చిలతో, వాటర్ బాటిల్స్ తో దాడిచేయటం అమానుషమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న మహిళా రైతులపై దాడిచేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు.

వివరాలు మెయిన్‌లో

## స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పదోన్నతికి దరఖాస్తులు

గుంటూరు విద్య, అక్టోబర్ 18, ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ స్పెషల్ ఎడ్యుకేషన్ అర్హతలు కల్గి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కొరకు అర్హత గల ఉపాధ్యాయులు గుంటూరు జిల్లా విద్యాశాఖాదికారి కార్యాలయంలో అకో ్టబర్ 19న ఉదయం 10గంటలకు తమ సేవా పుస్తకం,విద్యార్హతల ధృవపత్రాలతో సర్టిఫికేట్ల పరిశీలన మరియు పదోన్నతుల కొరకు హాజరు కావాలని విధ్యాశాఖాధికారి పి.శైలజ తెలియజేశారు.కావున జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు,ప్రధానోపాధ్యాయులు అర ్హత కల ఉపాధ్యాయులను గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపవలసిందిగా పి.శైలజ తెలిపారు.

## సిఎం జగన్ పాలనలోనే రైతులకు న్యాయం



వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించిన మంత్రి విడదల రజనీ

నాదెండ్ల (పల్నాడుజిల్లా), అక్టోబరు18,ప్రభాతవార్త: మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు దెబ్బతిన్న మిర్చి, ప్రత్తిపంటలను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతులకు ఎంతో మేలుచేకూరుతుందని తెలిపారు. గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతలకు ఏటా రూ13,500 ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఉచితంగా బోర్లు వేయిస్తున్నామని వివరించారు.

వివరాలు మెయిన్‌లో

## పంట నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటాం



పంటలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

గుంటూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అమరావతి, పెదకూరపాడు మండలాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను మంత్రి రాంబాబు పరిశీలించారు. అమరావతి మండలంలోని సరుకుళ్లపాడు, ఎండ్రాయితోపాటు పెదకూరపాడు మండలంలోని పరస, కంభంపాడు గ్రామాల్లో పంటలను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, జిల్లా జాయింట్‌కలెక్టర్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. రైతులకు భారీవర్షాల కారణంగా కలిగిన నష్టాన్ని. మేడవాగు వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులు వివరించారు.

వివరాలు మెయిన్‌లో

## పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష

గుంటూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' పథకంలో పిఎంఏవై అర్బన్, పిఎంఏవై గ్రామీణ్‌లో నూతనంగా మంజూరు చేసిన గృహనిర్మాణాలకు సంబంధించి రిజిస్ట్రేషన్, మ్యాపింగ్, జియో ట్యాగింగ్ అక్టోబర్ 25న నాటికి పూర్తిచేయకుంటే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి గృహనిర్మాణశాఖ అధికారులను హెచ్చరించారు.. మంగళవారం కలెక్టరేట్‌లో నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరితోకలిసి



పేదలందరికీ ఇళ్ల పథకం , ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్, పంచాతీరాజ్ ఇంజనీరింగ్, మునిసిపల్ ఇంజనీరింగ్, విద్యుత్, డిఆర్డీఎ, మెప్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే అవుట్లలోనూ, సొంత స్థలాల్లోనూ మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను అక్టోబర్ 31 నాటికి బేస్మెంట్ లెవల్‌కు తీసుకురావాలన్నారు. నూతనంగా మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్‌లో సాంకేతిక సమ్యలుంటే రాష్ట్ర హౌసింగ్ కార్యాలయాన్ని సంప్రదించి బుధవారం సాయంత్రం నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో



సొంత స్థలాల్లోనూ, లే అవుట్లలోనూ ఇళ్ల నిర్మాణాలకు అర్హత ఉన్నలబ్దిదారులతో ఇళ్ల నిర్మాణ పథకానికి దరఖాస్తు చేయించాలని, లేకపోతే మండల వారీగా సంబంధిత హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణానికి అర్హత కలిగిన లబ్దిదారుల లేరని డిక్లరేషన్ అందించాలన్నారు. వర్షపాతం తక్కువగా ఉన్న లేఅవుట్ల ప్రాంతాల్లో క్రిటికల్ గ్యాప్ వర్క్ కింద మంజూరు చేసిన మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు.. సమావేశంలో హౌసింగ్ ఇఇ శంకరరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, డిఆర్డీఎ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకటనారాయణ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఈదర రాంబాబు, మునిసిపల్, విద్యుత్, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వీసి రాజశేఖర్‌కు పూర్వ వీసి ఆచార్య కుమార్ అభినందన



ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం, అక్టోబరు18, ప్రభాతవార్త: వర్సిటీ 21వ వైస్-ఛాన్సలర్‌గా విధులు నిర్వహించిన ఆచార్య ఎస్.ఎస్.ఎస్.కుమార్ మంగళవారం ఏఎన్‌యుకు వచ్చారు. ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వైస్-ఛాన్సలర్‌గా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆచార్య కుమార్ 2015 డిసెంబరు 4వ తేదీ నుంచి 2016 జనవరి 13వ తేదీ వరకు తాత్కాలిక సుమారు 40 రోజులు వీసిగా పనిచేశారు. అదే సమయంలో రాజశేఖర్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ సేవలను కుమార్ గుర్తుచేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఓఎస్డి ఆచార్య సునీత, సిడిఇ డైరెక్టర్ డా॥ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్, ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అప్పిరెడ్డి విద్యా సేవలు అభినందనీయం



గుంటూరు, అక్టోబరు 18, ప్రభాతవార్తః విద్యార్థులకు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి చేస్తున్న సేవలు అమూల్యమని జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ కొనియాడారు. గుంటూరు శివారు అంకిరెడ్డి పాలెం జూనియర్ కళాశాల ఇంటర్ విద్యా ర్థులకు మంగళవారం ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. అంకిరెడ్డిపాలెం ఉన ్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల పఠనాశక్తికి ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. అలాగే విద్యార్థులు తమ పాఠ్యాంశాల్లో పట్టు సాధించడానికి, మంచి మార్కులు సాధించడానికి ఎంతో దోహదపడుతుందని వెల్లడించారు. అనంతరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు మెటీరియల్‌ను అందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీసర్పంచ్ శ్యామల బ్రహ్మారెడ్డి, లేళ్ల పెదఅప్పిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలల్లో బయోమెట్రిక్ హాజరు ఆధారంగానే జీతాలు

### - వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశం



గుంటూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు నమోదు ఆధారంగానే అక్టోబర్ నెల జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్యసేవలు, ఇతర అంశాలపై వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గుంటూరు సమగ్ర ప్రభుత్వ వైద్యశాలతోపాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది నూరుశాతం బయోమెట్రిక్ హాజరు నమోదుచేసుకోవాలని, దీర్ఘకాలికంగా బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోని వారిని వివరణ కోరుతూ నోటీసులు జారీ చేయాలన్నారు. సమయం పాలన పాటించకుండా విధులకు ఆసల్యంగా వస్తున్న వారికి, విధుల నుంచి ముందుగా వెళుతున్న వారికి కూడ నోటీసులు జారీచేసి వివరణ తీసుకోవాలన్నారు. పద్దతి మార్చుకోని వైద్యులు, సిబ్బందిపై చర్యలకు సిఫార్సు చేస్తూ నివేదిక అందించాలన్నారు. ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో పిల్లల రిజిస్ట్రేషన్ నూరుశాతం పూర్తిచేయాలన్నారు.. ఎనిమియా ముక్త్ భారత్ పథకం ద్వారా సచివాలయ పరిధిలోని గర్భిణీలకు ప్రతి నెలా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించేలా మండలాల మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్‌సి , సిహెచ్‌సి, జిల్లా ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెంచాలన్నారు. వర్షాలు ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా , దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. పట్టణాల్లో నిర్మిస్తున్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా సంబంధిత మునిసిపల్ కమీషనర్లతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణం పూర్తయిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ హెల్త్ కాన్సెప్ట్‌ను అక్టోబర్ 21న నుంచి ప్రారంభిస్తున్నందున దీనికి సంబంధించిన వైద్య సిబ్బంది, వాహనాలు, అవసరమైన మందులు, రోగనిర్ధారణ పరికరాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.. సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సుమయా ఖాన్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్, ప్రభావతి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ హనుమంతరావు, డిపిఎంఒ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, డిఐఒ డాక్టర్ సుబ్బరాజు, ఎన్సిడిసి అధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ జయరామ కృష్ణ, డిఎస్‌ఎంఒ డాక్టర్ లక్ష్మానాయక్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ, ఎపిఎంఎస్ ఐడిసి ఇఇ ప్రసాదరావు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే స్వచ్ఛత, సమగ్రాభివృద్ధి : మేయర్ 'కావటి'

గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 18, ప్రభాతవార్త : స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరపాలక సంస్థ మొదటి 20ర్యాంకుల్లో నిలిచేలా ప్రజాప్రతినిధులు,అధికారులు,ప్రజల సహకారంతో కృషిచేయాలని,సమిష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్







నాయయుడు తెలిపారు.మంగళవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో నగర మేయర్ కమీషనర్లు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023పై శానిటేషన్ కార్యదరు ్శలు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని,ప్రజారోగ్యంలోనగర పరిశుభ్రతే కీలకమ న్నారు.ప్రజల సహకారంతో వచ్చే ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరాన్ని మొదటి 20స్థానాల్లో నిలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడదామన్నారు.మిగిలిన రాష్ట్రాల కన్నా కరోనా సమయంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మిక్కిలిగా మన రాష్ట్రంలోనే అందాయంటే సచివాలయ వ్యవస్తే కారణమన్నారు.సచివాలయ కార్యదర్శులు,వాలంటీర్లు కలసి ప్రజలకు అవగాహన కల్గించడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంక్ పెద్దకష్టం కాదన్నారు.గతేడాది కన్నా స్వచ్ఛతలో మెరుగ్గా ఫలితం చూపిన కార్యదర్శులకు ఇన్‌స్పెక్టర్లకు వచ్చే ఏడాది జనవరి 26న నగదు బహుమతి,అభినందన పత్రం అందిస్తామని,సదరు అభినందనను సర్వీస్ రికార్డులో నమోదు చేయిస్తామని తెలిపారు.కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వచ్ఛ నగరాలతో పాటు గుంటూరు నగరం కూడా పోటీపడేలా నగరాన్ని తీర్చిదిద్దడానికి అధికారులతో పాటు ప్రజలు ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్2023 లో భాగంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు వ్యర్థాల విభజన,ప్రాధాన్యత,వ్యర్థ పరికరాలతో ఉపయోగపడే వస్తువుల తయారీపై అవగాహన కల్గించాలన్నారు.రోడ్లమీద కాల్వల్లో వ్యర్థాలు వేసేవారి పై భారీ మొత్తంలో అపరాధ రుసుము విధించాలన్నారు. అనంతరం సాలిడ్ వేస్ట్ మేనెజ్‌మెంట్ స్పెషలిస్ట్ అనిల్‌కుమార్,వర్షలు స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో నగరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. డిప్యూటీ కమీషనర్ టి.వెంకట కృష్ణయ్య,ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్,బయాలజిస్టు మధుసూదన్,ఎస్ఎస్‌లు ఆనంద్‌కుమార్, ఆయుబ్‌ఖాన్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవీంద్రనాయక్,శానిటరీ ఇన్‌స్పెక్టర్,శానిటేషన్ కార్యదర్శులు పాల్గొనా ్నరు.



మంగళవారం గుంటూరు మిర్చియార్డును సందర్శించిన కేరళ రాష్ట్ర పౌరసరఫరాలశాఖ అధికారుల బృందం.చిత్రంలో గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, యార్డు ఛైర్మన్‌చుక్కా ఏసురత్నం తదితరులు

## గుంటూరులో రౌడీషీటర్ హత్య



గుంటూరు క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్తః గుంటూరు నగరం వరుస హత్యా సంఘటనలతో ఉలికి పడుతోంది. సోమవారం రాత్రి అరండల్‌పేట పరిధిలో జరిగిన హత్యాసంఘటన మరువక ముందే మరొక దుర్ఘటన జరగడం గమనార్హం. గుంటూరు నగరం లాలాపేట పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి రౌడీషీటర్ రమేష్ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం మేరకు... నల్లచెరువు డీఎస్ నగర్ 5వ లైనుకు చెందిన ఇతన్ని ఏటుకూరు రోడ్డులో గుర్తుతెలియని యువకులు కత్తులతో వెంబడించారు. అతను ఆత్మరక్షణ కోసం సమీపంలోని చిల్లర దుకాణంలోకి చొరపడ్డాడు. ఇదే అదనుగా భావించిన యువకులు అతనిపై మారణాయుధాలతో దాడిచేయడంతో అక్కడే చనిపోయాడు. ఏటుకూరు రోడ్డు చాకలిగుంట వద్ద 2017లో జరిగిన హత్య కేసుకు సంబంధించి లాలాపేట స్టేషన్‌లో ఇతనిపై కేసు నమోదైనది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్, తూర్పు విభాగం డీఎస్పీ సీతారామయ్య, సీఐ ప్రభాకర్‌లు హుటాహుటిన సంఘటనాస్థలానికి వెళ్లారు. హత్య తీరుతెన్నులను పరిశీలించారు. హత్యలో పాల్గొన్న నిందితులు పరారైనారు. ఎస్పీ హరిఫ్ హాఫీజ్ సూచనల మేరకు నిదితుల ఆచూకీ కోసం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు డీఎస్పీ సీతారామయ్య విలేకరులకు తెలిపారు. హత్య ఘటనలో ప్రాథమికంగా ఇద్దరు యువకులు పాల్గొన్నట్లు తెలిసిందన్నారు. పాతకక్ష్యల నేపథ్యంలో ఈ ఘటన జరిగిఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. వరుస హత్యలతో గుంటూరు నగర ప్రజలు ఉలికిపాటుకు గురవుతున్నారు. సోమవారం రాత్రి అరండల్‌పేట పోలీసు స్టేషన్ పరిధి సంజీవయ్యనగర్‌లో అన్నను సొంత తమ్ముడు రోకలి బండతో హత మార్చాడు. సోదరి విషయంపై అనా ్న తమ్ముళ్ల మధ్య మద్యం మత్తులో ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో అన్న మధుపై సోదరుడు నాగరాజు దాడి చేయడంతో మధు అక్కడే మృతి చెందాడు. విషయం సంఘటనపై సీఐ రామానాయక్ కేసు దర్యాప్తుచేపట్టారు.

## ఇసుక దందా...ఇష్టారాజ్యం..!

రాజధాని ప్రాంతంలోని తాళ్లాయిపాలెం డంపింగ్ యార్డులో నిల్వ ఉన్న ఇసుక అమ్మకాలు ఇష్టారాజ్యంగా జరిగాయనే విమర్శలున్నాయి. అనుమతి పొందిన సంస్థ మరో సంస్థకు సబ్‌లీజ్‌కు

**ఒకే బిల్లుతో రోజంతా అక్రమ రవాణా**
**రహదారులపై ప్రమాదకరంగా తిరుగుతున్న లారీలు!**



ఇచ్చి ఇసుక అమ్మకాలు జరుపుతోంది. కాగా అక్కడి సిబ్బంది నిర్వాకం, అధికారుల ఉదాశీనతతో ఇసుక కష్టాలు తప్పటం లేదని సామాన్య ప్రజలు అంటున్నారు. ప్రాధాన్యతా పనుల పేరుతో పలు లారీల యజమానులు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే ఆభియోగాలులేకపోలేదు.

8

## 'పాఠశాలల్లో ప్రభుత్వ పథకాలను సమన్వయంతో అమలు చేయాలి'



గుంటూరు విద్య, అక్టోబర్ 18, ప్రభాతవార్త : విద్యాశాఖలో అమలవుతున్న ప్రభుత ్వ పథకాలను విజయవంతం చేయడంలో మండల విద్యాశాఖాధికారులతోపాటు సెర్ప్ డిపార్టుమెంట్‌లోని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లను ప్రభుత్వం భాగస్వాములను చేయడం ఎంతో అభినందనీయమని గుంటూరు పాఠశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య కార్యాలయంలో జరిగిన మండల విద్యాశా ఖాధికారులు,సెర్ప్ డిపార్టుమెంట్ లోని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లతో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మాట్లాడుతూ మండల విద్యాశాఖాధికారులు మరియు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు పరస్పర సహకారంతో పాఠశాలలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను విజయవంతంగా చేయాలన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ హరహరనాథ్, గుంటూరు ఉప విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళా లక్షాధికారి కావాలి

## - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** ప్రతి మహిళా తమ కాళ్ళపై తాము నిలబడి లక్షాధికారి కావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, వైకాపా ప్రభుత్వం యొక్క ఉద్దేశమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని చేబ్రోలు కెసి హైస్కూల్‌లో డ్వాక్రా మహిళలకు ఆసరాగా నిలబడేందుకు పాడి గేదెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాటా్లడుతూ రాష్ట్రంలో ప్రతి మహిళా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య ఉద్దేశంతో పథకాలన్ని మహిళలకే అందజేస్తున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు పావులా రుణాలు ఇవ్వడం, వారు ఇంటి నిర్మాణాలు చేసుకొనేందుకు రుణాలు ఇప్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. అర్హులైవారు ఈ పథకాలను ఉపయోగించుకొని ఆర్థిక స్వాలంభన చేకూరే విధంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు అనూరాధ, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు గేదెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

# పాలన చేతకాని ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** సుపరిపాలన అందించడం చేతకాని ప్రభుత్వాన్ని గద్దె దింపే విధంగా ప్రజలందరూ ఆలోచన చేయాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో మంగళవారం రాత్రి బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ రాజధానిపేరుతో రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు అధికార పార్టీ కుయుక్తులు పన్నుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మన రాజధాని అమరావతేనన్నారు. మూడు రాజధానుల పేరుతో వైకాపా డ్రామాలు ఆడుతుందన్నారు. రాష్ట్రంలో పాలన అందించకపోవడంతో ఆ విషయాన్ని మరిచిపోయేందుకు రాష్ట్రంలో మూడు రాజధానుల పేరుతో ప్రజల దృష్టికి మరల్చేందుకు పనిచేస్తోందన్నారు. అమరావతి రైతులు వారి న్యాయమైన కోర్కెల పరిష్కారానికి పాదయాత్ర చేస్తుంటే వారికి కూడా అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం సరైన పద్ధతా..? అని ప్రశ్నించారు. ఇకనైనా ప్రజలు ఆలోచన చేయకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ప్రజా వ్యతిరేక పనులకు పూనుకొందన్నారు. విద్యావంతులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి చైతన్యం తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి బండ్లమూడి జ్యోతిబాబు, ఎంపిటిసిలు దానబోయిన సురేష్, నక్కల రమేష్, మాజీ సర్పంచి తోట శ్రీను, నాయకులు తాటి శంకర్, వెలగా పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేం ద్రకుమార్ నాయకులు, కార్యకర్తలు

# వరల్డ్ టాప్ సైంటిస్ట్‌లలో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ముగ్గురు అధ్యాపకులు వరల్డ్ టాప్ రెండు శాతం సైంటిస్ట్‌లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం మంగళవారం తెలిపింది. ఈ సందర్భంగా వీసి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ పీబీ కవి కిషోర్, డాక్టర్ అంబటి రంగారావు, మెకానికల్ డిపార్టుమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కె.వెంకటరావులు వరల్డ్ టాప్ రెండు శాతం సైంటిస్ట్‌లలో నిలిచారని తెలియజేసింది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు 1960-2021 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతో పాటు ఈ సర్వేలో మొత్తం 44అంశాలను పరిగణలోనికి తీసుకొని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసింది. అందులో భాగంగా రీసెర్చ్ వర్క్, రీసెర్చ్ పబ్లికేషన్స్, హెచ్ ఇండెక్స్, సైటేషన్స్, రీసెంట్ పబ్లికేషన్స్, ఇతరత్రా పబ్లికేషన్స్‌లో ఈ ముగ్గురు అధ్యాపకులు ప్రచురించిన పేపర్లన్నింటని కూడా పరిగణలోకి తీసుకొని వరల్డ్ టాప్ రెండుశాతం సైంటిస్ట్‌లలో గుర్తించాలని వెల్లడించింది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రొఫెసర్ పీ.బీ.కవి కిషోర్, డాక్టర్ అంబటి రంగారావు, ప్రొఫెసర్ కె.వెంకటరావులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



వరల్డ్ టాప్ సైంటిస్ట్‌లలో చోటు దక్కించుకొన్న అధ్యాకులు వీరే

# వైఎస్సార్ బీమా పథకం ఆర్థికసాయం అందజేత

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** వైఎస్సార్ బీమా పథకం పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని మాజీ కౌన్సిలర్ షేక్ నయీంబాషా అన్నారు. పట్టణంలోని 20వ వార్డుకు చెందిన దారా మేరీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె వైఎస్సార్ బీమా పథకం కింద నమోదై ఉండడంతో రూ.10వేలను మట్టి ఖర్చుల నిమిత్తం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నయీంబాషా మాట్లాడుతూ పేదల ప్రజల సంక్షేమానికి నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పనిచేస్తే, నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగిపోయిన షాదీఖానా పనులు చేపడతాం

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, వైకాపా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ గని చెప్పారు. పట్టణంలోని ఇటికంపాడు రోడ్డులో సంగంలో ఆగిపోయిన షాదీఖానా నిర్మాణాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఇటీవల ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆగిపోయిన షాదీఖానా గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు స్పందించిన సీఎం షాదీఖానాను పరిశీలించి అంచనాలను రూపొందించాలని ఆదేశించడంతో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ గని అంచనాలను తయారు చేసేందుకు వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము), కార్యదర్శి మస్తాన్, డైరెక్టర్ అబ్దుల్‌గఫార్,జాఫర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# రైతులు పండించిన పంటలను మాత్రమే ఇ క్రాఫ్ నమోదు చేయాలి

**బాపట్ల,ఆక్టోబర్18,ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు తప్పని సరిగా ఇ క్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ రైతులను సూచించారు.జిల్లాలోని చిన్నగంజాంమండలం గోనసపూడి,సంతరావూరు గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పంట ఇక్రాప్ నమోదు ను మంగళవారం పరిశిలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వ్యవసాయ అధికారులు నమోదు చేసిన ఇక్రాప్ విరాలను తనీఖీ చేశారు.రైతులు పండించే పంటలను మాత్రమే ఇక్రాప్ నమోదు చేయాలన్నారు.గత ఏడాది ఏ పంటను వేశారో రైతులను అడిగి తెలుసుకున్నారు.మిరప రైతులు ఎకరాకు 70వేల రూపాయలు ఖర్చు అవుతుందని కలెక్టర్‌కు వివరించారు.పరిస్థితులు బాగుంటే లాభాలు వస్తాయని కలెక్టర్‌కు రైతులు తెలిపారు.మిరప,శనగ,పత్తి పంటలకు ఖర్చు ఎంత దిగుబడి ఎంత వస్తుందని అదాయం ఎంత వస్తుందనే వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. సంతరావూరు వద్ద కొమ్మూరు కాలువ పై బ్రిడ్జి 1931 సంవత్సరంలో నిర్మించారని ఇప్పుడు శిధిలావస్థకు వచ్చిందనికొత్త బ్రిడ్జి నిర్మాణం చేయాలని రైతులు కలెక్టర్‌కు అర్జీలు అందించారు.ఈ విషయం పై జిల్లా కల్టెక్టర్ స్పందిస్తూ బ్రిడ్జి నిర్మించడానిక చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి సరోజిని,వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్‌సత్తార్,చీరాల వ్యవసాయ శాఖ జెడి ఉషారాణి,ఎంపిడివో విజయలక్ష్మి,తహాశీల్దార్ ప్రభాకర్,వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్,అ గ్రికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలీంగ్ కేంద్రాల సవరణ పక్రియ


**బాపట్ల,ఆక్టోబర్18,ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ నిబంధనలను అనుసరించి ఓటర్ల జాబితా సవరణ చేపడుతున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు.స్థానిక స్పందన సమావేశపు మందిరంలో మంగళవారం ఓటర్ల జాబితా సవరణలపై రాజకీయ పార్టీ నాయకులు,ఎన్నికల అధికారులతో సమవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఓటర్ల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాపట్ల జిల్లాలో 43 పోలింగ్ కేంద్రాలను సమీప ప్రాంతాలకు మార్చడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల సవరణ ప్రక్రియలను చేపడుతున్నామన్నారు. ప్రవేటు భవనాలలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను మాత్రమే ప్రభుత్వం భవనాల్లోకి మారు స్తున్నామన్నారు.ఇటివల నూతనంగా ఏర్పడిన బాపట్లజిల్లాలో 1.507 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 12,63,450 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 6,18436 మంది,మహిళా ఓటర్లు6,44.939 మంది ఉన్నారన్నారు.పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు సంఖ్య బాపట్ల జిల్లాలో అదికంగా ఉందన్నారు.ఓటర్ల జాబితాలో మృతుల పేర్లను తొలగించాలని ఆయన సూచించారు.ఓటర్ల జాబితా సరవణకోసం ఓటర్ల నుంచి అభ్యతరాలను స్వీకరిస్తామన్నారు. నవంబర్ 9వ తేదినుంచి డిసెబర్ 8వ తేది వరకు ఓటర్ల నుంచి అభ్యంతరాల పై అర్జీల స్వీకరణ ప్రక్రియ సాగుతుందన్నారు. 2023జనవరి3వ తేదిన తుదిజాబితా పరిశీలించి జనవరి 5,2023న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం ప్రకాశం,చిత్తూరు.నెల్లూరు నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేషన్ ఎన్నికలు జరుగనున్న నేపద్యంలో డిసెంబర 30వ తేదిన గ్రాడ్యుయేట్ ఓటర్ల తుది జాబితా విడుల చేస్తామన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పౌరులు ఓటు హాక్కుకోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.ఎన్నికల కమీషన్ నిబంధలన ప్రకారం ఎన్నికల అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు.సమావేశంలో ఆర్‌డివోలు జి.రవీందర్,పార్ధసారది, పి.సరోజిని,ప్రకాశంద్వామా పిడి శినారెడ్డి,ఎన్నికల అధికారులు,ఉప తహాశీల్దార్‌లు ,రాజకీయ పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

# దీర్ఘకాలికంగా పెండ్డింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం చేయాలి

**బాపట్ల,ఆక్టోబర్18,ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా పెండ్డింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం బాపట్ల, రేపల్లె రూరల్ సర్కిల్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెడ్డింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగేవంతం చేయాలని అదికారులను అదేశించారు.ప్రతి స్టేషన్ పరిదిల ఓ 2020వ సంవత్సరంకు ముందు నమోదై ఇంకా విచారణ కొనసాగుతున్న కేసుల ఫైల్స్‌ను స్వయంగా తనీఖీ చేసి కేసు దర్యాప్తు సాగిన విదానాన్ని క్షుణంగా పరిశీలించి ,కేసు దర్యాప్తు ముందుకు సాగడానికి దర్యాప్తు అధికారికి పలు సూచనలు అందించారు.దీర్ఘకాలంగా పెండ్డింగ్‌లో ఉన ్న కేసుల విచారణ వేగవంతం చెయ్యాలని అధికారులకు తెలియజేసారు.నవంబర్ 12వ తేదిన జరుగనున్న జాతీఈయ మెగా లోక్ అధాలత్ పై జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.జాతీయ మెగాలోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్,సివిల్,రోడ్డు ప్రమాదాలు కుటుంబ తగాదాలకుసంబందించిన కేసులో ఇరు పక్షాల సమ్మతితో కేసులను రాజీ చేయాలన్నారు.కక్షిదారులు మెగాలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.బీట్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు.రాత్రిసమయాల్లో గస్తీ నిర్వహించే పోలీసు అదికారుల వాహానాలకు సైరన్ తప్పని సరిగా ఉండాలన్నారు.ప్రతి పోలీసు స్టేషన్ పిరదిలో,ముఖ్యమైన ప్రదేశాల్లో రహదారులపై తప్పని సరిగా సీసీ కేమేరాలు ఏర్పాటుచేయాలన్నారు.వీటివలన నేరం జరిగినా నేరస్తుడిని త్వరతగతిన పట్టుకోవచ్చునన్నారు.చీటింగ్ కేసులు,అన్‌లైన్ మోసాలు,సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.దీపావళి పండుగదగ్గరలో ఉంది కనుక ప్రమాదాల నివారణకు జిల్లాలో ఎక్కడెక్కడ బాణాసంచార తయారీ కేంద్రాలు ఉన్నాయోఎక్కడెక్కడ బాణాసంచార నిల్వలు చేస్తున్నారో వారందరికి తప్పనిసరిగా అనుమతులు ఉండాలని వాటిని తనీఖీ చేసి నివేధిక ఇవ్వాలని అధికారులను అదేశించారు. నాటుసారా,అక్రమ మద్యం, పిడిఎస రైస్ అక్రమ రవాణా,గుట్కా,గంజాయి, వంటి నిషేదిత ఉత్పత్తులైన పేకాట,కొడిపందాలు,వంటి ఇతర అసాంఘీక కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. ఈనేర సమీక్షా కార్యక్రమంలో బాపట్ల సబ్‌డివిజన్ పోలీసు అధికారి ఎ శ్రీనివాసరావు,బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.వేణుగోపాల్‌రెడ్డి,రేపల్లె రూరల్ ఇన్స్‌పెక్టర్ ఏ శివశంకర్,సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ ఎం.మురళీకృష్ణ,బాపట్లరేపల్లే రూరల్ సర్కిల్ పరిదిలోని పోలీసు స్టేషన్‌ల ఎస్‌హెచ్ఓలుతదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలంటే సమిష్టిగా పనిచేయాలి

**కొల్లిపర,అక్టోబరు 18 ప్రభాతవార్త:** అధికారులు..సచివాలయ సిబ్బంది కలసి సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రభుత్వ పథకాలు పేదల దరిచేరుతాయని ఎంపిడిఓ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయంలో సమస్యలు రాకుండా చూచుకుంటూ ప్రతిదఖాస్తును పరిశీలించాలన్నారు.డీఎల్‌పిఓ పద్మావతి మాట్లాడుతూ ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను రూపకల్పన చేసిందన్నారు.సమావేశంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పంచాయతీరాజ్ ఏఈ రవిశంకర్,పరిపాలనా అధికారి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**కొల్లిపర,అక్టోబరు 18 ప్రభాతవార్త:** సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎల్‌పిఓ పద్మావతి పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు.రికార్డులు పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పంచాయతీ కార్యదర్శులు భార్గవ్,మాధురి,ఉషా తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎల్‌పీఓ పద్మావతి

# అధికారుల నిర్లక్ష్యంతో కౌలు రైతు నరసింహారావుకు రూ.7,681 కరెంటు బిల్లు

**కొల్లిపర,అక్టోబరు 18 ప్రభాతవార్త:** అతనో కౌలు రైతు...నిత్యం కష్టపడి ఏదో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు..అతనే వల్లభాపురం గ్రామం ఎస్సీకాలనీకి చెందిన మోటుపల్లి నరసింహారావు..అయితే విషయం ఏమిటంటే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నరసింహారావుకు ఒక్కనెలలోనే విద్యుత్ బిల్లు రూ.7,681 వచ్చింది.దీంతో అతను బిల్లు చూసి ఒక్కసారే అవాక్కయ్యాడు..ఇంత బిల్లు నాకు రావటం ఏమిటి..ఏలా కట్టాలని లబోదిబో మంటున్నాడు..ఎస్సీ సామాజిక వర్గానికి 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ విధానం అవకాశం ఉండటంతో అధి దాటకుండా ప్రతి నెలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు నరసింహారావు..అయితే గత నెలలో విద్యుత్ బిల్లు జీరో చూపించి ఈ నెలలో రూ.7,681 బిల్లు రావటంతో అధికారులను ఆశ్రయించి నరసింహారావు తన మొర విన్నవించుకున్నాడు..విద్యుత్ అధికారులు మాత్రం బిల్లు చెల్లించాల్సిందేనని అంటున్నారని..అధికారుల నిర్లక్షానికి తాను బలికావస్తుందని నరసింహారావు ఆవేదన వ్యక్తం చేసాడు.కౌలురైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మంగళవారం వల్లభాపురం రావటంతో ఈ విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చాడు నరసింహారావు..దీనిపై శివసాంబిరెడ్డి విద్యుత్ అధికారులను ప్రశ్నించగా వారు విద్యుత్ బిల్లు పరిశీలించనున్నట్లు తెలిపారు.

# ఈ ఫిష్ 2022 సర్వేపై అభ్యంతరాలుంటే 23లోగా చెప్పాలి

**నిజాంపట్నం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఈ ఫిష్ సర్వే-2022పై అభ్యంతరాలుంటే ఈనెల 23వ తేదీలోగా తెలియజేయాలని మత్స్యశాఖ ఎఫ్‌డిఓ సాయిసందీప్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఆక్వా సాగు చేస్తున్న రైతుల ఆక్వా సాగు విద్యుత్, డీజిల్ కనెక్షన్‌ల గురించి సర్వే చేశారన్నారు. సర్వే పూర్తయినందున సర్వేనివేదక, రైతుల వివరాలను రైతు భరోసా కేంద్రాల వద్ద, సచివాలయ నోటీస్ బోర్డులలో ప్రకటించామన్నారు. ఈనెల 23వ తేదీ సాయంత్రం 4.30 గంటలలోపు జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా సమర్పించాలన్నారు.

# స్వమిత్వ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలి

**పొన్నూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త:** పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి స్వమిత్వ ప్రోగ్రామ్‌ను నూరుశాతం విజయవంతం చేయాలని జిల్లా పంచాయితీ అధికారి ఆర్.కేశవరెడ్డి ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పొన్నూరు, చేబ్రోలు, కాకుమాను మండలాల పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల్లో గ్రామకంఠంలోని ఇళ్ళ స్థలాలు, గృహాలు, ఖాళీ స్థలాలు సర్వే చేయాలన్నారు. సర్వే చేసినవాటిని డిజిటిలైజేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. నోడల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు సూచించిన విధంగా స్వమిత్వ ప్రోగ్రామ్‌ను అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంపై పూర్తి అవగాహనతోనే ముందకు వెళ్ళేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ఇంటి పన్నులు కూడా సకాలంలో నూరుశాతం వసూలు చేసే విధంగా పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది శ్రద్ధ పెట్టాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు, పంచాయితీలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్నమైన కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. సీఎం తీసుకొన్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. సచివాలయ సిబ్బంది, పంచాయితీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని పద్మలీల కోరారు. కార్యక్రమంలో డియల్‌పీఓ కె.శ్రీనివాసనాయుడు, ఎంపిడిఓ బిఎం శేషమాంబ, పొన్నూరు, చేబ్రోలు, కాకుమాను ఈఓపిఆర్డీలు పూషడపు శివ సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, పిసపాటి నాగానంత్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న స్వమిత్వ నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పక్కన జిల్లా పంచాయితీ అధికారి కేశవరెడ్డి తదితరులు

# మండలస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

**కర్లపాలెం,,ఆక్టోబర్18,ప్రభాతవార్త:** మండలస్దాయి స్కూల్ గేమ్స్ లో బాగంగా క్రీడాపోటీలు మంగళవారం పేర్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభమయ్యాయి,ఈ స్కూల గేమ్స్ ప్రారంబోత్సవానికి మండల విద్యాశాఖాధికారి మనోరంజని పాల్గొని ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎఈవో మనోరంజని మాట్లాడుతూ క్రీడా అంశాలు అండర్ 14 మరియు అండర్ 17 విభాగాల్లో కబ్డడి,ఖోఖో,త్రోబాల్ క్రీడల్లో మండలస్థాయి ఎంపిక జేయడంజరుగుతుందన్నారు.ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరుగనున్ననియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు పి.పుష్పనందరెడ్డి, మండల కోఆర్డినేటర్ తిరుపతిరావు,కర్లపాలెంపిడి సుబ్బారెడ్డి,గణపవరం పిడికోటేశ్వరమ్మ,ఎమ్ విరాజుపాలెం శ్రీనివాసరెడ్డి,గోపి,జగదీష్, శివరెడ్డి,సాయి,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**అచ్చంపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం మాదిపాడు సచివాలయ పరిధిలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అమలవుతున్న



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

తీరు తెలుసుకున్నారు. వాలంటీర్ల సేవలు సరిగా అందుతున్నాయా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అంటూ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ కులం, మతం, పార్టీలు చూడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని అధికారులకు సూచించారు. ఇంకా ఏవైనా సమస్యలున్నాయా అంటూ స్వయంగా స్థానికులనే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. మాదిపాడు సచివాలయ పరిధిలో రూ.12 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పేదల పెన్నిధిగా నిలుస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై అన్ని వర్గాల ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అయ్యింది.

**రేపు మాదిపాడులో మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం...**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండలం మాదిపాడులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మూడో రోజు పర్యటించనున్నారు. రేపు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు, వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

# ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన పొలాలను పరిశీలన

**పెదకూరపాడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** పెదకూరపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న శేషారావు పొలాన్ని ఫ్రాన్స్ దేశం నుంచి వచ్చిన రేణుక ఛార్జ్, పల్నాడు జిల్లా డిపిఎం అమలకుమారి, రైతు సాధికార సంస్థ కార్యాలయం నుంచి వచ్చిన శ్రీకర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటల సాగు చేస్తూ అంతర పంటలు వేసుకున్న రైతులు క్లిష్ట పరిస్థితుల్లో కూడా మంచిది సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పొలాలు కళకళలాడుతున్నాయి. ఎక్కడైతే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న



రైతులు ఉన్నారో వారి పొలాలు చూడటం ద్వారా చుట్టు పక్కల ఉన్నటువంటి రైతులు కూడా ఈ విధానానికి రావాలని కోరారు. గత సంవత్సరం మిరప పంటలో ప్రకృతి వ్యవసాయం చేసిన శేషారావు క్వింటా రూ.30 వేలకు అమ్మడం జరిగిందని, ఎకరాకు 10 నుంచి 15 గంటల వరకు దిగుబడి వచ్చిందన్నారు. తన నాలుగు ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో మిరపలో ఏ రైతు సాధించని విధంగా మంచిది సాధించినట్లు తెలియజేశారు. అనంతరం రాయపూడి ఏసు పాదం అనే రైతు మిద్దెతోటను పరిశీలించారు. ప్రతి కుటుంబం మిద్దె తోటలో వేసుకోవడం ద్వారా తమ కుటుంబానికి సంబంధించిన, అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు తామే పండించుకొని ఆరోగ్యంగా, ఆనందంగా ఉండవచ్చన్నారు. అనంతరం అత్తలూరు ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ సందర్శించడం జరిగింది. అక్కడ గోశాలలో పశువులు వాటి ద్వారా వస్తున్నటువంటి ఆవు పేడ, ఆవు మూత్రం ఉపయోగించి ఏ విధంగా ఘనజీవామృతం జీవామృతం పంచగవ్య తయారు చేసే విధానాలను పరిశీలించారు. అనంతరం వారు పండిస్తున్న పంటలను పరిశీలించారు. ముఖ్యంగా వారు పండించిన పంటలు ప్రకృతి వ్యవసాయ అవుట్ లైట్స్ ద్వారా అధిక ధరలకు విక్రయించడం అభినందనీయమన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించినటువంటి పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను బడి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో అందిస్తున్న సురేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యంపై అవగాహన సదస్సు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** బొగ్గారపు బ్రహ్మానందం ఛైర్మన్‌గా నిర్వహిస్తున్న విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యంపై అవగాహన సదస్సు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమం జరిగింది. వివరాలను మంగళవారం ఆయన కార్యాలయంలో తెలియజేశారు. బనగానపల్లి మండలం జిల్లెళ్ళ గ్రామంలో జేఎస్ఎస్ బ్రహ్మానందచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పర్యావరణానికి పచ్చదనం, ఆరోగ్యానికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. వీటిలో ఏది లోపించినా మానవ మనుగడ కష్టమన్నారు. ఈ రెండింటికి ప్రతి ఒక్కరూ ప్రాధన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు స్వర్ణలత, ఎస్.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పల్నాడు జిల్లా అభివృద్ధికి కృషి

- డిఆర్‌సి సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

పల్నాడు జిల్లా అభివృద్ధికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రెండవ జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. 90 రోజుల ప్రోగ్రాం ఎన్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్, నాడు - నేడు, జలజీవన్‌మిషన్, అమృత



: డిఆర్‌సి సమావేశంలో పాల్గొన్న ఇన్‌ఛార్జి మంత్రి, మంత్రులు, జిల్లా అధికారులు

సరోవర్, ఇరిగేషన్, వ్యవసాయశాఖలపై అంశాల వారీగా చర్చించారు. అనంతరం వివరాలను ఇన్‌ఛార్జి మంత్రి నాగేశ్వరరావుతో పాటు మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు తెలియజేశారు. పూర్తి నివేదికలతో అధికారులు హాజరు కావడాన్ని వారు అభినందించారు. నియోజకవర్గాల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. ధాన్యం సేకరణలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డిలు సమర్థవంతంగా జిల్లాలో అమలు చేస్తున్నారని కొనియాడారు. సమస్యలు, పథకాల అమలు గురించి ఎప్పటికప్పుడు కమిటీలతో ముందుకు వెళ్ళాలన్నారు. దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అంబటి రాంబాబు, విడుదల రజనీ, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, కె.ఎస్.లక్ష్మణరావు, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ హెనీక్రిష్టియానా తదితరులు పాల్గొన్నారు. తొలుత వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్‌డిఏ, జిల్లా విద్యాశాఖ, డ్వామా తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు.

# రాజకీయాలు సినిమా కాదని పవన్‌కళ్యాణ్ గుర్తించాలి

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** రాజకీయాలు సినిమా కాదని, ప్రజల వద్దకు వచ్చి వైఎస్సార్‌సీపీ మంత్రులను, ఎమ్మెల్యేలను బూతులు తిడితే జనం ఓట్లు వేయరని పవన్‌కళ్యాణ్ కు ఎమ్మెల్యే గోపిరెడ్డి హితవుపలికారు. మంగళవారం పవన్‌కళ్యాణ్ అధికారపార్టీ నాయకులను అసభ్యపదజాలంతో ధూషించడాన్ని ఖండించారు. చంద్రబాబు ఆడే రాజకీయ చదరంగంలో పవన్ ఒక పావుగా మారారన్నారు. రెండు గంటల్లో సినిమాలో లాగా డైలాగులు చేస్తే రాజకీయంలో కుదరదన్నారు. విశాఖ గర్జనను విఫలం చేసేందుకు చంద్రబాబు పవన్‌కళ్యాణ్‌కు అక్కడకు పంపి మంత్రులపై దాడులు చేయించి కొత్త నాటకానికి తెర తీశారన్నారు. రాజకీయాలలో కుందాతనం కావాలన్నారు. నోటికి వచ్చినట్లు బూతులు తిడితే ఊరుకోరన్నారు. హుందాగా రాజకీయం చేయాలన్నారు. చంద్రబాబును నమ్మి పవన్‌కళ్యాణ్ మరోసారి పెద్ద తప్పు చేస్తున్నారని, పిల్లను ఇచ్చిన మామను వెన్నుపోటు పొడిచిన



విషయం మర్చిపోయి ఆయన దగ్గరకే పవన్ వెళ్ళడం దేనికి సంకేతమన్నారు. చంద్రబాబుకు మద్దతు ఇవ్వకుండా 2024లో పవన్‌కళ్యాణ్ పోటీ చేస్తారా అని ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రశ్నించారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. పల్నాడు జిల్లా పర్యటనకు రానున్న చంద్రబాబుకు జొన్నలగడ్డ తిరుమల ఇంజనీరింగ్ కళాశాల వద్ద నుండి వందల మందితో ఘన స్వాగతం పలుకుతామన్నారు. జొన్నలగడ్డ, ఎస్ఆర్‌కెటి కాలనీ, మల్లమ్మసెంటర్, పల్నాడురోడ్డు మీదుగా ఆయన గురజాలకు వెళ్తారని తెలిపారు.



అక్కడ పాడైపోయిన పంట పొలాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. అదే విధంగా యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామంలో పంట పొలాలను పరిశీలించి అక్కడ సభలో మాట్లాడతారని తెలిపారు. పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వేములపల్లి వెంకటనరసయ్య, కొట్టా కిరణ్, కుమ్మెత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**వినుకొండ, అక్టోబర్18, ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కారానికే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 1వ వార్డు సచివాలయ పరిధిలో నాల్గవ రోజు ఎమ్మెల్యే బొల్లా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి



ప్రభుత్వ ం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నవరత్నాలుతో ప్రతి కుటుంబానికి వైకాపా అండగా నిలిచిందని చెప్పారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందకుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ

**వినుకొండ, అక్టోబర్18, ప్రభాతవార్త:** స్థానిక ఎన్నార్టీ రోడ్డులోని నిర్మల బాలికోన్నత పాఠశాల నందు విద్యార్థినులకు దాతల సహకారంతో ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. పీటిడి వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి ఇనగంటి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో దాతలు బొల్లా వెంకటకోటయ్య, పఠాన్ సుభాని, గద్దం శ్రీనివాసరావు, డిపో మేనేజర్ బాణావత్ కోటేశ్వరనాయక్, డిపో స్టాఫ్ పి.వి.యస్.ఆర్. మూర్తి, అసోసియేషన్ సభ్యులు సురా రామిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతులపై వైకాపా దాడి దుర్మార్గం

.పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ

**వినుకొండ, అక్టోబర్18, ప్రభాతవార్త:** శాంతియుతంగా ప్రజాస్వామ్యపద్ధతిలో పాదయాత్ర చేస్తున్న అమరావతి రైతులపై వైకాపా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు మండిపడ్డారు. మంగళవారం విలేకరులతో జీ.వీ మాట్లాడుతూ రాజధాని కోసం భూములు ఇచ్చి త్యాగాలు చేసిన రైతులపై పెట్రోల్ సీసాలు, బీరు సీసాలు,కర్రలతో వైకాపా దాడులు చేయించడం సిగ్గుచేటన్నారు. రాజమహేంద్రవరంలో రైతులపై దాడులకు పాల్పడిన వైకాపా ఎంపి మార్గాని భరత్ అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై దాడులు చేస్తుంటే



పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులతో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. న్యాయస్థానం అనుమతితో రైతులు పాదయాత్ర చేస్తుంటే వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి పోలీసులకు లేదా అని ప్రశ్నించారు.

# నాడు-నేడు పనులు పరిశీలన

**నూజెండ్ల, అక్టోబర్18, ప్రభాతవార్త:** మండలంలోని పుచ్చనూతల గ్రామ పంచాయితీ పరిధిలో రవ్వారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపిడివో జిలానీబాషా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాడు-నేడు కార్యక్రమం ద్వారా చేపడుతున్న పనులు వివరాలు అడిగి



తెలుసుకున్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి మౌళిక వసతుల కల్పనకు ఎంతగానో కృషి చేస్తుందని ఎంపిడివో తెలిపారు. ఆయన వెంట ఎంఈవో సాంబశివరావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైఎస్సార్ భీమా కింద రూ. 10వేలు అందజేత

**నూజెండ్ల, అక్టోబర్18, ప్రభాతవార్త:** మండలంలోని పుచ్చనూతల పంచాయితీ పరిధిలోని రవ్వారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఓబులాపురం శివయ్య కుటుంబానికి వైఎస్సార్ భీమా పథకం కింద మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో) జిలానీబాషా మంగళవారం అందజేశారు. సహజ



మృతికి వైఎస్సార్ భీమా కింద రూ. 1లక్ష ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందని ఎంపిడివో చెప్పారు. మిగిలిన భీమా మొత్తంను త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సాంబశివరావు, సర్పంచ్ శ్రావణి నాగరాజు, పంచాయితీ కార్యదర్శి మహేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌సి, పిహెచ్‌సిల తనిఖీ

**పెదకూరపాడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, మండల పరిధిలోని 75 తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్‌పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు డిఈ విజయ్‌కుమార్ టీం, మెడికల్ సిబ్బంది హాజరును ఫార్మసి, ఆపరేషన్ థియేటర్‌ను, ఓపి ని, హాస్పటల్ రూములను, మరుగుదొడ్లను పరిశీలించారు. అలాగే మందు బిళ్ళలు ఎక్స్‌పైర్ డేట్ ను పరిశీలించారు. కొన్ని మందులను పరీక్ష



నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ తప్పనిసరిగా వాడాని, సమయపాలన పాటించాలని, రోగులతో ప్రేమగా ఆప్యాయత కలిగి ప్రాక్టీస్ చేయాలని, ఓపిని పెంచే విధంగా పని చేయాలని, పరికర సామాగ్రిని చక్కగా వినియోగించుకోవాలని, మందులను రోగులకు ఇచ్చేటప్పుడు ఎక్స్‌పైర్ డేట్ తప్పనిసరిగా పరిశీలించి ఇవ్వాలన్నారు. రక్త పరీక్షల వివరాలను బోర్డుపై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఈ శివ నారాయణ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి వర్మ, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలు ఎక్కడ ఉంటే మొబైల్ అన్న క్యాంటీన్ అక్కడ ఉంటుంది

**సత్తెనపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** నిరుపేదలు ఎక్కడ ఉంటే మొబైల్ అన్న క్యాంటీన్ అక్కడ ఉంటుందని టిడిపి యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కోడెల శివరామ్ నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు గ్రామ ఎస్.టి.కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ ఆశయసాధన కోసం నారా




చంద్రబాబునాయుడు సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని శివరామ్ అన్నారు. నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలో వారి దగ్గరకే వచ్చి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివరామ్ సేవలు అద్భుతమని పేదలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**పెదకూరపాడు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి మంత్రి అంబటి రాంబాబు, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ లు పరిశీలించారు. అమరావతి మండలంలోని నరుకుళ్ళపాడు, ఎండ్రాయితో పాటు పెదకూరపాడు మండలంలోని పరస, కంభంపాడు ప్రాంతాల్లో పంటలను పరిశీలించారు. రైతులకు వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని మంత్రి అంబటి, ఎమ్మెల్యే శంకరరావు, కలెక్టర్ శివశంకర్ దృష్టికి తీసుకువచ్చారు. మేడ వాగు వల్ల జరుగుతున్న నష్టాన్ని వివరించారు. వారి ఇబ్బందులను విన్న మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే శంకరరావులు వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం : మంత్రి అంబటి రాంబాబు**

రాష్ట్రంలో అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లాలో ప్రతి చోటా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే పనిలో ఉన్నారన్నారు. గతేడాది అక్టోబర్‌లో 11.77 శాతం అధికంగా వర్షపాతం నమోదైతే ఈ ఏడాది 19.72 శాతం అధిక వర్షపాతం నమోదైందని చెప్పారు. అధిక వర్షాలతో పత్తి, మిరపతో పాటు ఉద్యాన పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. త్వరలోనే పంట నష్టాన్ని అంచనా వేసి ప్రతి ఒక్క రైతును ఆదుకునే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తారని చెప్పారు. పెదకూరపాడు నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని చెప్పారు.



వంటలను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, జేసి శ్యామ్‌ప్రసాద్

**మేడవాగు సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తాం : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

పెదకూరపాడు నియోజకవర్గంలో అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. ప్రతి మండలంలో వ్యవసాయశాఖ, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో మేడవాగు వల్ల రైతులకు అధిక వర్షం కురిసినప్పుడు పంట నష్టం జరుగుతోందన్నారు. మేడవాగును బాగు చేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. మంత్రి అంబటి రాంబాబు జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ద్వారా మేడవాగు ఇబ్బందులను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. రైతులు ఈ క్రాప్ బుకింగ్‌తో పాటు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. హార్టీ కల్చర్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు వీలైనంత త్వరగా పంట నష్టాన్ని అంచనా వేసి త్వరితగతిన రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని ఆదేశించినట్టు చెప్పారు. ఎకరానికి రూ.40 వేల నుంచి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టారని, ఈ వర్షంతో అదంతా నష్టపోయినట్టేనని చెప్పారు. మళ్ళీ పంటలు వేసినా చేతికందే పరిస్థితి లేదన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేందుకు తాను కృషి చేస్తానన్నారు. నష్ట తీవ్రతను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పార్టీలకు అతీతంగా రైతులందరికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## బాధిత రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పంట పొలాలను నియోజకవర్గంలో పరిశీలించి ఆయన మాట్లాడారు. పత్తి, మిర్చి పంట పొలాలు వర్షానికి దెబ్బతిన్నాయన్నారు. మిర్చి ఎకరాకు రూ.లక్ష,, పత్తి ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతులు వ్యవసాయం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ అధికారులు తక్షణమే పంట పొలాలను పరిశీలించి పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం సరఫరా చేయలేదన్నారు. అదే విధంగా భూ సర్వే తూతూమంత్రంగా జరిగిందని, పంట పొలాలను ఈక్రాప్‌లో నమోదు చేయలేదన్నారు. అకాల వర్షంతో రైతులు అప్పుల ఊబిలోకి వెళ్ళారని, వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐసి ఆధ్వర్యంలో సదస్సు

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐసి ఆధ్వర్యంలో ఎంటర్ పెన్యూషిప్ ఇన్నోవేషన్ యాప్ కెరీర్ ఆపర్చ్యూనిటీ పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆర్.శివరామప్రసాద్ పాల్గొని మాట్లాడారు. పారిశ్రామికరణ వివిధ కాలాలలో ఏ విధంగా జరిగిందో వివరించారు. 13వ శతాబ్దం నుండి పారిశ్రామిక రంగంలో ఎటువంటి మార్పులు వచ్చాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.సాంబశివరావు, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రజలు వైకాపా వైపే ఉన్నారు

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** ప్రజలు సిఎం జగన్ వైపే ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. స్థానిక 31వ వార్డులో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్నటువంటి వివిధ సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ పాలనకు సంపూర్ణ మద్దతు, సంతృప్తిని ప్రజలు వ్యక్తం చేస్తున్నారన్నారు. అమరావతి రాష్ట్ర రాజధానిపై తెలుగుదేశం పార్టీకి మద్దతుగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతున్న మాటలకు, గతంలో రాయలసీమకు, ఉత్తరాంధ్రకు వెళ్ళి అక్కడి ప్రజలకు రాజధాని కావాలని మాట్లాడిన మాటలకు పొంతన లేదన్నారు. తన రాజకీయ స్వార్థం కోసం రోజుకో మాట ఏ విధంగా మాట్లాడతారని ప్రశ్నించారు. అమరావతి శాసన రాధానిగా రాయలసీమ న్యాయ రాజధానిగా, వైజాగ్ పాలన రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. అదే విధంగా 31వ వార్డులో 300 మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. రెండవ విడతలో మరో 30 మందికి ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కారుమంచి మీరావలితో పాటు అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

## నమ్మించి మోసం చేశాడని వాలంటీర్‌పై బాధిత యువతి ఫిర్యాదు

**నరసరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలోని బాబాపేట సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ జిలానీ అనే వ్యక్తి తనను నమ్మించి మోసం చేశాడని బాధిత యువతి ఒకరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. వివరాలను ఎస్పీ కార్యాలయంలో యువతి తెలియజేశారు. వార్డులో విధులు నిర్వహించే క్రమంలో ప్రభుత్వ పథకాలను అందిస్తానని తనను లోబర్చుకున్నట్లు ఆమె తెలిపారు. తనతో సన్నిహితంగా ఉన్న సమయంలో తీసిన ఫోటోలను భర్తకు చూపించడంతో తనను ఇంటి నుండి వారు వెళ్ళగొట్టడం జరిగిందన్నారు. తనను పెళ్ళి చేసుకోవాలని కోరగా తన తల్లి చెప్తే చేసుకుంటానని నమ్మించి కనిపించకుండా పోయాడని ఆమె తెలియజేశారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధిత మహిళ వాపోయింది.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**రొంపిచర్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** మండలంలో బుధవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రూరల్ డిప్యూటీ డిఇఇ బి.వెంకటేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. స్థానిక 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నందు అన్నవరం, వడ్లమూడివారిపాలెం పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరాకు సంబంధించి పాత ఎల్‌విలను తీసి కొత్త ఎల్‌విలను అమర్చడం జరుగుతుందన్నారు. దీని వలన రొంపిచర్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న రొంపిచర్ల, రామిరెడ్డిపాలెం, వడ్లమూడివారిపాలెం, అన్నవరం, తుంగపాడు, మునమాక, విప్పర్లపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని డి.ఇ.వెంకటేశ్వరరెడ్డి కోరారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

**నకరికల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పల్నాడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య మంగళవారం విజ్ఞప్తి చేశారు. వర్షాల వలన పల్నాడు జిల్లాలో పంట పొలాలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి వంటి వాణిజ్య పంటలకు అధికంగా నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్పిన మాటలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయన్నారు. రైతు భరోసా కేంద్రాలలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు రైతులకు అందించే పరిస్థితి లేదన్నారు. అదే విధంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ఈక్రాప్ వంటి నిబంధనలు పెట్టడంతో ఎటువంటి సహాయం నష్టపోయిన రైతులకు అందడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనల వలన రైతులు మరింత అప్పుల ఊబిలో పడే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ధైర్యం చెప్పేందుకు, వారికి భరోసా ఇచ్చేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పల్నాడుకు వస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అనేక గ్రామాలలో దెబ్బతిన్న పంట పొలాలను చంద్రబాబు స్వయంగా పరిశీలిస్తారని తెలిపారు. రైతులతో మాట్లాడతారని పేర్కొన్నారు. ఆయన పర్యటనతో పాటు బహిరంగ సభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, రైతులకు విజ్ఞప్తి చేశారు.

## పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు18, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నాగబైరు సుబ్బాయమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిర్చి పంటకు రూ70వేలు, ప్రత్తిపంటకు రూ 50వేలు ఎకరాకు నష్టపరిహారం అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన మిగిలిన పంటలకు కూడా అంచనాలు తయారుచేసి నష్టపరిహారం అందచేయాలని వారు కోరారు. ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎటువంటి తారతమ్యాలు లేకుండా అంచనాలు తయారుచేసి నష్టపరిహారాన్ని అందేటట్లు చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు, సిపిఐ నాయకులు పేలూరి రమారావు, నాయుడు శివ, ఆరాధ్యుల రామకృష్ణ, గాత్రం నాగయ్య, గాత్రం స్టాలిన్, బొంతా భగత్‌సింగ్ పాల్గొన్నారు.

## ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకే మూడు రాజధానులు

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**వెల్దుర్తిః** ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల ప్రస్తావన తీసుకొచ్చిందని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో నిర్వహించిన మండలస్థాయి పార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. పన్నుల విసూళ్ల రూపేణా రాష్ట్రంలో సామాన్యుడు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. అధికార పార్టీ నేతలకు దోచుకోవడమే పనిగా మారిందన్నారు. ప్రజల కోట్లాది రూపాయలను కాజేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పదేళ్లపాటు తాకట్టులోకి నెట్టారని ఆరోపించారు. పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అవినీతిని ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఏదోక కారణం సాకుగా చూపి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు కూడా అందకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి సర్వేలు ప్రతికూలంగా ఉండడంతో గడపగడపకు మన ప్రభుత్వంకు తెరలేపారన్నారు. తీవ్ర వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఓటరు జాబితాలో పార్టీ నేతలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటు కార్డు సంబంధిత వివరాలను అధికారులకు మినహా ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఈ విషయాన్ని పార్టీ సానుభూతిపరులందరికీ తెలియజేయాలన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఈసారి టీడీపీ జెండా ఎగురవేయాలని నేతల హర్ష ద్వానాల మధ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కుర్రి శివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, పుల్లారావు, మున్నా రాంబాబు, నేరేటి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.




## గణపవరం గ్రామంలో హర్ దిన్ హర్ ఘర్ ఆయుర్వేద

**రాజుపాలెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**
మండలంలోని గణపవరం గ్రామంలో మంగళవారం హర్ దిన్ హర్ ఘర్ ఆయుర్వేద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయుర్వేద ప్రాముఖ్యతను వివరించి, ఆయుర్వేద మందులను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్ యక్రమంలో ఆయుష్ డాక్టర్ కాంచన, ఏఎన్ఎం ధనలక్ష్మి, హెచ్ఎం సిద్ధయ్య, విద్యా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు సమావేశంలో పాల్గొన్న మంత్రి రజనీ

**చిలకలూరిపేట, అక్టోబరు18, ప్రభాతవార్త:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో మంగళవారం జరిగిన కమిటీ సాధారణ సమావేశంలో ముఖ్య అతిధిగా రా ష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా మంత్రిని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాథం, వైస్ ఛైర్మన్ కూనల వెంకట సుబ్రహ్మణ్యం, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో యార్డ్ డైరక్టర్లు కట్టా నాగేశ్వరరావు, గుంజి శ్రీనివాసరావు, యలగాల ఉమా సుందరి, కె అనూష, షేక్ జైనాబి, పఠాన్ గౌసియాబి, యన్ తిరుమలదేవి, రాచపూడి వెంకటరత్నం, సాతులూరి ప్రసన్న, షేక్ ఖయ్యూం, అయినవోలు శ్రీరామమూర్తి, తోట గీతారాణి, గుండ్లకుంట కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో 20వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

**చిలకలూరిపేట, అక్టోబరు18, ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వార్డు పరిధిలోని మహిళలు, యువకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వార్డు కౌన్సిలర్ అయిన



మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానితో కలసి వార్డు పరిధిలోని వీధులలో ఇంటింటికి తిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా నవరత్నాలలో ఏ ఇంటికి ఎంత లబ్ది చేకూరింది అనే వివరాలతో కూడిన బుక్‌లెట్స్‌ను ఇంటి యజమానులకు అందచేశారు. సంక్షేమ పథకాలతో పాటు, బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాలుగా, ఆర్థికంగా ఆదుకుంటున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


## వర్షాలకు కాలనీలు జలమయం

### : తెదేపా కౌన్సిలర్ల ఆరోపణ

**చిలకలూరిపేట, అక్టోబరు18, ప్రభాతవార్త:** పట్టణంలో పలు వార్డులలో, ముఖ్యంగా కాలనీలలో కాలువలలో పూడిక తీయకపోవటం, కొన్నిచోట్ల కాలువలు ఎర్పాటు చేయకపోవటం వలన ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కాలనీలన్ని జలమయం అయ్యాయని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు విమర్శించారు. మంగళవారం 10వ వార్డులో వారు పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అసలు డెంగూ య కేసులు లేవని చెప్పిన ఆరోగ్యశాఖ మంత్రి ఈ నియోజకవర్గంలో విచ్చలవిడిగా ప్రబలిపోతున్న డెంగ్యూ, మలేరియా జ్వరాలపై సమాధానం చెప్పాలని కోరారు. ఇళ్ల మధ్య ఉన్నపిచ్చి మొక్క లను తొలగిస్తున్నామంటూ జంగిల్ క్లియరెన్ స పేరుతో మున్సిపాలిటి నుంచి డబ్బులు డ్రా చేస్తున్నారు కాని పనులు సక్రమంగా చేయటంలేదని ఆరోపించారు. కాలువల లో పూడిక తీయకపోవటం వలన వర్షాలకు కాలనీలలోని ఇళ్లలోకి కూడా వర్షపు నీరు రావటంతో కాలని ప్రజలు అనేక ఇబ్బందులకు గురిఅయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. 10 వార్డులో సుజల స్రవంతి వాటర్ ప్లాంటు నిర్మాణం చేశామని అధికారులు చెప్పారు. అక్కడకు వెళ్లి చూస్తే భావి తప్ప అక్కడ ఏమి లేదన్నారు. సిఆర్ క్లబ్ ప్రక్కన రూ5లక్షలతో సిసి రోడ్ అరకొరగా నిర్మించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ విద్యార్థులు పరిశోధనా పత్రాల సమర్పణ

**గుంటూరు విద్య, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మా డి విద్యార్థులు ఊటీలోని జెఎస్ఎస్ యూనివరి స్టీ ఈనెల 14,15తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ ఫార్మా కాన ఫరెన్స్ "ఫార్మానెస్ట్'3.ఈ" పాల్గొని తమ పరిశోధనా పత్రాలు సమర్పించినట్లు కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు తెలియజేశారు. సమావేశంలో 43మంది ఫార్మాడి విద్యార్థులు వారి పర్యవేక్షకులుగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ జి మానస్‌కుమార్, మిస్ నాగరాణి పాల్గొనా న్నరు. ఈ సందర భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని తమ అభినందనలు తెలిపారు.



## పంట నష్టపోయినవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**యడ్లపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహనరెడ్డి రైతు పక్షపాతి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదలరజని తెలిపారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో యడ్లపాడు మండల పరిధిలోని దింతెనపాడు పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అమెతోపాటు జిల్లా కలెక్టర్ శివశంకర్, ఏడీఏ మస్తానమ్మ, వ్యవసాయ, ఉద్యానవన, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. మంత్రి, కలెక్టర్ స్వయంగా ట్రాక్టర్ ఎక్కి పొలాలను పరిశీలించారు. తొలుత భారీ వరదలు కారణంగా నక్కవాగు అక్కడక్కడ పొంగి ప్రవహించి పంట పొలాలను ముంచెత్తిందని, గ్రామంలో సుమారు వంద ఎకరాలు వరకు పంట నష్టం వాటిల్లిందని, అపొలాలను గ్రామస్తులు మంత్రికి, కలెక్టర్‌కు చూపించారు. పత్తి, మిర్చి అకాల వర్షాలకు ఉరకెత్తుతున్నాయని రైతులు తెలిపారు. పంట చేతికి వచ్చే అవకాశమే కనిపించడం లేదని అవేదన వ్యక్తంచేశారు. పత్తి పొలాలు కాపుకు వచ్చాయని, ఈ సమయంలో వర్షాలు భారీగా కురవడం వల్ల కాయ కుళ్లిపోతోందని తెలిపారు. మిర్చి మొలక దశలోనే ఉరకెత్తిపోతోందన్నారు.



దింతెనపాడు గ్రామంలో మిర్చి పంటను పరిశీలించి రైతుతో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని

**..ప్రభుత్వం అండగా ఉంటుంది :** మంత్రి విడదల రజని : రైతులెవ్వరూ అందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ సందర్భంగా మంత్రి విడదల రజని స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి నష్టపరిహారాన్ని సత్వరమే రైతులకు అందజేస్తున్నారని తెలిపారు. ఏ సంవత్సరం ఇన్‌పుట్ సబ్సిడి అదే సంవత్సరంలో కేవలం నెలల వ్యవధిలోనే రైతుల చేతికి వచ్చిన సందర్భాలు గతంలో ఎప్పుడూ లేవని, ఇంత గొప్ప మేలు చేసిన తొలి ప్రభుత్వం తమదేనని, తొలి ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా సత్వరమే మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**..అధికారులకు పలు అదేశాలు :** ఈ సందర్భంగా మంత్రి విడదల రజనిఅధికారులకు పలు అదేశాలు జారీ చేశారు. నక్కవాగుతోపాటు, నియోజకవర్గంలోని మిగిలిన డ్రైయిన్‌లలో జంగిల్ క్లియరెన్స్ వెనువెంటనే చేపట్టాలని అదేశించారు. వెంటనే పంట నష్టం అంచనాలను రూపొందించాలన్నారు. ప్రభుత్వానికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాను ప్రభుత్వం దృష్టికి నష్టం అంచనాలు తీసుకెళతానన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు వెంటనే రూపొందించాలన్నారు.

**..వెంటనే చర్యలు తీసుకుంటాం : కలెక్టర్ శివశంకర్ :** నక్కవాగు డ్రెయినేజి మరమ్మతులకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు సమన్వయంతో పంట నష్టం అంచనాలు రూపొందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోని వీఏఏలు వెంటనే వారి వారి పరిధిలోని పంట అంచనాలు తయారుచేసి తనకు పంపాలని అదేశాలు జారీ చేసామన్నారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## నేడు మండలం నుంచి చంద్రబాబు పర్యటన

**యడ్లపాడు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**
అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు గౌరవనీయులు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం నుండి ప్రారంభమవుతుందని తెదెపా మండల అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు తెలిపారు. కావున అన్ని హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని కోరడమైనదన్నారు.

## డాక్టర్ రమ్యకు అభినందన

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు18, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి, వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రెడ్‌క్రాస్ సొసైటి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏలూరు మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగ భాధ్యతలు స్వీకరించిన జొన్నలగడ్డ రమ్యకు అభినందన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పాల్గొని ప్రసంగిస్తూ జొన్నలగడ్డ రమ్యకు అభినందనలు తెలియచేస్తూ వారి తండ్రి జోన్న లగడ్డ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు జంపని బాస్కర రావు, డాక్టర్ కొల్లా రాజమోహన్, మున్సిపల్ మాజీ కమీషనర్ పెంచలయ్య, సిహెచ్ రమేష్‌బాబు, షరీఫ్, రమణ, ఆంజనేయులు, రాజ్‌కుమార్, ప్రసాద్, వీరాంజనేయులు, మోహిద్దిన్, సుభాని, అల్లాభక్షు తదితరలు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు క్రీడా దుస్తులు, కిట్ అందజేత

**గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** రాజశేఖర్ హాస్పటల్స్ గుంటూరు సౌజన్యంతో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి ఏలూరులో జరిగే ఏపి స్టేట్ జూనియర్ అంతర్ జిల్లా ల అథ్లెటిక్ స పోటీల్లో పాల్గొనే గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి స్పాన్సర్ చేసిన క్రీడాదుస్తులు, కిట్స్ బ్యాగ్‌ను స్థానిక చంద్రమౌళీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అథ్లెటిక్ క్రీడాకారులకు తమ హాస్పటల్ ద్వారా తమవంతు ప్రోత్సా హాని న అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు అందిస్తామనా తెలిపారు. త్వరలో తమ సంఘం ద్వారా బెస్ట్ అథ్లెట్స్ అవార్డులను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాద్‌వెల్‌నెస్ అధినేత గోపినాథ్, జిల్లా అథ్లెటిక్స్ సంఘం సభ్యులు ఎ.సుబా బ్రరావు, కోచ్‌లు శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాగాయాలతో ఏదైనా సమస్యలతో బాధపడుతున్నవారికి సూచనలు అందజేస్తారని ఆయన తెలిపారు.

## 'ప్రశ్నించే గొంతులను ఏరివేయాలని చూస్తున్న కేంద్రం'

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** తమకు నచ్చని భావజాలంతో దాడులకు తెగబడుతూ ప్రశ్నించే గొంతులను ఎదిరించే మనుషులను ఏరిపారేయాలని కేంద్రం పరితపిస్తుందని అవగాహన సంస్థ సభ్యులు విమర్శించారు. .ఇందుకు యుఎపిఎ వంటి చట్టాలను, ఎన్ఐఎ, సిబిఐ, ఐటీ వంటి వ్యవస్థలను పావుగా ఉపయోగించుకుంటుందని అందుకు తాజా ఉదాహరణ ప్రొఫెసర్ సాయిబాబా ఉదంతమేనని పేర్కొన్నారు. ఐదేళ్ళ క్రితం తప్పుడు అభియోగాలు మోపి అక్రమ కేసులు బనాయించి ఆయన్ను జైల్లో పెట్టారని బాంబే హైకోర్టు సాయిబాబాను విడుదల చేయాలని తీర్పునిస్తే, సాయిబాబాను విడుదల చేస్తే జాతీయ భద్రతకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని ఆయనను జైల్లోనే ఉంచాలని సుప్రీంకోర్టు తీరు ప ఇచి చందని అన్నారు. 90శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబా సొంతంగా తన పనులు తానుచేసుకోలేని పరిస్థితిలో ఉన్నా ఆయనను బంధించడం దారుణమని పేర్కొన్నారు.

## 'రొమ్ము పునర్నిర్మాణంతో స్త్రీ తత్వాన్ని తిరిగి పొందవచ్చు'

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** రొమ్ము క్యాన్సర్ కారణంగా రెండు రొమ్ములు కోల్పోయిన బాధితుల్లో రొమ్ము పుననిర్మాణ సర్జరీ ద్వారా స్త్రీ తత్వాన్ని తిరిగి పొందవచ్చని ప్రముఖ ప్లాస్టిక్, రొమ్ము పుననిర్మాణ సర్జన్, అమేజ్ మేడ్ స్పా నిర్వాహకురాలు డాక్టర్ సుమిత శంకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అరండల్‌పేట 10వ లైన్‌లోని అమేజ్ మేడ్ స్పా సెంటర్లో అంతర్జాతీయ రొమ్ము పుననిర్మాణ అవగాహన దినోత్సవం సందర్భంగా రోగులకు అవగాహన శిబిరం ఏర్పాటుచేశారు. రొమ్ము పునర్నిర్మాణ సర్జన్స్ డాక్టర్ సుమిత శంకర్, డాక్టర్ సాధనాల నిషాంత సంయుక్తంగా మాట్లాడుతూ పుట్టుకతో వచ్చే రొము మ నిర్మాణ సమస్యలు, రొమ్ము అసమతుల్యతలను అధునాతన ప్యాట్ గ్రాఫ్టింగ్ విధానం ద్వారా రోగి శరీర భాగాల్లో సేకరించిన కొవ్వును రొమ్ము పునర్మిణానాకి వినియోగించడం జరుగుతుందన్నారు. ఈనెల 19నుండి నవంబర్ 20వ తేదీ వరకు క్యాన్సర్ బాధితులకే కాకుండా రొమ్ము సంబంధిత సమస్యలున్న మహిళలందరికీ ఉచిత కన్సల్టేషన్‌తో వారిలో ఉన్న అపోహలు తొలగిపోయేలా అవగాహన కల్పించి వారికి మెరుగైన వైద్యసేవలు, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా సర్జరీలు నిర్వహించడం జరుగుతుందని వైద్యులు వెల్లడించారు.

# బిల్కిస్ బానో కేసులో విచారణ నవంబర్ 29కి వాయిదా

## ప్రభుత్వ వివరణ కాపీలను కక్షిదారులకు ఇవ్వాలి: సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** బిల్కిస్ బానో కేసులో విచారణను నవంబర్ 29కి వాయిదా వేస్తున్నట్లు మంగళవారం సుప్రీంకోర్టు తెలిపింది. యావజ్జీవ శిక్ష పడిన 11మంది దోషులకు, శిక్ష నుంచి ఉపశమనం కలిగిస్తూ గుజరాత్ ప్రభుత్వం వారిని విడుదల చేసిన కేసులో సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే, సత్ప్రవర్తన కారణంగానే వారిని విడుదల చేసినట్లు గుజరాత్ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. గుజరాత్ ప్రభుత్వం ఇచ్చిన వివరణ(అఫిడవిట్) కాపీలను సంబంధిత పార్టీలందరికీ(కక్షిదారులకు) అందుబాటులో ఉంచాలని జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ సిటి రవికుమార్ ధర్మాసనం ఆదేశించింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. అదే సమయంలో ఆమె కుటుంబంలోని ఏడుగురిని దుండగులు హత్యగావించారు. హత్యకు గురైనవారిలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉన్నారు. అత్యాచారానికి గురైన సమయంలో బిల్కిస్ బానోకు 21 ఏళ్లు, ఆ సమయంలో ఆమె ఐదు నెలల గర్భవతి కూడా. ఈ సంఘటన ఆ రోజుల్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో దోషులుగా తేలి, యావజ్జీవ శిక్ష పడిన 11మందిని ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం రోజున గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. దోషుల సత్ప్రవర్తనతోపాటు, వారు 14 ఏళ్లకుపైగా ఇప్పటికే శిక్ష అనుభవించినందున, వారిని విడుదల చేస్తున్నట్లు గుజరాత్ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో పాతబడిన చట్టాలను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడానికి వీల్లేదని, అందుకు కేంద్ర హోంశాఖ నుంచి అనుమతి పొందాలని సుప్రీంకోర్టు తెలిపింది. దీనిపై కూడా గుజరాత్ ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొన్నది. ఈ ఏడాది జూన్ 28న వారి విడుదలకు అనుమతి కోరుతూ కేంద్ర హోంశాఖకు లేఖ రాయగా, జూలై 11న అనుమతి ఇస్తున్నట్లు తెలిపిందని అఫిడవిట్‌లో వివరించింది. అయితే, వారి విడుదలను సిబిఐ ఎస్‌పి, ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు, గ్రేటర్ ముంబయిలోని సిటీ సివిల్ అండ్ సెషన్స్ కోర్టు వ్యతిరేకించాయి. ఈ 11మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 2008, జనవరి 28న తీర్పు చెప్పింది కూడా ముంబయిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అన్నది గమనార్హం. వారి విడుదలను సవాల్ చేస్తూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు సుభాషిణీ అలీ, మరో ఇద్దరు మహిళలు సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) వేయగా విచారణ జరుగుతోంది.

**మహిళల్ని ప్రధాని మోసం చేశారు : రాహుల్‌గాంధి**

దోషుల విడుదలను సమర్థిస్తూ గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఘాటుగా స్పందించారు. ఎర్రకోట నుంచి మహిళల గౌరవం గురించి ప్రధాని సుదీర్ఘ ప్రసంగాలు, వాస్తవంలో రేపిస్టులకు మద్దతుగా నిర్ణయాలు. ప్రధాని మోడీ హామీలు, ఆంతరంగిక ఉద్దేశాల మధ్య తేడా స్పష్టంగా తెలుస్తోంది. ఆయన మహిళలను మోసం చేశార్న అంటూ ట్విట్టర్ వేదికగా రాహుల్ విమర్శించారు



## ఇతర పార్టీలను ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** సుదీర్ఘకాలం పాటు నెహ్రూగాంధీ కుటుంబంనుంచే అధ్యక్షపదవిని కొనసాగించిన కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రజాస్వామ్యం మరింత పునరుద్ధరణ జరగాల్సిన అవసరాన్ని పార్టీ హైకమాండ్ గుర్తించింది. అందులోనూ గాంధీయేతర నేతను ఎన్నుకుంటున్న తరుణంలో పార్టీలోప్రజాస్వామ్య వ్యవస్థ మరింతపునరుద్ధరించాలని, స్వేచ్ఛాయుత వాతావరణం ఏర్పడాలని పార్టీ సీనియర్లనుంచి క్షేత్రస్థాయివరకూ అభిలషిస్తున్నారు. వాస్తవానికి 1978 సంవత్సరంనుంచి చూస్తే 1992, 1998 సంవత్సరాల్లో మినహా అధ్యక్షపదవిని నెహ్రూ గాంధీ కుటుంబానికి చెందినవారే కొనసాగిస్తున్నారు. ఇపుడు పార్టీ అధ్యక్షపదవికి పోటీచేస్తున్న కేరళ ఎంపి, ఉన్నత విద్యావంతుడు శశిథరూర్‌చేస్తున్న వాదన ఇపుడు తెరపైకి వచ్చింది. బ్రిటన్‌లో కన్సర్వేటివ్‌పార్టీ కొత్తనేతను ఎన్నుకుని ప్రధానిగా ఎంపికచేసేందుకు సుదీర్ఘ విధానం కొనసాగించారని, లిజ్‌ట్రస్, రిషిసునక్ వంటివారిమధ్య సుదీర్ఘ చర్చలుజరిపిన తర్వాత ఎంపిక జరిగిందని, అందులోనూ టోరీ పార్టీనుంచి కూడా విశేషసభ్యత్వమెజార్టీతో ఎంపికజరిగిందన్న వాదనను తెరపైకి తెస్తున్నారు. అదేవిధానం ఇపుడు భారత్‌లోను అమలుకావాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు సంస్థాగత ఎన్నికల పరంగా అధ్యక్ష ఎన్నికలు పార్టీ నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గేవైపే ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. గాంధీకుటుంబానికి ఆయనొక్కడే విధేయుడు కాదని, పార్టీకి క్షేత్రస్థాయినుంచి పనిచేసిన సీనియర్ నాయకులు కూడా గాంధీకుటుంబానికి, పార్టీకి విధేయులేనన్న వాదన వస్తోంది.
పి.వి.నరసింహారావు, సీతారామ్‌కేసరిలు మినహా పార్టీ అధ్యక్ష బాధ్యతలు మొత్తం నెహ్రూ గాంధీ కుటుంబాలకు చెందినవారే నిర్వహించారు. వాస్తవానికి సోమవారం వరకూ చూస్తే 137ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షపదవికి కేవలం ఐదు ఎన్నికలు మాత్రమే జరిగాయి. 1939, 1950, 1977, 2000వ సంవత్సరంలో మాత్రమే ఎన్నికలు జరిగాయి. వీరిలో సోనియాగాంధీ సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగాపనిచేసారు. రెండుదశాబ్దాలపాటు ఆమె పార్టీ అధినేత్రిగా కొనసాగారు. అందువల్లనే బిజెపి తరచూ వంశపారంపర్య పార్టీగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ వచ్చేది. అదే బిజెపికి అలాంటి అపప్రథ రాకుండా జాగ్రత్తపడుతూ వచ్చింది. ఈనేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కీలకమైనవనే చెప్పాలి. గాంధీనెహ్రూ కుటుంబానికి చెందిన సభ్యులెవ్వరూ ఈ పోటీలో లేరు. 25ఏళ్ల తర్వాత పార్టీకి గాంధీకుటుంబయేతర వ్యక్తి పదవులు చేపడుతున్నారు. ఇపుడు కాంగ్రెస్ పార్టీ తమకు అంతర్గత ప్రజాస్వామ్యం స్వేచ్ఛ ఎక్కువని ఇతర పార్టీలకు ఒకగుణపాఠంగా చెప్పాలని స్పష్టం అవుతోంది. వామపక్ష పార్టీలు ప్రతిమూడేళ్లకోసారి సమిష్టి నాయకత్వం ఎన్నికకోసం సమావేశం అవుతాయి. ఇతర పార్టీల్లోకూడా తరచూ సర్వసభ్యసమావేశాలునిర్వహించి ఎన్నికల తంతును ముగిస్తుంటాయి. ఇపుడు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికల విధానం ఇతర పార్టీలు కూడా కొనసాగించేందుకు బాటలు వేసినట్లయింది. ఇతర ప్రాంతీయ పార్టీలు సమాజ్‌వాదిపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రసమితి, వైఎస్ఆర్ కాంగ్రెస్ వంటి పార్టీలు ఇప్పటికీ కుటుంబ నియంత్రణ సంస్థలుగానే కొనసాగుతున్నాయి.
బిజెపి అయితే తరచూ తన సైద్ధాంతిక గురువుగా ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్‌నుంచి వచ్చే సూచనల ఆధారంగా నాయకత్వ ఎంపికజరుగుతుందనేది జగమెరిగిన సత్యం. పార్టీపరంగా శశిథరూర్‌కు అంతగా ప్రాధాన్యత కనిపించడంలేదన్న వాదనలపై బిజెపి నేత అమిత్ మాల్వీయ చేసిన ట్వీట్‌పై శశిథరూర్‌కూడా ఘాటుగానే స్పందించారు. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో మీ ప్రమేయం అవసరం లేదని, మీ సొంతపార్టీ వ్యవహారాలు ముందుచూసుకోమని హితబోధచేసారు.


## ప్రపంచదేశాల్లో 63.04 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 65.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, అక్టోబరు 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ పెరుగుదలమరింత ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం నాటికి మొత్తం 63.04 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.73 లక్షలమంది చనిపోయారు. మరో 38,588 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.96 కోట్లకు చేరుకోగా మరో 1.42 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.17 కోట్లకు కరోనాకేసులు చేరుకున్నాయి. 19.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,066 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.41 కోట్లకుపైగా నమోదుకాగామరో 56.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.72 కోట్లకుపైగా నోదుకాగా 15.47 లక్షలమంది మృతిచెందారు. మరో 7706 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 11.25కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.20 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 18.60కోట్లకుపైగా కొనసాగితే మరో 45.30 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,143 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,57,341 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.
ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,743 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4,04,348 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,352 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1,79,479 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

## హిమాచల్,గుజరాత్‌ల తర్వాత జమ్ముకాశ్మీర్‌పై ఆప్ ఫోకస్

### అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఇప్పటినుంచే వ్యూహాలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** కేంద్ర పాలిత ప్రాంతం ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ తదుపరి జరిగే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించింది. పంజాబ్‌లో కూడా అధికారంచేజిక్కించుకున్న ఆప్ ప్రస్తుతం మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్ ఆపై హిమాలయ రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌లలో పోటీచేస్తున్న సంగతి తెలిసిందే,. అదేవిధంగా పార్టీని మరింత విస్తరించేక్రమంలో జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు పూర్తి స్థాయిలో పోటీ చేస్తున్నట్లు, నవంబర్ 1 నుండి ఎన్నికల ప్రచారాన్ని షురూచేస్తోంది. పార్టీ రాష్ట్ర కమిటీ సమన్వయకర్తగా మాజీ మంత్రి హర్షదేవ్ సింగ్‌ను నియమిస్తున్నట్లు ఆమ్‌ఆద్మీ పార్టీ తెలిపింది. జిల్లా, యూనిట్ల స్థాయిలో ఆఫీస్ బేరర్లను నియమిస్తూ అక్టోబరు 28, 29న వారితో ప్రమాణస్వీకారం చేయిస్తోంది. పార్టీ సమన్వయకర్తగా ప్రమాణం చేస్తున్న హర్షదేవ్‌సింగ్ ఇంతకుముందు జాతీయ పాంథర్స్ పార్టీకి చైర్మన్‌గా వ్యవహరించారు. ఆయన ఈ యేడాది మే నెలలో ఆప్‌లో చేరారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర కమిటీ సమన్వయకర్తతో పాటు జిల్లా అభివృద్ధి పాలక (డిడిసి) సభ్యుడిగా మెహరాజ్ మాలిక్, కమిటీ కో చైర్మన్‌గా గులామ్ ముస్తఫా ఖాన్‌లు కూడా ప్రమాణం చేస్తారని పార్టీ అధికారి ప్రతినిధి తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంత సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ ఖజురియా, జిల్లా అభివృద్ధి పాలక సభ్యుడు, కమిటీ కో చైర్మన్ మాలిక్‌లు జమ్ముకాశ్మీర్ రాష్ట్ర కమిటీ ఏర్పాట్లు చేస్తారన్నారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్ర రాజకీయ వ్యూహాన్ని, పాలసీ కమిటీని చైర్మన్ నాసిర్ అలి కోచక్‌తో పాటు కో చైర్మన్ ఎస్ సుందర్ సింగ్ షెంగారీలు నేతృత్వం వహిస్తారు. వీరితో పాటు కమిటీ కో చైర్మన్ ఫరూక్ అహ్మద్ కూడా బాధ్యతలు చేపడుతున్నారు. ఇక మైనారిటీ వ్యవహారాల కమిటీ కో చైర్‌పర్సన్‌గా షీమా ఫరూకిని, పార్టీ సీనియర్ నాయకుడు డిడిసి సభ్యుడు టిఎస్ టోనీజమ్మూకాశ్మీర్ పరిపాలన వ్యవహారాల చైర్మన్‌గా నియమించారు. రాష్ట్ర మీడియా కమిటీ చైర్మన్‌గా నవాబ్ నసీర్, కో చైర్మన్‌గా ఎస్ జగదీశ్ సింగ్, రాష్ట్ర గ్రేవెన్స్ రిడ్రెసెల్ ఫోరమ్ చైర్మన్‌గా కూడా సింగ్ వ్యవహరిస్తారని, కోచైర్మన్‌గా ఎస్‌కె శర్మను నియమిస్తున్నట్లు ప్రతినిధి వివరించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఒబిసి వెల్ఫేర్ ఫోరమ్ చైర్మన్‌గా యశ్‌పాల్ కుందల్‌ను, సహ చైర్మన్‌గా మహ్మద్ రిటైర్డ్ జడ్జి సికిందర్ ఆజామ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు. మహ్మద్ అయూబ్ మట్టో నిర్వహించే ప్రజా ప్రచార కమిటీకి సహ అధ్యక్షుడిగా జఫరుల్లాషేక్‌ను నియమిస్తున్నట్లు చెప్పారు.

## ఛాన్సలర్‌గా గవర్నర్ నియామకంపై తొమ్మిది మంది ట్రస్టీలు రాజీనామా

**అహ్మదాబాద్, అక్టోబరు 18:** గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను వమాత్మాగాంధీ స్థాపించిన గుజరాత్ విద్యాపీఠ్ ఛాన్సలర్‌గా నియమించడంపై నిరసనలు వ్యక్తం అయ్యాయి. అంతేకాకుండా స్వయంప్రతిపత్తికలిగినీ వర్సిటీలో ఇపుడున్న తొమ్మిది మంది గాంధీట్రస్టీలు రాజీనామాచేసారు. గాంధీయేతర ఛాన్సలర్‌ను నియమించి ఆనాటి మహాత్మాగాంధీ అనుసరించిన విలువలకు తిలోదకాలిచ్చారని ఈ సిద్ధాంతాలకోసం వర్సిటీని స్థాపించారో ఇప్పటికీ ప్రభుత్వం వాటిని విస్మరిస్తోందని వారన్నారు. ట్రస్టులో సుమారు 24 మందిసభ్యులున్నారు. 102 ఏళ్ల క్రితం స్థాపించిన ప్రతిష్టాత్మక సంస్థ విద్యాబోధనలో మహాత్మాగాంధీ అనుసరించిన విలువలతోకూడిన సిద్ధాంతాలను కూడా అనుసరిస్తోంది. అహ్మదాబాద్‌లో స్వతంత్రప్రతిపత్తి ఉన్న యూనివర్సిటీగా కొనసాగుతోంది. ఈసంస్థకు మహాత్మాగాంధీ వ్యవస్థాపక ఛాన్సలర్‌గా వ్యవహరించారు. సర్దార్‌పటేల్, డా.రాజేంద్రప్రసాద్; మొరార్జీదేశాయి వంటివారు గాంధీ తర్వాత ఈసంస్థకు ఛాన్సలర్లుగా వ్యవహరించారు. రాజీనామాలుచేసిన తొమ్మిది ట్రస్టీలు సంయుక్తంగా రాసిన లేఖలో రాజకీయ ఒత్తిడితోనే ఇలా నియమించారని, సంస్థ ప్రతిష్ట, చరిత్రను మంటగలుపుతున్నారని అన్నారు. మీఎంపికలో ఉన్న భావన, అందుకు దారితీసిన పరిస్థితులు కూడా మీకు తెలుసని గవర్నర్‌కు విజ్ఞప్తిచేసారు. బోర్డు ట్రస్టీల ఏకగ్రీవ నిర్ణయం కానీ, ఎలాంటిమెజార్టీ అభిప్రాయం కానీ లేకుండానే మీ నియామకం జరిగిందని వారు గుర్తుచేసారు. ఖచ్చితంగా రాజకీయ ఒత్తిడితోనే జరిగిందన్నారు. గాంధీ విలువలకు తిలోదకాలిచ్చినట్లయిందని అన్నారు. ఈ విధానం మీ ప్రతిష్టకు ఎలా గౌరవం చేకూరుస్తుందని గవర్నర్‌కు వారు లేఖరాసారు. స్వయంసాధికారిక మహిళా సంఘం వ్యవస్థాపకురాలు వృద్ధతరం ప్రతినిధి ఎలాబెన్‌భట్ రాజీనామా తర్వాతగవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్‌ను ఛాన్సలర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆమె రాజీనామాను ఆమోదించిన తర్వాత విద్యాపీఠ్‌బోర్డు రాష్ట్ర గవర్నర్‌ను ఛాన్సలర్‌గా ఉండాలనిఆహ్వానిస్తూ తీర్మానంచేసింది. అయితే తొమ్మిది మంది సభ్యులు మాత్రం ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అందుకు వ్యతిరేకంగా ఓటువేసారు. అయితే మెజార్టీ ఉండటంతో గవర్నర్ దేవ్‌వ్రత్‌ను ఛాన్సలర్‌గా నియమిస్తూ ప్రభుత్వం నోటిఫైచేసింది. అందుకు తగినట్లుగానే గవర్నర్ ఆహ్వానాన్ని మన్నించారు. సుమారు 150కిపైగా విద్యాపీఠ్‌నుంచి రాసిన లేఖలకు ఇప్పటికీ సమాధానం లేదని వారు విమర్శించారు. వైస్‌ఛాన్సలర్ నియమాకంపై పదేపదే విజ్ఞప్తులుచేస్తే రాష్ట్ర ప్రభుత్వం విద్యాపీఠ్‌కు ఉన్న డీమ్డ్ యూనివర్సిటీ హోదాను తొలగించి గ్రాంట్లను నిలిపివేస్తామని ప్రభుత్వం హెచ్చరించిందన్నారు. సభ్యులు నర్సిభాయ్ హత్లియా, డా.సుదర్శన్ అయ్యంగార్, డా.అనామిక్‌షా, మందాబెన్ పరీఖ్, ఉత్తమ్‌భాయ్‌పర్మార్, చైతన్యభట్, నీతాబెన్ హార్దికర్; మిచేల్ మజగాంవ్‌కర్, కపిల్‌షాలు ఉన్నారు.





## సిట్టింగ్‌ల్లోఎక్కువ మందికి ఈసారి నో గ్యారంటీ

### హిమాచల్ ప్రదేశ్ అభ్యర్థుల జాబితాలపై కసరత్తులు షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో ఈసారి కొందరు సిట్టింగ్ బిజెపి ఎమ్మెల్యేలకు మళ్లీ ఛాన్‌రాకపోవచ్చని తెలుస్తోంది. అలాగే ఇతర పార్టీలనుంచి బిజెపిలో చేరినవారికి సైతం ఈసారి టికెట్లుకష్టమేనని పార్టీ అఅంతర్గతంగా నిర్వహించిన సర్వే ఆధారంగా మాత్రమే అభ్యర్థులకు టికెట్లు జారీచేస్తారని తెలుస్తోంది. మొత్తం 689 స్థానాల్లో 59 స్థానాలను కొన్నిరోజుల్లోనే ప్రకటిస్తారు. ఢిల్లీలోని హర్యానా భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల షెడ్యూలును నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికలకు నవంబరు 12వ తేదీ జరుగుతాయి. ఫలితాలు డిసెంబరు 8వ తేదీ వెల్లడి అవుతాయని అంచనా. గత ఎన్నికల్లో బిజెపి 44 నియోజకవర్గాల్లో గెలిచింది. కాంగ్రెస్ పార్టీని గద్దెదించి 2017లో అధికారం చేపట్టింది. కాంగ్రెస్‌పార్టీ ఈసారి అధికారంలోకి వచ్చేందుకు క్షేత్రస్థాయినుంచి పటిష్టంచేసుకుంటూ వస్తోంది. ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ కూడా రాష్ట్రంలో పోటీచేసేందుకు నిర్ణయించింది. ప్రధానపార్టీలకంటేముందే హిమాచల్‌లో ప్రచారంషురూచేసింది. పొరుగు ననే ఉన్న పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ అధికారం చేపట్టడంతో ఈసారి హిమాచల్‌పై కన్నేసినట్లు తెలుస్తోంది. అంతర్గత సర్వేలో బిజెపి ప్రతి నియోజకవర్గానికి మూడు ప్రాధాన్యతలున్న వారి పేర్లను సూచిస్తూ పోలింగ్ నిర్వహించింది. రహస్య బ్యాలెట్లను నిర్వ హించింది. సిమ్లా, కాంగ్రా, మండి, హమీర్‌పూర్ ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహించారు. లెక్కింపు ఢిల్లీలో నిర్వహించారు. పార్టీరాడార్‌లో లేని పేర్లు కూడా ఈపోలింగ్‌లో వచ్చాయి. 15 మందిసభ్యులున్న ఎన్నికల కమిటీ పార్టీచీఫ్ జెపినడ్డా అధ్యక్షతన పనిచేస్తోంది. నడ్డా హిమాచల్‌లో మాజీ మంత్రిగాకూడ ఆపనిచేసారు. వీరితో పాటు టాప్ నేతలు నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు కూడా ఉన్నారు. ప్రస్తుతం చురుకుగాలేని సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వవదని, ఫిరాయింపు దార్లను కూడా పరిగణించవద్దని సూచనలు వచ్చాయి. కొందరు ఎమ్మెల్యేలు తమ స్థానాలను మార్చాలని కోరారు. మరికొందరు సీనియర్లు తమ వారసులకు టికెట్లు ఇవ్వాలని కోరారు. జెపినడ్డా ఢిల్లీనివాసంలోనే హిమాచల్ కోర్‌గ్రూప్ సమావేశం జరిగింది. సర్వేలో వచ్చినపేర్లను హోంమంత్రి సమక్షంలోనే చర్చించారు. ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ అధికారం చేపడతామని చెప్పారు. వృద్ధనేత ప్రేమ్‌కుమార్ ధుమాల్ ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత జైరామ్‌ఠాకూర్‌ను సిఎం పదవి వరించింది.

## ఉత్తరాఖండ్, అయోధ్యల్లో మోడీ దీపావళి వేడుకలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రతి ఏటా దీపావళి వేడుకలు సాయుధ దళాలవద్ద నిర్వహించుకునే ప్రధానిమోడీ ఈసారి ఉత్తరాఖండ్‌లో పర్యటించనున్నారు. ఈసారి కేదార్‌నాథ్, బద్రినాథ్ పవిత్ర మందిరాల్లో బసచేసేందుకునిర్ణయించారు. ఈనెల 24వ తేదీ వస్తున్న దీపావళికోసం ప్రధానిమోడీ ఉత్తరాఖండ్‌లోని ఈరెండు పవిత్రక్షేత్రాల్లో గడుపుతారు అనంతరం 23వ తేదీ అయోధ్యలోజరిగే ఛోటీ దీపావళివేడుకల్లో పాల్గొంటారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఎన్నికలకు సిద్ధం అవుతున్న తరుణంలో ఈ దేవాలయాల సందర్శన కూడా ప్రనాధాన్యతసంతరించుకుంది. ఢిల్లీనుంచి కేదార్‌నాథ్‌కు 21వ తేదీ ఉదయం వెళతారు. దర్శనంచేసుకున్న తర్వాత రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులను కూడా తనిఖీచేస్తారు. ఆ తర్వాత బద్రినాథ్‌కువెళతారు. అక్కడ ప్రార్థనల అనంతరం ఆయన అభివృద్ధి పనులను తనిఖీచేస్తారు. 23వ తేదీ ఆయన అయోధ్యకువెళతారు. రామమందిర నిర్మాణ ప్రగతిని సమీక్షిస్తారు. అక్కడ మందిరంలోప్రార్థనల అనంతరం సరయూనది ఒడ్డున నిర్వహించే హారతిలో పాల్గొంటారు. రామ్‌కిపైరీ దీపోత్సవంలో పాల్గొంటారు. అలాగే అయోధ్యలో దీపావళికి పర్యావరణ సహిత క్రాకర్లు పేల్చడాన్ని కూడా వీక్షిస్తారు.

## రాకెట్ ప్రయోగాలతో విరామం లేని ఇస్రో శాస్త్రవేత్తలు

**- షార్‌లో క్షణం తీరిక లేని ఉద్యోగులు, అధికారులు**

**- వరుస ప్రయోగాలతో పాటు అంతరిక్ష ప్రచారాలతోనూ బిజీ**

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 18 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలతో పాటు ఇటీవల వివిధ రకాల రాకెట్ల నిర్మాణం, ప్రయోగం, అంతరిక్ష విజయాల ప్రచారాలతో ఇస్రో శాస్త్రవేత్తలు యమా బిజీ అయ్యారు. రాకెట్ ప్రయోగ కేంద్రమైన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌లో అయితే సెలవు రోజులు, ఆదివారాలు కూడా విరామం లేకుండా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జీఎస్ఎల్‌వీ మార్క్3 భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఈ రాకెట్ నిర్మాణానికి ముందే ఇక్కడ సరికొత్త రాకెట్ ఎస్ఎస్ఎల్‌వీని ప్రయోగించారు. పీఎస్ఎల్‌వీ రాకెట్లు కూడా ఈ ఏడాది విజయవంతంగా ప్రయోగించగలిగారు. రెండుసార్లు రోహిణి సౌండింగ్ రాకెట్లను ప్రయోగించారు. ఈ ప్రయోగాల పరంపరలో ఎన్నో పరిశోధనలు అవసరమయ్యాయి. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండేళ్ల కొవిడ్ తర్వాత ఒక్కసారిగా అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలపై దృష్టి పెట్టింది. ఇస్రో ప్రధాన కార్యాలయంతో పాటు ఇతర కీలక కేంద్రాలు, ముఖ్యంగా షార్‌లో ఎప్పటికప్పుడు సరికొత్త కార్యక్రమాలు ఆవిష్కృతమవుతున్నాయి. భూకేంద్రాల్లో టెస్టులు, అంతరిక్షంలో సరికొత్త ఆర్బిట్‌లు, వీటిని పసిగట్టడానికి జల మార్గంలో నౌకల్లోనే నియంత్రణ ఏర్పాట్లు అవసరమయ్యాయి. ఇస్రో శాస్త్రవేత్తలు ప్రస్తుతం మన ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలపై, తద్వారా వాణిజ్య లాభాలపై పూర్తి దృష్టి కేంద్రీకరించిన కారణంగా మన మార్కెట్ పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందాలు కుదిరిన తర్వాత వారి సూచనల మేరకు కూడా పనిచేయాల్సి వస్తోంది. ఈ కారణంగా ప్రైవేటు వారికి కొన్ని రాకెట్ల నిర్మాణాన్ని అప్పగించినప్పటికీ, అందులోనూ ఇస్రో సహకారం తప్పనిసరిగా ఉంది. న్యూ జనరేషన్ రాకెట్లను కూడా ప్రయోగించేందుకు ఈ ఏడాది ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇదిలావుంటే శ్రీహరికోటలోని ఉద్యోగులు, అధికారులు ఇటీవల అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా పలు రాష్ట్రాలకు వెళ్లి గఘన విజయాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. సామాన్యుల చెంతకు అంతరిక్ష ప్రయోగాలను తీసుకెళ్లడంలో భాగంగా వారంరోజుల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే, మరో రెండురోజులు పొడిగించక తప్పలేదు. వీటి ఏర్పాట్లకు అంతకుమించిన సమయం పట్టింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ వారోత్సవాలలో ఈ సారి వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ఒక ముఖ్యమంత్రి కూడా హాజరు కావడంతో ప్రాధాన్యత పెరిగింది. శ్రీహరికోటలో ఇప్పుడు జరుగుతున్న జీఎస్ఎల్‌వీ మార్క్ 3 మారెట్ ప్రయోగం తర్వాత ఒక స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్, మరో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ అతి త్వరలో జరగనున్నాయి.



## జయలలిత మృతిపై శశికళను విచారించాల్సిందే

### ఆర్ముగస్వామి కమిషన్ కీలక వ్యాఖ్యలు

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మృతి గురించి ఆర్ముగస్వామి కమిషన్ కీలక విషయాలు వెల్లడించింది. ఆమె మృతిపై దర్యాప్తు జరిపించాలని నివేదికలో పేర్కొంది. జయ మృతిలో ఆమె నెచ్చెలి శశికళ పాత్రనూ ప్రస్తావించింది. ఆమెతో పాటు, మాజీ మంత్రి, మాజీ ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఆమె వ్యక్తిగత వైద్యుడిపై విచారణ జరపాలని సూచించింది. జయలలిత 2016లో అనారోగ్యంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె మరణంపై అనుమానం ఉందని మాజీ సిఎం పన్నీర్ సెల్వం అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై అప్పటి ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి విశ్రాంత న్యాయమూర్తి ఆర్ముగస్వామి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటుచేశారు. ఈ కమిషన్ జయలలిత మృతి విషయంలో పలువురిని విచారించింది. పలు విషయాలను గుర్తించింది. వాటి ఆధా రంగా శశికళ, జయ వ్యక్తిగత వైద్యుడు, శశకళ బంధువైన డాక్టర్ శివకుమార్‌పై దర్యాప్తు జరిపించాలన్నారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 1537, మృతులు3

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,32,430

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, అక్టోబర్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1537 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,32,430కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,77,068 మంది కోలుకోగా 26,449మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,900కి చేరగా, 79,76,726మంది వరకు కోలుకున్నారు. 1,48,372మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,17,488కి చేరింది. అందులో 67 ,41,350 మంది కోలుకున్నారు. 71,315మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,929కి చేరింది. అందులో 40,23,630మంది కోలుకున్నారు. 40,294మంది మరణించారు. తమిళనాడులోబాధి బడాధితులున్నారు.

# కృష్ణపై దాడి కిరాతకం

## దాడికి నైతిక బాధ్యత ఎస్పీదే - తక్షణమే దాడి చేసిన వారిని శిక్షించాలి

**నెల్లూరు అక్టోబర్ 18, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణపై వైకాపా కార్పొరేటర్లు వారి అనుచరులు దాడి చేయడం కిరాతకమని



పరామర్శిస్తున్న అబ్దుల్‌అజీజ్, రమణయ్య

తెలుగుదేశం పార్టీ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్ని రమణయ్యలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో మంగళవారం ఉదయం దాడికి గురైన మాతంగి.కృష్ణని అబ్దుల్‌అజీజ్ పరామర్శించి, వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతంగి.కృష్ణ తమ పిల్లల్ని పాఠశాలలో వదలడానికి వెళుతున్న సమయంలో అతనిపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి మోకాళ్ళపై కూర్చోబెట్టి వైకాపాలో చేరకపోతే చంపేస్తామని గొంతుపై కత్తి పెట్టారని వెల్లడించారు. సోమవారం రోజున టీడీపీ మైనార్టీ నాయకుడు అసభ్యపదజాలంతో వైసీపీ నాయకులపై పోస్టింగ్ పెట్టిన దానికి మాతంగికి ఎలాంటి సంబంధం లేదని కృష్ణపై దాడి హేయమైన చర్యన్నారు. పోస్టు పెట్టిన వ్యక్తితో కలిసి ఉన్నాడని అతనిని కొట్టడం సరికాదన్నారు. అసభ్యపదజాలం వైసీపీతో మొదలైందన్నారు. ఎదుటివారిని వ్యక్తిగత దూషణలు చేస్తె తప్ప రాజకీయ నాయకులుగా ఎదగలేరన్న ఆలోచనతో దానిని నేర్పించిందే వైసీపీ అన్నారు. అప్పటికప్పుడే ఆ పోస్టింగ్‌ను తాము తొలగించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అల్లాబక్షు పెట్టిన పోస్టింగ్‌కు ఎలాంటి సంబందలేని ఇతనిపై దాడి చేయడం పాపమన్నారు. పోస్టింగ్‌పై అభ్యంతరం ఉంటే కేసు పెట్టాలని ఖండించారు. దళిత సామాజిక వర్గాన్ని టార్గెట్ చేయడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత సామాజికవర్గాలపై అత్యధికంగా దాడులు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఈ సంఘటనపై వైసీపీకి రివర్స్ కేసు పెట్టే దమ్ము ప్రభుత్వానికి ఉందాని ప్రశ్నించారు. దీన్ని మేము ప్రజాస్వామ్య బద్ధంగా తేల్చుకుంటామని సవాల్ చేశారు. ఒంటరిగా ఉన్న వ్యక్తిపై దాడి చేయడం పెద్ద పనికాదని ఏదో ఒక రోజు అందరూ ఒంటరిగా ఉంటారని వారు హెచ్చరించారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని తమ కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు. జిల్లా ఎస్పీ విజయరావు దళిత సామాజికవర్గానికి చెందిన వారేనని ఆ ఎస్పీగా ఉన్న ఈ జిల్లాలోనే దళితులను కాపాడుకోలేకపోవడం దారుణమన్నారు. వారిపై జరుగుతున్న దాడులపై ఎలాంటి సమీక్షలు నిర్వహించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. ఇకనైనా దాడులను నిలువరించకపోతే తాము కూడా దాడులకు సిద్ధంగా ఉంటామని హెచ్చరిం చారు. దీని వెనుక ఎవరి హస్తం ఉందో బహిర్గతం చేసి బాధ్యత జిల్లా ఎస్పీ వహించలన్నారు. ఈ పరామర్శలో సురేంద్ర బాబు, సాభిర్ ఖాన్, జల దంకి. సుధాకర్, గంగాధర్, నన్నే సాహెబ్, అసా ్లమ్, ఆషిక్, రమేష్‌చౌదరి, చెంచయ్య, శ్రీనాథ్‌లు ఉన్నారు.



# రాజమహేంద్రవరంలో రచ్చ రచ్చ!

## ఓ వైపు అమరావతి రైతులు.. మరోవైపు వైసిపి పార్టీ శ్రేణుల పోటాపోటీ కవ్వింపు చర్యలు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త బ్యూరో:** అమరావతి రైతుల పాదయాత్రను రాజమహేంద్రవరంలో నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఉద్రిక్తత వాతావారణం ఏర ్పడింది. ఓ పక్క అమరావతి రైతులు.. వైఎస్సార్‌సిపి పార్టీ నేతల పోటాపోటీ కవి ్వంపు చర్యలతో టెన్షన్.. టెన్షన్ వాతావరణం నెలకొంది. అమరావతిలో రాజధాని కావాలంటూ అక్కడి రైతులు పాదయాత్రగా వచ్చారు. దీనిని వైసిపిపార్టీ స్థానిక ఆజాద్‌చౌక్ వద్ద వికేంద్రీకరణ చేసి అడ్డుకుంది. వికేంద్రీకరణకు మద్దతుగా నల్లబెలూన్లతో నిరసన చేపట్టారు. దీంతో ఇరువర్గా ్గల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఇరువర్గాలు చెప్పులు.. రాళ్ళు.. బాటిల్స్, వాటర్‌ప్యాకెట్లు విసురుకున్నారు. పాదయాత్రను అడ్డుకోవాలని అల్లరి మూకలు విశ్వప్రయత్నాలు చేశారు. మీసం మేలేసి అమరావతి రైతులను రెచ్చగొట్టారు. చిలిపి చేష్టలు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణల వాతావారణం ఏర్పడింది. ఇరువర్గా ్గలను అదుపు చెయ్యడానికి పోలీసులు నానా తంటాలు పడ్డా ్డరు. ఒకరిని క ంట్రోల్ చేస్తుంటే.. మరోకరు ముందుకు వస్తు ్తండటంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డా ్డయి. దీంతో పోలీసులు అక్కడ భారీకేడ్లు ఏర్పాటు చేశారు. తమపై అల్లరి మూకలు రాళ్ళ విసురుతున్నారని రాజమహేంద్రవరం ఎంపి మార్గా ్గని భరత్‌రామ్ ఆగ్రహం వ్యక్త ్తం చేశారు. ఈ నిరసన గళాలతో రాజమహేంద్రవరం ఒక్కసారిగా వెడెక్కింది.

## అదనపు ఎస్పీ సత్యనారాయణకు స్థాన చలనం!

### డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయమని ఆదేశాలు!

**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లా అదనపు ఎస్పీ పి.సత్యనారాయణను అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఆయనను సత్వరమే బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ఆదేశాల్లో పేర్కొనడం విశేషం. ప్రస్తుతం పోలీసు వర్గాల్లో ఇదే విషయం చర్చనీయాంశంగా మారింది. సత్యనారాయణ పనితీరుపై ముందు నుంచి పలు విమర్శలు వస్తూ వచ్చాయి. అదనపు ఎస్పీగా పాలనాపరమైన బాధ్యతలను నిర్వహించే సత్యనారాయణ జిల్లా విభజన సమయంలో సరైన రీతిలో స్పందించలేదన్న విమర్శ ఉంది. కారణం ఏమైనప్పటికీ ఉన్నఫళంగా ఆయనను రిలీవ్ చేస్తూ, డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు వెలువడడం గమనార్హం. కాగా దిశ పోలీసు స్టేషన్‌కు సంబంధించి డిఎస్పీ టి.త్రినాధరావును కూడా విశాఖలోని డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే అధికారికంగా ఇంకా ఎలాంటి సమాచారం అందలేదు. ఇదిలా ఉండగా గతంలో జిల్లా పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా పనిచేసిన ఒక అధికారి మళ్లీ జిల్లాకు వచ్చే ప్రక్రియలో భాగంగా ఈ తంతు జరుగుతోందన్న ప్రచారం పోలీసు వర్గాల్లో జోరుగా సాగుతోంది.

# గుంటూరు మిర్చియార్డును సందర్శించిన కేరళ పౌరసరఫరాల శాఖ అధికారుల బృందం

## - వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో మిర్చి పొలాల పరిశీలన

**గుంటూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** కేరళ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ డాక్టర్ డి.సజిత్ బాబు, చైర్మన్, ఎండి డాక్టర్ సంజీబ్ కుమార్ పట్జోషి, కేరళ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రైవేటు సెక్రటరీ ప్రదీప్ కుమార్ తదితరులు మంగళవారం గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డు (మిర్చియార్డు)ను సందర్శించారు..గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం తదితరులు కేరళ బృందానికి ఘనంగా సాదర స్వాగతం పలికారు. అనంతరం మిర్చియార్డును కేరళ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు పరిశీలించారు. మార్కెట్ యార్డు సెక్రటరీ వెంకటేశ్వరరెడ్డి యార్డులోని వచ్చే మిర్చి రకాలు, క్రయవిక్రయాల గురించి, మిర్చి సీజన్ ఎప్పటి నుంచి మొదలు అవుతుంది, ఎప్పటికీ ముగుస్తుంది. ఎంత మంది రైతులు ఎన్ని క్వింటాళ్ల మిర్చిని యార్డుకు తీసుకువచ్చేది. ట్రేడింగ్ ఎలా నిర్వహించేది తదితర వివరాలను కేరళ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులకు వివరించారు. అనంతరం యార్డులోని చైర్మన్ ఛాంబర్‌లో కేరళ బృందం జిల్లా కలెక్టర్‌తో సమావేశమయ్యారు..యార్డు చైర్మన్ ఏసురత్నం మాట్లాడుతూ, 1969లో 49.73 ఎకరాల్లో యార్డును నిర్మించటం జరిగిందని, ఏపితోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడ మిర్చిని ఇక్కడకు తీసుకొస్తారని చెప్పారు.. దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులకు అన్ని వసతులతోగెస్ట్‌హౌస్‌ను



నిర్మించటం జరిగిందన్నారు.. ఇక్కడ పండే మిరప రకాల గురించి అధికారులకు వివరించారు.. గతంలో పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ కు మిర్చిని రోడ్డుమార్గాన ఎగుమతి చేయటానికి 15 రోజులు పట్టేదని, ఇపుడు రైల్వే వ్యాగన్ల ద్వారా 36 గంటల్లో ట్రాన్స్‌పోర్ట్ చేయగలుగుతున్నామన్నారు.. ప్రతి శని, ఆదివారాలు యార్డుకు సెలవు దినాలని తెలిపారు. రైతులు తమ సరుకు అమ్మిన రోజు సాయంత్రానికి వారికి నగదు చెల్లించటం జరుగుతుందన్నారు. పంట ఎక్కువగా వచ్చినపుడు ధరలు లేనపుడు కోల్డ్‌స్టోరేజ్‌ల్లో పంటను నిల్వచేసుకుని, ధర వచ్చిన పిదన విక్రయిస్తారని, జిల్లాలో 37కోల్డ్ స్టోరేజ్‌లు ఉన్నాయన్నారు.. వాటిలో 27 లక్షల బస్తాలు నిల్వచేయవచ్చన్నారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో మిర్చి పంట సాగును కేరళ పౌరసరఫరాల శాఖ అధికారుల బృందం పరిశీలించింది..

కార్యక్రమంలో ఆదర్శ రైతు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా రైతులు కేరళ అధికారులను సత్కరించి గుంటూరు మిరప కారం ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి పద్మశ్రీ, ఉద్యానశాఖ డిడి సుజాత, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఎడిబి రాజబాబు, ప్రత్తిపాడు మండల ఉద్యానశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అమరావతి రైతుల పాదయాత్రకు జనసేన మద్దతు

**రాజమహేంద్రవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త బ్యూరో:** అమరావతి రైతుల మహా పాదయాత్ర మంగళవారం రాజమహేంద్రవరం పేపర్‌మిల్లుకు చేరుకుంది. అయితే ఈ పాదయాత్రకు జనసేన పార్టీ తన పూర్తి మద్దతును తెలిపింది. జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ అమరావతి రైతుల పాదయాత్రకు స్వాగతం పలికారు. దుర్గేష్ పిలుపు మేరకు మండపేట నియోజకవర్గ ఇంచార్జి వేగుళ్ళ లీలా కృష్ణ కూడా రాజమహేంద్రవరంకు చేరుకుని తన మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గా ్గల ఇంచార్జులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రలో కుప్పకూలిన వ్యక్తి

### సమయ స్ఫూర్తితో వ్యవహరించిన సిఐ - వెల్లువెత్తుతున్న ప్రశంసలు

**రాజమహేంద్రవరం సిటీ, అక్టోబర్ 18, ప్రభాతవార్త బ్యూరో:** ఈనెల 17వ తేదీన అమరావతి రైతులు మహా పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్ర గమ్మోన్ బ్రిడ్జిపై సాగుతోంది. అయితే అక్కడే సిఐ త్రినాథ్ తమ విధులు నిర్వర్తిస్తు ్తన్నారు. అదే సమయంలో ఓ వ్యక్తి పాదయా త్రలో ఒక్కసారిగా కుప్పకూలాడు. ఇది గమనించిన సిఐ త్రినాథ్ కింద పడిన వ్యక్తి వద్ద ్దకు వెళ్ళా ్లరు. హుటాహుటీన ఆ వ్యక్తి వద్దకు వెళ్లి సమయ స్ఫూర్తితో వ్యవహరించారు. వెంటనే అక్కడికి అంబులెన్స్‌ను పిలిపించారు. ఆ వ్యక్తికి మెరుగైన వైద్యం అందించే నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

సిఐ త్రినాథ్ సరైన సమయంలో మానవత్వాన్ని చాటుతూ చేసిన పనికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. నిండు ప్రాణాన్ని తిరిగి వచ్చేలా చేసిన మానవత్వానికి పోలీసులంతా అతనికి సెలూ ్యట్ చేస్తు ్తన్నారు. శభాష్ పోలీస్ అంటూ నెటిజన్లు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. అంతా సిఐ త్రినాథ్‌ను అభినందిస్తున్నారు.

## నేటి నుంచి మరో నాలుగు రైళ్లకు విద్యుత్ ఇంజన్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18 ప్రభాతవార్త** ముంబై-చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలో తిరిగే మరోనాలుగు రైలు సర్వీసులకు విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. రైల్వేమంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యుదీకరణ పనులు ఈ మార్గంలో పూర్తి కావడంతో, ఎల్‌టిటి ముంబై-మధురై-ఎల్‌టిటి ముంబైల మధ్య తిరిగే నెంబర్ 22101/02 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 19 బుధవారం నుంచి, ఎల్‌టిటి ముంబై-కరైకల్-ఎల్‌టిటి ముంబైల మధ్య తిరిగే నెంబర్ 11017/18 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 22 శనివారం నుంచి విద్యుత్ రైలింజన్‌తో నడుపుతున్నామన్నారు. దీంతో ఈ రైళ్ల బయల్దేరిన ప్రదేశం నుంచి గమ్యస్థానం చేరే ప్రదేశం వరకు మార్గ మధ్యంలో ఎక్కడా విద్యుత్/డీజిల్ ఇంజన్లు మార్పిడికి అవకాశం లేకుండా (ఎండ్-టు-ఎండ్) విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

# తిరువూరు నియోజకవర్గంలో కేశినేని ఫౌండేషన్ సేవలు

**ఎ కొండూరు, అక్టోబరు 18, ప్రభాతువార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కేంద్రంగా కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) జిల్లాతో పాటు తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం, ఎ కొండూరు మండలాల్లో వివిధ సేవా కార్యక్రమాల్లో దూసుకెళుతున్నారు. కేశినేని శివనాథ్ (చిన్ని) తన ట్రస్ట్ ద్వారా నందిగామ, జగ్గయ్యపేట, విజయవాడ టౌన్‌లోని నియోజకవర్గాలు, తిరువూరు నియోజకవర్గంలోని మండలాల్లో పేద ప్రజలకు వైద్య శిబిరాలు, మందులు కళ్లజోళ్లు, ఇంకా ఇతర ఆర్థిక అవసరాలు, అలాగే ఎ కొండూరు మండలంలో ఎక్కువగా ఉన్న గిరిజన తండాల్లో కిడ్నీ డయాలసిస్ రోగులకు తన ట్రస్ట్ తరపున ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.2.60 లక్షలు ఆర్థిక సాయం అందించారు. అలాగే పక్షవాతంతో బాధపడుతున్న రోగులకు సైతం ఆర్థిక సాయం అందించి తన ఉదార స్వభావాన్ని, సేవాభావాన్ని చాటుకోవడం పట్ల దళిత, గిరిజన, బిసి, ముస్లీం మైనార్టీ వర్గాల ప్రజలు, బాధితులు కేశినేని శివనాథ్ (చిన్ని) సేవలను ప్రశంసించారు. ఈ మండలంలో కిడ్నీ, డయాలసిస్ బాధితులకు 3 నెలల పాటు ఉచితంగా తన ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ శ్రేణులతో మాట్లాడి మందులు అందచేస్తానని, అలాగే జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఐసిఎంఆర్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు టిడిపి అధినేత




సేవా కార్యక్రమాల్లో కేశినేని శివనాథ్ (చిన్ని)

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, తద్వారా కిడ్నీ వ్యాధి మూలాలను కనిపెట్టి, శాశ్వత నివారణ, భవిష్యత్ తరాలకు ఈ వ్యాధి సోకకుండా నివారణకు చంద్రబాబు తన వంతు కృషి చేస్తున్నారని కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ మండలంలో ఇటీవల పర్యటించి, బాధితుల పరామర్శ అనంతరం ప్రెస్‌మీట్‌లో తెలిపారు.

## రేపూడిలో రైతుల భూమి రికార్డు అక్రమాలపై జెసి విచారణ

**ఎ కొండూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రేపూడి గ్రామంలో రెవిన్యూ రికార్డుల్లో ఒక రైతుకు చెందిన భూమిని, మరొక భూస్వామి రైతు పేర ఆన్‌లైన్‌లో నమోదు చేసి రికార్డులను తారుమారు చేసిన ఘటనపై ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ (జె.సి) అజయ్‌నూపూర్ మంగళవారం భూములను పరిశీలించి, రికార్డులపై విచారణ జరిపారు. ఈ భూమి వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు స్థానిక విఆర్వో ఎస్‌కె నాగుల్‌మీరాను సస్పెండ్ చేశారు. ఈ భూమి రికార్డుల్లో అక్రమాలకు పాల్పడి ఇటీవల బదిలీపై వెళ్లిన తహశీల్దార్ ప్రస్తుత ఎ కొండూరు మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ బాధ్యులుగా చేసి జెసి ద్వారా విచారణ జరిపిస్తామని, విచారణలో బాధ్యులుగా తేలితే వారిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అప్పట్లో ప్రకటించారు. ఈ నేపధ్యంలో మంగళవారం జెసి రేపూడి గ్రామానికి విచారణ నిమిత్తం వచ్చి ఇద్దరు రైతుల భూములను రికార్డులను పరిశీలించారు. మండల రెవిన్యూ అధికారుల నిర్వాకం వల్ల బాధిత రైతు ఇటీవల ఉరి వేసుకుని మృతి చెందాడు. ఈ విచారణలో వైసిపి నాయకులు వజ్రాల బ్రహ్మానందరెడ్డి తిరువూరు నియోజకవర్గ బిసి సంక్షేమ అధ్యక్షుడు బత్తుల వెంకట నరసయ్య (వెంకట్) తదితరులు పాల్గొన్నారు.

ఈ నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు జెసి తెలిపారు.



రేపూడిలో రైతుల విచారణలో జెసి తదితరులు

## ఇకపై వరద ముంపు లేకుండా పటిష్ట చర్యలు

### వరద బాధితులతో ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం న గరానికి ఎంతో మంది బతుకు తెరువు కోసం వచ్చి స్థిరపడ్డారు. కొన్ని చోట్ల అక్రమణలు జరిగాయి. అసలు అనంతపురంలో వర్షాలే రావు, కరువు నుంచి కాపాడాలని గతంలో పోరాడిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి చోట ఊహజంచని వరదలు, దురదృష్టకరం. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి బాధితులకు తోడుగా నిలుస్తుండడం అభినందనీయం. మీ ఆవేదన, మీ ఆవేశం నాకు తెలుసు. తప్పకుండా భవిష్యత్తులో ఇలాంటి పరిసిథతి రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సివి రామన్ కళాశాల చైర్మన్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాలనీలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉందని, ఇదే తరుణంలో స్వచ్ఛంద సంస్థలు తోడుగానిలుస్తున్యాన్నారు. లోతట్టు ప్రాంతాలైన యువజన కాలనీ, రంగస్వామినగర్; రజకనగర్‌లలో కొన్ని చోట్ల కాలువలపైనే కూడా ఇల్లుకట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్ దుర్గాదేవి, నాయకులు రాధాకృష్ణ, విజయ్‌కుమార్‌రెడ్డి, రామచంద్ర పాల్గొన్నారు.

### కాణిపాకం ఆలయ దర్శనానికి వస్తూ

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

### - అత్త, కోడలు దుర్మరణం: తండ్రి,కొడుకులకు తీవ్రగాయాలు

**కాణిపాకం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** అమెరికాలో వున్న కుటుంబం కాణిపాకం ఆలయ దైవ దర్శనానికి వస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కారు చెట్టును ఢీకొనడంతో అత్తా, కోడలు అక్కడిక్కడే దుర్మరణం చెందగా తండ్రి కొడుకులు తీవ్రంగా గాయపడిన సంఘటన కాణిపాకం-ఐరాల రహదారిలోని తిరువణవంపల్లె గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ప్రమాదం నుండి ఎనిమిదేళ్ళ బాలుడు సురక్షితంగా బయటపడ్డాడు. సంఘటనకు సంబంధించి కాణిపాకం ఎస్సై మనోహర్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. హైదరాబాద్‌కు మియాపూర్‌కు చెందిన కుమారస్వామి తన కుటుంబంతో సహా అమెరికాలో వున్నాడు. వీరి పాస్‌పోర్టు గడువు ముగియడంతో రెన్యూవల్ కోసం అక్కడనుండి స్వగ్రామంకు వచ్చారు. ఈ సందర్భంగా వారు పుణ్యక్షేత్రాల సందర్శనలో భాగంగా కాణిపాకం ఆలయ దర ్శనార్థం కుటుంబంతో సహా కారులో వస్తూ మంగళవారం సాయంత్రం తిరువణంపల్లె పెట్రోల్ బంక్ వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కొబ్బరి చెట్టును వేగంగా ఢీకొంది. దీనితో కారులో ముందు సీటులో కూరొన్న కుమారస్వామి భార్య సుజాత(31), వెనుక సీట్లో కూర్చొన్న తల్లి స్వర్ణలత(65) తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. అలాగే కారు నడుపుతున్న కుమారస్వామి, అతని తండ్రి సు బ్రమణ్యం(75)లు తీవ్రంగా గాయపడ్డారు. అయితే కుమారుడు తనూష్(8) మాత్రం ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డాడు. గాయపడిన కుమారస్వామి, సుబ్రమణ ్యంలను చికిత్స నిమిత్తం



ప్రమాదానికి గురైన కారు

చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అలాగే సుజాత, స్వర్ణలత మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మనోహర్ తెలిపారు.

# నిమ్మలగూడెంలో యువకుడి దారుణ హత్య

## - గోనెసంచిలో మూటకట్టి గోతిలో పూడ్చిపెట్టిన వైనం

## - మిస్సింగ్ కేసు దర్యాప్తులో వెలుగుచూసిన నిజాలు

**ప్రభాతవార్త-ఏలూరు:** అనుమానమే అయాయకుడి ఉసురు తీసింది. తన కుమార్తె మృతుడి కారణంగానే ఆత్మహత్య చేసుకుని చనిపోయిందనే భ్రమలో వున్న నిందితుడు ఎలాగైన మృతుడు పవన్ కళ్యాణ్‌ను అంతమొందించాలనే ఉద్దేశ్యంతో కక్షపెట్టుకుని ఒక పధకం రచించాడు. అదును కోసం వేచివున్న సదరు వ్యక్తికి మృతుడు పవన్ కళ్యాణ్ ఒంటరిగా దొరకడంతో వెంటనే స్నేహితుల సహాయంతో తాడుతో ఉరివేసి హత్య చేశాడు. అంతటితో ఆగకుండా హత్య చేసిన విషయాన్ని ఎవరికీ తెలియకుండా గోప్యంగా వుంచేందుకు రెండు గోతులు తీసి ఒక గోనెసంచిలో మృతదేహాన్ని పెట్టి ఆపై నల్లటి బరకం చుట్టి గోతులో పెట్టి పూడ్చేశారు. అయితే తన కుమారుడి ఆచూకీ తెలియడం లేదని మృతుడు తల్లిదండ్రులు జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. దీంతో పోలీసులకు దొరికిపోతామనే భయంతో హంతకులు వారంతట వారే పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవడంతో విస్మయం చెందే వాస్తవాలు వెలుగుచూశాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తానిగడప పవన్ కళ్యాణ్ అదే మండలం గొడుగుపేట గ్రామానికి చెందిన మరీదు శ్యామల అనే యువతి గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అయితే వీరి ప్రేమను పెద్దలు కాదంటారనే భయంతో మరీదు శ్యామల గత ఐదు నెలల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో అప్పటి నుండి శ్యామల తండ్రి నాగేశ్వరరావు మృతుడు పవన్ కళ్యాణ్‌పై కక్షపెంచుకున్నాడు. పవన్ వల్లే తన కుమార్తె శ్యామల మృతి చెందిందని తీవ్ర ఆవేదనకు గురైన నాగేశ్వరరావు ఎలాగైనా పవన్‌ను అంతమొందించాలని పన్నాగం పన్నాడు. ఈ విషయాన్ని తన బంధువులకు తెలపడంతో అదును కోసం వారంతా వేచి వున్నారు. ఐదు నెలలుగా పవన్ కళ్యాణ్ దినచర్య కార్యక్రమాలు అన్ని పసిగడుతుంటేవారు. ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్‌ను జంగారెడ్డిగూడెం మండలం నిమ్మలగూడెం గ్రామంలోని వెల్డింగ్ దుకాణం యజమాని నాగరాజు అనే వ్యక్తి పరిచయం ఏర్పరచుకున్నాడు. ఈ తరుణంలో ఈ నెల 15వ తేదీన రాత్రి పవన్ కళ్యాణ్‌కు నాగరాజు ఫోన్ చేసి నిమ్మలగూడెంలోని తన వెల్డింగ్ దుకాణంలో వద్దకు రమ్మని పిలిచి పవన్ కళ్యాణ్‌కు పూటుగా మద్యం పట్టించాడు. అనంతరం శ్యామల తండ్రి నాగేశ్వరరావుకు ఫోన్ చేసి పవన్ తన వెల్డింగ్ దుకాణంలోనే వున్నాడని వీలైనంత త్వరగా వస్తే అంతమొందించవచ్చని నాగరాజు తెలిపాడు. దీంతో వెంటనే నాగేశ్వరరావు ఒక తాడు తీసుకుని నిమ్మలగూడెంలోని నాగరాజు వెల్డింగ్ దుకాణం వద్దకు వెళ్ళి మద్యం మత్తులో వున్న పవన్ మెడకు వెంట తెచ్చుకున్న తాడు బిగించి మృతి చెందే వరకు తాడుని గట్టిగా పట్టుకోవడంతో ఊపిరాడక పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు.



తానిగడప పవన్ కళ్యాణ్

# వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన మంత్రి విడదల రజనీ

**నాదెండ్ల (పల్నాడుజిల్లా), అక్టోబరు18,ప్రభాతవార్త:** మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు దెబ్బతిన్న మిర్చి, ప్రత్తిపంటలను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతులకు ఎంతో మేలుచేకూరుతుందని తెలిపారు. గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతలకు ఎటా రూ13,500 ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఉచితంగా బోర్లు వేయిస్తున్నామని, అన్నదాతలకు ఉచితంగా 9గంటలు విద్యుత్‌ను అందిస్తున్నామని మంత్రి వివరించారు. పంటలకు గిట్టుబాటు ధర లేదనేమాట ఈ 3సంవత్సరాలలో ఎదురుకాలేదన్నారు. పంట కొనుగోళ్లను కూడా ఆర్‌బికె ద్వారానే చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు జగనన్న తీసుకువచ్చారన్నారు. భారీ వర్షాలు, అనుకోని విపత్తుల వల్ల పంట నష్టం జరిగిన ప్రతిసారి పరిహారం అందచేసిన మనసున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. పంట పొలాలను పరిశీలించటానికి చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలో పర్యటనకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని మం త్రి ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉండగా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె విమర్శించారు. రైతులకు



రుణాలు మాఫీచేస్తానని హామీ ఇచ్చి అన్నదాతలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,మండల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమాలతో చారిత్రాత్మక పరిపాలన

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్న సంక్షేమ పథకాలతో చారిత్రాత్మక పరిపాలన అందిస్తున్నారని



ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 8వ వార్డు సచివాలయం పరిధిలోగల విలియంపేట, పద్మావతినగర్‌లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధికర-సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో ఏముఖ్యమంత్రి అమలుచేయలేనన్ని సంక్షేమ పథకాలను జగన్మోహనరెడ్డి ఇక్కడ అమలుచేస్తున్నారన్నారు. అర్హతే ఆధారంగా ఎలాంటి తారతమ్యాలులేకుండా సుపరిపాలన అందిస్తుంటే చంద్రబాబునాయుడు ఓర్వలేక అర్థంలేని ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. నేడు ప్రతి ఇంటికి లక్ష నుండి పది లక్షల రూపాయలకు పైగా లబ్ధి జరుగుతుందన్నారు.

పద్మావతినగర్‌లో పైపులైన్ మరమ్మతులు జరుగున్న సందర్భంలో నీటి సమస్యతో ఇబ్బందిపడుతున్నారని తెలియటంతో మున్సిపల్ అధికారుల ద్వారా వీధిలో బోరింగ్ పంపు ఏర్పాటుచేసినట్లు వివరించారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, నియోజకవర్గ వైసిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, వైసిపి అనుబంధ విభాగాల నాయకులు బత్తుల రామారావు, చేని కుమారి, ఆవాల భవానిప్రసాదు, లాహోరి బద్దునాయక్, మునిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలోని 15, 18 వార్డులలో వైఎస్‌ఆర్‌సిపి పట్టణ వార్డు కమిటీలను ఎన్నిక చేసినట్లు నియోజకవర్గ వైసిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు ప్రకటించారు. 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించే లక్ష్యంగా కృషిచెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు.

# సైబర్ ఫ్రాడ్ కేసుల్లో నైజీరియన్లకు మూడు సంవత్సరాలు జైలుశిక్ష

## ఒక్కొక్కరికి రూ.28వేలు జరిమానా

**కర్నూలుక్రైమ్,అక్టోబర్,18,ప్రభాతవార్త :**-కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో నేరారోపణ ముగిసింది ఇందులో ఏ1 నుండి ఏ3 నైజీరియన్లు ఏ4అండ్ ఏ5మణిపూర్ కు చెందినవారు.వారు ఈ కేసుల్లో ఇప్పటికే దోషులుగా నిర్ధారింపబడి శిక్ష విధించబడ్డారు.తీర్పులో ఏ1 నుండి ఏ3 వరకు ముద్దాయాలను విదేశీయుల చట్టం 1946సెక్షన్ 5ఆఫ్ ఫారినర్స్ యాక్ట్ 1939ఆర్/డబ్ల్యూ రూల్స్ 5మరియు 6 ఆఫ్ ఫారినర్స్ 1992మేరకు దోషులుగా నిర్ధారించి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.28 వేలు చొప్పున జరిమానా విధించారు.భారతదేశంలో సైబర్ ఫ్రాడ్ కేసుల్లో నైజీరియన్లు దోషులుగా నిర్ధారించబడిన సైబర్ ఫ్రాడ్ కేసుల్లో నైజీరియన్లు మొట్ట మొదటి కేసు బహుశా ఇదే కావచ్చు.ఈ కేసును దర్యాప్తు చేయగా ఎమ్మిగనూరు న్యాయమూర్తి కేసు విచారణ జరిపి ముద్దాయాలకు శిక్షను విధించారు.

# అరసవెల్లికి పాదయాత్రగా వెళుతున్న రైతులపై వైయస్సార్సీ నేతల దాడి అమానుషం : మాజీ మంత్రి పత్తిపాటి

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), అక్టోబరు18,ప్రభాతవార్త:** అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని కోరుతూ అరసవెల్లికి హైకోర్టు అనుమతితో పాదయాత్రగా వెళుతున్న రైతులపై వైసిపి యంపి మార్గాని భరత్ సమక్షంలో రాజమండ్రిలో కుర్చిలతో, వాటర్ బాటిల్స్‌తో దాడిచేయటం అమానుషమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం తన నివాసంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న మహిళా రైతులపై విచక్షణారహితంగా దాడిచేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంటకలసిపోయిందన్నారు. అమరావతి రైతు సోదరులు తరతరాలుగా వారికి వచ్చిన భూమిని రాజధాని అమరావతికి ఇవ్వటమే కాకుండా ఆనాడు అన్ని రాజకీయపార్టీ అమోదంతోటే ఇవ్వటం జరిగిందన్నారు. వారు రాష్ట్రంలోని 5కోట్ల మంది ప్రజలకు ఉపయోగంగా ఉంటుందనే ఉద్దేశంతో భూములు ఇచ్చారన్నారు. వాటిని కాపాడటం కోసమే ఈ రోజున రైతులు మహపాదయాత్రను చేపట్టటం జరిగిందన్నారు. వారికి పార్టీలకు అతీతంగా ఇప్పటివరకు అన్ని నియోజకవర్గాలలో ప్రజలు, రైతులు నీరాజనాలు పలుకుతుంటే ఓర్చుకోలేని ముఖ్యమంత్రి తమ పార్టీ నాయకులను, మంత్రులను రెచ్చగొట్టి వారిపై దాడిచేసే విధంగా ఉపిగొల్పటాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. కొద్ది కాలంలోనే ఈ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్దంగా ఉన్నారని ప్రత్తిపాటి వివరించారు. అదేవిధంగా కడప జైలులో ఉన్న పార్టీ నాయకులను పరామర్శించటానికి టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్‌ను కూడా అడుగడుగునా పోలీసులు అడ్డుకున్నారంటూ ఖండించారు. కడపలో పార్టీ నాయకుడు లోకేష్‌బాబును కలవకుండా ఉండటాని అందరిని ముందస్తు అరెస్టులు చేశారన్నారు. 700 మంది పోలీసులను రంగంలోకి దించి లోకేష్ పర్యటనను అడ్డుకోవటాన్ని ప్రత్తిపాటి ఖండించారు. రాష్ట్రంలో ప్రత్తి, మిర్చి పంటలు వేసి తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. మిర్చి రైతుకు ఎకరాకు రూ50వేలు, ప్రత్తి రైతుకు ఎకరాకు రూ40వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నష్టపోయిన పంటలను పరిశీలించి వాటికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, మళ్లీ రైతులు రెండవ పంట వేసుకునే విధంగా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

'నేడు చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి'

బారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించటానికి బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 9గంటలకు వస్తున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం తెలిపారు. జాతీయరహదారిపై తిమ్మాపురం వద్ద నుంచి నాదెండ్ల, చందవరం, సాతులూరు మీదుగా నరసరావుపేట నియోజకవర్గం వెళతారని ప్రత్తిపాటి వివరించారు. ఈ మద్యలో నాదెండ్ల మండలంలో పొలాలలో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలిసా_రని, నాదెండ్ల గ్రామంలో రైతులను ఉద్దేశించి మాట్లాడతారని ప్రతి_పాటి తెలిపారు. కావున పంటలు నష్టపోయిన రైతులు పార్టీలకు అతీతంగా ఈ పర్యటనలో పాల్గొనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉదయం 8 గంటలకు ప్రత్తిపాటి నివాసం నంచి భారీగా ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలతో తిమ్మాపురం వద్దకు భారీర్యాలి నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ తెదేపా నేతలు తెలిపారు.

# ఎసిబి వలలో వేములవాడ మున్సిపల్ కమిషనర్

## లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన వైనం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో ఏసీబీ అధికారులకు మరో అవినీతి చేప చిక్కింది. వేములవాడ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు లం చం తీసుకుంటూ ఏసీబీ అధికా రులకు మంగళవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మీడి యాతో ఏసీబీ డీఎస్పీ భద్రయ్య మాట్లాడుతూ 5 కోట్ల రూపా యలతో నిర్మిస్తున్న వెజ్ మార్కెట్ కాంట్రాక్టర్ మహేష్ వద్ద సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సత్యం అనే వ్యక్తి నుండి డబ్బులు డిమాండ్ చేసిన విషయం నిర్ధారణ అయిందన్నారు. నవంబర్ వరకు కూరగాయల మార్కెట్‌ను సిద్ధంగా ఉంచాలని ఉన్న తాధికారులు ఆదేశించడంతో కాంట్రాక్టు పొడగింపు కోసం మున్సిపల్ కమిషనర్‌ను సదరు కాంట్రాక్టర్ ఆశ్రయించాడన్నారు. పనుల పొడగింపు కోసం కమిషనర్ కాంట్రాక్టర్‌ను 50 వేల రూపాయలు డిమాండ్ చేశాడని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ఏసీబీ పోలీసులను ఆశ్రయించగా ఏసీబీ రంగంలోకి దిగారు. మంగళవారం ఉదయం వేములవాడ మున్సిపల్ కార్యా లయం కమిషనర్ కాంట్రాక్టర్ సత్యం నుండి రూ. 30వేలు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కూడా సోదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పూర్తి విచారణ అనంతరం కేసు నమోదుచేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

### అవినీతిపరుల సమాచారం అందించాలి: ఎసిబి డిఎస్పీ భద్రయ్య

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రజాసమస్యలు పరిష్కరించడానికి లంచం డిమాండ్ చేస్తే ఆ సమాచారాన్ని నిర్భయంగా ఇవ్వండి. ప్రభుత్వం ప్రజాసేవ చేసేందుకే వేతనం అందిస్తోంది. కొంతమంది అధికారులు, సిబ్బంది అవినీతికి అలవాటుపడి ప్రజల నుండి డబ్బులు వసూ లు చేస్తున్నారు. పట్టుబడిన శ్యాంసుంద్‌రావుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎసిబి డిఎస్పీ భద్రయ్య అన్నారు.

# బిఎఫ్-7 కొత్త వేరియంట్

≫ ఆ రాష్ట్రంలోని బయోటెక్నాలజీ పరిశోధక కేంద్రం ఈ వేరియంట్‌ను ఒమిక్రాన్ స్పాన్‌గా వెల్లడించింది. గతం వేరియంట్లకంటే వేగంగాను, వ్యాక్సిన్లనుసైతం తట్టుకునిమరీ సోకుతుందని కేంద్రం వెల్లడించింది. బిఎ2, బిఎ5 కంటే శక్తివంతంగాను, వేగంగాను సోకుతుందని పరిశోధకులు చెపుతున్నారు. అలాగే మహారాష్ట్రలోకూడా కొత్తవేరియంట్‌ను గుర్తించారు. ఎక్స్‌బిబిగా ఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రంలో దీనికితోడు రోజువారి కరోనా కేసులు మళ్లీ విజృంభిస్తున్నాయి. ఎక్స్‌బిబి వేరియంట్ కొవిడ్ వైరస్‌ను మొట్టమొదటిసారి గుర్తించడంతో కేసులు రానున్నరోజుల్లో మళ్లీపెరుగుతాయని హెచ్చరించింది. పండగసీజన్లు, శీతాకాలం కావడంతో ఈ కొత్తవేరియంట్‌కారణంగా మరింతగా కేసులు ఉధృతం అవుతాయని రాష్ట్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఇప్పటికే మహారాష్ట్రలో 17.7శాతం కేసులుపెరిగాయి. ఎక్స్‌బిబి వేరియంట్ రాష్ట్రంలో గుర్తించామని, బిఎ 2.75 తరహాలోనే రోగనిరోధకశక్తిని నశింపచేస్తుందని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. బిఎ 2.3.20, బిక్యూ.1 వేరియంట్ వైరస్‌లు కూడా రాష్ట్రంలోనే వెలుగులోకి వచ్చాయి. దేశంలోనే ప్రప్రథమంగా ఎక్‌బిబి వైరస్ మహారాష్ట్రలో వెలుగుచూసినట్లు తేలింది. ఈనెల 10నుంచి 16 తేదీలమధ్యలోనే 17.17శాతం కేసులుపెరిగాయి. థాణె, రాయ్‌గడ్, ముంబయి నగరాల్లోనే ఈకేసులు ఎక్కువ ఉన్నట్లు వెల్లడించింది. అయితేఈ పెరుగుదల మరింత కొనసాగుతుందని వెల్లడించారు. బిఎ 2.75 ఒమిక్రాన్ సబ్ వేరియంట్ కేసులు ఈ కాలంలో కొంత తగ్గాయి. బిఎ2.75 ఒమిక్రాన్ ఉపవేరియంట్‌గా ఉంది. 95శాతంనుంచి ఇపుడు 76శాతానికితగ్గిందని హెల్త్ విభాగం హెచ్చరించింది. చిన్నపాటి ఫ్లూ వంటి లక్షణాలు కనిపించినా ప్రజలునిర్లక్ష్యంచేయవద్దని వైద్యులనుసంప్రదించాలని సూచించింది. ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్న వారైతే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగప్రదేశాలు పర్యాటకప్రదేశాలకు వెళ్లేసమయంలో మాస్క్‌ధారణ తప్పనిసరి అని తెల్పారు. ఇన్‌ఫ్లుయేంజా తరహా అస్వస్థతతో ఉన్నవారు బయటికి రాకపోవడమే మంచిదని వైద్యఆరోగ్యశాఖ బులిటెన్ విడుదలచేసింది.

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి. రాజా

≫ నుంచి ప్రతినిధుల సభలు జరిగాయి.వివిధ దేశాలనుంచి కమ్యూనిస్టు.సోషలిస్టు ప్రతినిధులు 17వ మంది.దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సిపిఐ పార్టీకి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సభలో సౌహార్ద సందేశం ఇచ్చేందుకు సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి హాజరయ్యారు. దేశంలో బిజెపికి వామప్రజాతంత్ర పార్టీల ఐక్యత అవసరమని స్పష్టం చేసారు.సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి జాతీయ నాయకులు డి,దేవరాజన్ , సిపిఐ జాతీయ పార్టీ కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్,మరో కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తదితరులు మాట్లాడారు.సియా ఉపఖండంలో మతత్వ శక్తులను పారద్రోలేందుకు బంగ్లాదేశ కమ్యూనిస్టు కృషి చేస్తున్నారని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌షా ఆలం తెలిపారు.కూబ్యా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అలుగ్జాండిరియా సిమాన్ కాన్ మారిన్ ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు లీ గొరేరెక్ మెలిని రష్యా దేశ కమ్యూనిస్టు పార్టీ నేత రోమన్‌కోనోసెన్‌కోలు పాల్గొన్నారు. కోరియా వర్కర్స్ పార్టీ పార్టీ కొరియాదేశ నేత చోహుయ్ చోల్ .సీపీఐ పూర్వపు ప్రధాన కార్యదర్శి ప్రతినిధుల సభల్లో తమ కేటాయించిన సదస్సులో చరి ్చంచారు..మోదీ హయంలో దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం, భూకుంభకోణంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు..కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూల రీతిలో పనిచేస్తోందన్నారు. సిపిఐ మరో జాతీయ కార ్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని తీర్మానంపై చేసారు. సిపిఐ శత వ్యవస్థాపక దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని,విశాఖ ఉక్కును ప్రైవైటీకరించకూడదని,డిఫెన్స్ ఫ్యాక్టరీలను కార్పొరేషన్‌లూ మార్చే ప్రక్రియను ఉపసంహరించాలని, ప్రభుత్వరంగాన్ని ప్రవేటు చేయరాదని,అందరికి ఆరోగ్యం ప్రాథామిక హక్కుగా మార్పుచేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, బ్యాంకింగ్ రంగాన్ని పటిష్ట పర్చాలని డిమాండ్ చేస్తూ అనేక కీలక తీర్మానాలు ఈ సభలో ఆమోదించారు.చివరి రోజున జాతీయ సమితి కార్యవర్గం,కార్యదర్శి వర్గ ం ఏకగ్రీవంగా ఎన్నికైంది.డి.రాజా తిరిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.పార్టీ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.అయిదు రోజుల పాటు సిపిఐ మహాసభల ప్రాంగణంలో తమ ప్రదర్శనతో ఆలరించిన కళాకారులను ఎపి సిపిఐ సమితి కార్యదర్శి కె.రామకృష్ణ ఘనంగా సన్మానించారు.డి,రాజా ముగింపు ప్రసంగంతో సభలు ముగిసాయి.దేశంలో మైనార్టీలను.షెడ్యుల్ కులాలను భారతీయ జనతా పార్టీ నిర్వీర్యం చేస్తుందన్నారు.ఎంతో మంది కమ్యూనిస్ట్‌లు దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశానికి కేరళ పరిపాలన నమునా రావాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పెట్టుబడుదారులకు.,బహుళ జాతి కంపెనీలకు దాసోహం చేస్తున్నారన్నారు.అంబానీ,అదానీలతో కుమ్మక్కయ్యారన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.పబ్లిక్ సెక్టార్‌లను పూర్తిగా ప్రైవేట్ పరమవుతున్నాయన్నారు.దేశ ఆర్థికాభివృద్ధి అంటే ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటమా? అని రాజా ప్రశ్నించారు.మోడీ పగలు,రాత్రి ప్రైవేట్ సంస్థల కోసం పనిచేస్తున్నారన్నారు.యువతకు మోదీ ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగాల హమీ ఏమైందన్నారు.ఆర్‌ఎస్‌ఎస్ హిందూ,హిందీ,హిందుస్తాన్ అనే పదాలతో మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ.ఆర్‌ఎస్‌ఎస్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. దశంలో ఎన్నో వనరులున్న వాటిని వినియోగించుకోవడంలో భారతీయ జనతాపార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. రాజ్యాంగంలో ఉన్న సమాన్వతం దేశంలో అమలు కావట్లేదన్నారు మోడీ, అమిత్‌షాలు మతత్వ విధానాలను ప్రోత్సహించడం ద్వారానే అధికారాన్ని చేపట్టాలని భావిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కుడా కూలద్రోసి,తమ అనుకూల శక్తులకు అప్పగించేందుకు అన్ని విధానాలను అవలంభిస్తున్నారన్నారు.. దేశం భారతీయ జనతా పార్టీకి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనన్నారు. భారతీయ జనతాపార్టీ రూపకల్పన దిశలో జాతీయ సభలు వేదికగా సమాయత్వం అవుతామని స్పష్టం చేసారు.సభలు ముగింపు సందర్భంగా డీ.రాజా.సిపిఐ నారాయణ తదితరులు చేయిపెట్టి లక్ష్య సాధనంలో ముందుకు సాగుతామని ప్రతిన చేస్తూ చేయి.చేయిపట్టి ప్రజలకు అభివాదం చేసారు.ఈ సభల్లో అయిదు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తేజ పూరిత వాతావరణంలో జరిగాయి.అయిదు రోజుల పాటు సిపిఐ నిర్వహించిన ఈ సభలతో విజయవాడ నగరం ఏరుపు ఎక్కింది.సభలకు ఇతర వామపక్షాల నుంచి సంఘీభావత రావడంతో కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తల్లో ఉత్సహభరిత వాతావరణం నెలకుంది.

### రాష్ట్రంలో జంగిల్ రాజ్

≫ రాష్ట్ర నాయ కుడు అచ్చెన్నాయుడు అక్రమ కేసులు పెట్టి వేధిం చారన్నారు. అంతేకాకుండా అయ్యన్న మాట్లాడితే కేసు, నిలబడినా కేసు పెడుతున్నారని, చింతమనేని కారు ఎక్కినా, దిగినా కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో నాగమ్మ అనే దళిత మహిళను చంపేస్తే ఆమె కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన తెదేపా నాయకులు ఎంఎస్.రాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. వివేకా కుమార్తెకు న్యాయం చేయాలని కోరినందుకు బీటెక్ రవిపై పెట్టిన కేసులకు లెక్కే లేదన్నారు. అంతర్జాతీయ టెర్రిస్టుల మాదిరి రన్‌వేపై అరెస్టు చేశారన్నారు. ప్రొద్దుటూరులో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేసిన పాపమేమిటో సీఎం జగన్ తెలపాలని ప్రశ్నించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రొద్దుటూరుకు వెళ్లి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రొద్దుటూరు నుంచి కడప విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరారు.

### పవన్ ప్యాకేజి స్టారే, దత్తపుత్రుడే

≫ చంద్రబాబుకు నువ్వు దత్తపుత్రుడువి అని నీ యంతట నువ్వే బయట పడతావు,నిజం మాట్లాడితే ఉక్రోశం దేనికి సోదరా అంటే, అది నీకు బూతులా విన్పించిందా! ప్రతిసారి కులం పేరు ఎత్తేది నువ్వే. ఇప్పుడు సన్యాసిన్నర సన్యాసిగా మారిపోయా వన్నారు.సన్యాసి నీ నాలుక చీరేస్తా అని నేను అనలేనా? కానీ నాకు సంస్కారం అడ్డువస్తోంది. కాపులను మేము కాదు నువ్వు చులకన చేయకు. గతంలో వారిని చంద్రబాబు అండ్‌కో ఏమీ అన్పిం చావో గుర్తు తెచ్చుకో అన్నారు.తన పార్టీకి కాకుండా మరో పార్టీకి ఓటు వేయమని చెప్పే నువ్వు ప్యాకేజీ స్టార్‌వి కాక ఏమైవుతావో చెప్పాలన్నారు.రాష్ట్రంలో రాజకీయ ముఖ్యచిత్రం మారుతుందంటే నువ్వు బిజెపిని వదిలేసినట్లే అని అర్థమవుతుందన్నారు.టీడీపీతో పొత్తు పెట్టుకున్నట్లే అన్నారు.చంద్రబాబు కాళ్ళు పిసకను బూట్లు నాకను అని పవన్ చెప్పాలన్నారు.నీ వాగుడుకు మాకు ఆగ్రహం రాదా అన్నారు.నీకు రాజకీయాలో ఇమిడే శక్తి లేక కులాలను అడ్డుతేస్తావేందుకో ఆలోచించు అన్నారు.మేము చెప్పులతో తిప్పి కొట్టలేని దమ్ము లేనోళ్ళం కావు,.నువ్వు ఒక్క చెప్పు తీసావు మా దగ్గర రెండు చెప్పులున్నాయన్నారు.నీ మెదడుతో ఆలోచించడం నేర్చుకో.వాస్తవాలు తెలుస్తాయన్నారు.ప్యాకేజీ కోసం నీ పరువు తీసుకోవడమే కాక,అందరి పరువు తీయకని హితవు చెప్పారు.నీకు దమ్ముంటే,పౌరుషం ఉంటే వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలకు ధైర్యంగా పోటీ చేయి.నిన్ను ప్యాకేజీ స్టార్ అన్నందుకు క్షమాపణ చేబుతానన్నారు.


# మతిస్థిమితంలేని మహిళను హత్యచేసిన నేరంపై పదేళ్ల జైలు శిక్ష, పదివేల జరిమాన

**జగ్గయ్యపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త** మతి సరిగాలేని ఒక మహిళ తిట్టినందుకు క్షణికావేశంలో ఆమెను కొట్టి నెట్టివేయటంతో తలకు తీవ్రగాయమై మృతి చెందిన సంఘటనలో ప్రాసిక్యూషన్ వారు తగిన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టగా నిందితుడు కాటిఘర్ మోహన్ (60)కు హత్యచేసిన నేరంపై పదేండ్ల జైలు శిక్ష పదివేల జరిమానను జడ్జి విధించినట్లు చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు మంగళవారం వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం 2016 ఏప్రిల్ 24వ తేదీన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో ఈసంఘటన జరిగింది. చిల్లకల్లు గ్రామానికే చెందిన గడ్డం అనుమాయమ్మ (40) మతి సరిగా లేకపోవటంతో భర్త వదిలివేశాడు. దీంతో ఆమె అదే గ్రామంలోని తన పుట్టింటికి వచ్చి ఉంటోంది. ఆమె అప్పుడప్పుడు అందరిని తిట్టి ఇబ్బంది పెడుతోంది. నిందితుడు కాటిఘర్ మోహన్‌ను తిట్టిన సందర్భంలో నిందితుడు ఆమెను కొట్టి బలంగా తోసివేశాడు. దీంతో తలకు బలమైన గాయం కాగా ఆమె మృతి చెందింది. ఆమె తమ్ముడు గాలం సంజీవరావు ఇచ్చిన ఫిర్యాదుతో చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అప్పటి సిఐ కేసు దర్యాప్తు జరిపారు. ఫిర్యాది తరపున జిల్లా కోర్టు పిపి ఇ రంగారావు కోర్టు వారికి వాదనలు వినిపించారు. నందిగామ కోర్టు జడ్జి వి శ్రీనివాస్ కేసు విచారణచేసి ఇరువైపుల వాదనలు విని సాక్ష్యాధారాలను అనుసరించి తీర్పు వెలువరించారు. నిందితుడు మోహన్‌కు పదేండ్ల జైలు శిక్షతోపాటు పదివేల జరిమాన విధిస్తూ తీర్పు ప్రకటించినట్లు ఎస్ఐ చినబాబు పత్రికలకు వివరించారు.

# వరద బాధితులకు ఎమ్మెల్యే సాయం

## - 600 కుటుంబాలకు ఒక్కొ ఇంటికి రూ.3వేలు, 25 కెజీల సన్న బియ్యం, 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన

**అనంతపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త బ్యూరో:** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, మరువలు పారాయి. వాగులు, వంకలు ప్రవహించడం వల్ల అనంతపురం రూరల్‌మండలం సుందరయ్య కాలనీ, ఆదర్శ నగర్, జాకీర్ కొట్టాలు, దండోరాకాలనీ, ఐజయ్య కాలనీ, బిఎస్‌ఆర్ కాలనీల్లో 854 కుటుంబాలు వరదల వల్ల నష్టపోయాయి. ఇందులో 600 ఇళ్లల్లోకి పూర్తిగా నీరు వచ్చి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వీరందరికీ నేనున్నా నంటూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కొండంత అండగా నిలిచారు. ప్రభుత్వం చేసిన సాయంతో సంబంధం లేకుండా తన సొంత నిధులు రూ.24 లక్షలు ఖర్చు చేశారు. ఒక్కొ ఇంటికి రూ.3వేలు నగదు, 25కెజిల సన్నబియ్యం అందజేశారు. మంగళవారం స్వయంగా ఎమ్మెల్యే ఆయా కాలనీల్లో పర్యటించి ఆయన చేతులమీదుగా బాధితులకు పంపిణీ చేశ్వారు. అలాగే ఎస్వీ విద్యా సంస్థలు, సివి రామన్ కళాశాల యాజమాన్యాల సహకారంతో రూ.6లక్షలు ఖర్చు చేసి 12 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నా వంతుగా బాధితులకు గోరంత సాయం అందించాను. ప్రభుత్వం పంపిణీ చేసిన ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులకు అదనంగా ఈసాయం చేస్తున్నామన్నారు. వరదల సమయంలో మా పార్టీ శ్రేణులు మూడు రోజులపాటు నిద్రాహారాలు మానేసి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు కష్టపడ్డారన్నారు. జనసేనాని పవన్‌కళ్యాణ్‌పై తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెలుగు దేశం పార్టీ అజెండానే పవన్‌కళ్యాణ్ జెండా. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రచారం చేయాలనే సద్బుద్ధి ఆ ఛానళ్లకు లేదు. అమరావతి రాజధానిలో పెట్టుబడులు పెట్టినటువంటి మీడియా సంస్థల యజమానులను పవన్ అడుగుతున్నాడు. ఈ మీడియా సంస్థలన్నీ చంద్రబాబుకు బాగా ఉదేవే. నిజాలను అపద్దాలుగా ప్రచారాలు చేసేవి. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని వెలుగులోకి రాకుండా ఎల్లోమీడియా అడ్డుకుంటోంది. అమరావతిలోని 29 గ్రామాల రైతులకు చంద్రబాబు చేసినటువంటి మోసాలను కప్పేసి, అమరావతి రాజధాని చంద్రబాబుతోనే సాధ్యం. ఆయనైతేనే చేస్తారనే బాకాలు ఊదే ఛానళ్లు అవి. వన్ ఎల్లో మీడియా



చేతుల్లో ఉన్నారు. వారి అజెండానే పవన్‌అజెండా. వందమాటలు వైఎస్‌ఆర్‌సిపి తిట్టినా ఒక మాట కూడా టిడిపి తిట్టడు. అందుకోసమే దత్తపుత్రుడు సినిమాలు తీసుకుంటూ సమయం దొరికినప్పుడు అమరావతికి అనుకూలంగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతాడు. వైఎస్ జగన్‌ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆదాయాల్ని పెంచుతూ దుబారా లేకుండా చేస్తున్నారు. గత ప్రభుత్వంట మాదిరి అమరావతిలో చదరపు అడుగు 10వేల ఖర్చు పెట్టించ లేదు. టిడ్కో ఇళ్ల నిర్మాణాల్లో చదరపు అడుగుకు 2200 ఖర్చు పెట్టించలేదు. నిజాయితీగా దోపిడిని అరికటడుతున్నాడు కాబట్టే సంక్షేమ పథకాల ద్వారా పేదల బ్యాంకు ఖాతాల్లోరూ.2లక్షల కోట్లు జమా చేసి వారిని ఆర్థికంగా దుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిసిసిఐ కొత్త అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీ




**ముంబయి:** బిసిసిఐ కొత్త అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీ నియమితుడయ్యాడు. సౌరభ్‌గంగూలీస్థానంలో బిన్నీని బిసిసిఐ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ముంబయిలోని తాజ్ హోటల్‌లో జరిగిన బిసిసిఐ వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా బిన్నీని అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లుప్రకటించారు. ప్రపంచంలోనే ధనిక క్రికెట్‌బోర్డుగా పేరుపొందిన బిసిసిఐకి 36వ అధ్యక్షుడుగా బిన్నీ ఎన్నికయ్యారు. 1983లోప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో బిన్నీ కీలకసభ్యుడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో 18 వికెట్లుతీసిన అతడు టీమిండియా తొలిసారి ప్రపంచకప్ గెలవడంలో కీలకంగా నిలిచాడు. 67 ఏళ్ల బిన్నీ కర్ణాటక క్రికెట్‌సంఘం అధ్యక్షుడిగాను పనిచేసాడు. 2000వ సంవత్సరంలో అండర్19 ప్రపంచకప్ గెలిచిన జట్టుకు బిన్నీ కోచ్‌గా వ్యవహరించారు. బెంగాల్‌టీమ్‌కోచ్‌గా కూడాపనిచేసారు.

సందీప్‌పాటిల్ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో బిన్నీ కమిటీ సభ్యుడిగా పనిచేసారు. ఆయన కుమారుడు స్టువర్ట్‌బిన్నీకి జాతీయ జట్టులో చోటు కల్పించే విషయమై సెలక్టర్లు చర్చిస్తున్న సమయంలో ఆయన సెక్షన్ కమిటీనుంచి తప్పుకున్నారు. గంగూలీ మరోసారి బిసిసిఐ అధ్యక్షపదవిలోకొనసాగాలని భావించినా బిసిసిఐ అందుకు అంగీకరించలేదు. దాదాకు ఐపిఎల్ ఛైర్మన్ పదవిని ఆఫర్‌చేసినా ఆతడు సున్నితంగా తిరస్కరించాడు. దీనితో గంగూలీకి బదులు అరుణ్‌సింగ్ దుమాల్‌ను ఐపిఎల్ ఛైర్మన్‌గా నియమించారు. బిసిసిఐ అధ్యక్షపదవినుంచి వైదొలిగిన గంగూలీ బెంగాల్‌క్రికెట్‌సంఘం అధ్యక్షపదవికి పోటీచేస్తానని ఇప్పటికే ప్రకటించాడు. ఇక బిసిసిఐ కార్యదర్శిగా జైషా మరోసారి ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడుగా రాజీవ్‌శుక్లా, సంయుక్త కార్యదర్శిగా దేవజిత్ సైకియా, కోశాధికారిగా ఆశిష్‌షెలార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.




# యుఎఇపై శ్రీలంక విజయం

## 79 పరుగుల తేడాతో అరబ్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో శ్రీలంక జట్టు పుంజుకుంది. నమీబియాతో జరిగిన తొలిమ్యాచ్‌లో 55 పరుగుల తేడాతో ఓడిపోయిన శ్రీలంక టీమ్ మంగళవారం యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదటిరౌండ్ చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో ఢీకొనాల్సి వస్తోంది. ప్రధాన టోర్నీకి అర్హత సాధించాలంటే ఈమ్యాచ్‌లో లంకజట్టు గెలిచి తీరాలి. మంగళవారం నాటి మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఎలంక టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానాకి 152 పరుగులకేపరిమితం అయింది. టీమ్‌లో ఓపెనర్ నిశాంక 60 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్స్‌లతో కలిపి 74 పరుగులు చేసాడు. మరో ఓపెనర్ కుశాల్‌మెండిస్ 189, భానుక రాజపక్సె ఐదుపరుగులుమాత్రమే చేయగా అసలంక, కెప్టెన్ షనక పరుగులు లేకుండానే వెనుదిరిగారు .చివరిలో హసరంగ ఎనిమిది, కరుణరత్నె ఎనిమిది పరుగులతో తేలిపోయారు. యుఎఇ బౌలర్లలో కార్తీక్ మెయ్యప్పన్ హ్యాట్రిక్ వికెట్ల తీయగా జహీర్‌ఖాన్‌రెండు, అఫ్జల్‌ఖాన్, ఆర్యాన్ చెరో వికెట్‌తీసారు. 153 పరుగుల లక్ష్యఛేదనలో యుఎఇ టీమ్ తేలిపోయింది. జట్టులో ఏకంగా ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌స్కోరుకు ఔట్ అయ్యారు. అయాన్ అఫ్జల్‌ఖాన్ 19 పరుగులుచేసి టాప్ స్కోరరుగా నిలిచాడు. ఎలంక బౌలర్లలో హసరంగా, దుష్మంత్ చమీరా చెరోమూడు వికెట్లు తీయగామహేష్ తీక్షణ రెండు వికెట్లు తీసాడు. దాంతో చివరికి యుఎఇ టీమ్ 17.1 ఓవర్లలో 73 పరుగులకే ఆలౌట్ అయింది.

# మహిళల ఐపిఎల్‌కు బిసిసిఐ గ్రీన్‌సిగ్నల్!




**ముంబయి:** మహిళల ఐపిఎల్‌కు సంబంధించి చిరకాలంగా ఎదురుచూస్తున్న గుడ్‌న్యూస్ మంగళవారం ప్రకటించారు. ఐపిఎల్ వుమన్ నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నట్లు బిసిసిఐ అధికారికంగాప్రకటించింది. బిసిసిఐ 91వ సాధారణ వార్షిక సమావేశంలో ఈ విషయమై తుదినిర్ణయం తీసుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా భారత్‌లో మహిళల క్రికెట్‌కు క్రమేపీ ఆదరణపెరుగుతోంది. కామన్‌వెల్త్‌క్రీడలనుంచి తాజాగా ముగిసిన ఆసియాకప్‌వరకూ మహిళలక్రికెట్ మ్యాచ్‌లకు ఊహించని విధంగా టీఆర్పీ వచ్చింది. మ్యాచ్‌లుచూసేందుకు జనాలు స్టేడియంలకు ఎగబడ్డారు. దీనితో ఈ ఊపును క్యాష్ చేసుకోవాలని భావించిన బిసిసిఐ వుమన్స్ ఐపిఎల్‌కు పచ్చజెండా ఊపింది. చాలాకాలంగాప్రచారంలో ఉన్న విధంగా మహిళల ఐపిఎల్ వచ్చే ఏడాదినుంచేప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

తొలి ఎడిషన్‌ను ఐదుజట్లతోస్టార్ట్‌చేయాలని బిసిసిఐ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. లీగ్‌ప్రారంభ తేదీ తదితర వివరాలు త్వరలో వెలువడే ఛాన్స్ ఉంది. కాగా భారత్‌లో మహిళల క్రికెట్‌కు సంబంధించి టి20 చాలెంజ్ టోర్నీ జరుగుతున్న సంగతి తెలిసిందే. 2018లో ప్రారంభం అయిన ఈ టోర్నీలోమూడు జట్లు వెలాసిటీ, ట్రయల్‌బ్లేజర్, సోపర్‌నోవాస్ జట్లు పాల్గొంటున్నాయి.

# అండర్17 ఫుట్‌బాల్

## వరల్డ్ కప్ నుంచి భారత్ ఔట్

**న్యూఢిల్లీ:** అండర్17 మహిళల ఫుట్‌బాల్‌ప్రపంచకప్ 2022లో భారత అధ్యాయం ముగిసింది. టోర్నీమొత్తంలో భారత్ యువతులు ఒక్క గోల్‌కూడా చేయకుండా నిష్క్రమించారు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కనీస పోరాటంకూడా చేయకుండా ప్రత్యర్థులకు దాసోహంఅయ్యారు. తొలిమ్యాచ్‌లో అమెరికా చేతిలో 0:8 తేడాతో ఓటమిపాలయిన భారత అమ్మాయిలు ఆ తర్వాత మొరాకో చేతిలో 0:3 తేడాతో చివరి మ్యాచ్‌లో బ్రెజిల్‌చేతిలో 0:5 తేడాతో చిత్తయ్యారు. ఆతిథ్యజట్టు హోదాలో మెగా టోర్నీకి అర్హత సాధించిన భారత్‌కనీసపోటీ కూడా ఇవ్వకుండా పేలవమైన ఆటతీరుతోనిష్క్రమించడంతో ఫాన్స్ నిరాశకు గురయ్యారు. ఇకటోర్నీలో గ్రూప్ ఎలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఓడిన భారత్ చివరిస్థానంలో నిలిచింది. అమెరికా అగ్రస్థానంలోను, బ్రెజిల్, మొరాకోజట్లు 2,3స్థానాల్లో నిలిచాయి.

ఈ టోర్నీలో మొత్తం 16జట్లు పాల్గొనగా చెరినాలుగు జట్లు నాలుగుగ్రూప్లుఉగా విభజించారు. గ్రూప్ నుంచి జర్మనీ, నైజీరియా, గ్రూప్‌సినుంచి కొలంబియా, స్పెయిన్‌గ్రూప్‌డినుంచి జపాన్ టాంజానియా తొలిరెండు స్థానాల్లోఉన్నాయి.




# ఆసియాకప్ పాక్‌లో నిర్వహిస్తే

## భారత్ వెళ్లబోదు: జైషా



**ముంబయి:** పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది నిర్వహించనున్న ఆసియాకప్ 2023లో భారత్‌జట్టు పాల్గొన బోదని బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రకటించారు. ముంబయిలో మంగళవారం జరిగిన బిసిసిఐ 91 వార్షిక సమావేశం అనంతరం ఆయన మీడియాతోమాట్లాడారు. వచ్చే ఏడాది ఆసియాకప్ పాకిస్థాన్‌లో ఆడకుండా తటస్థ వేదికపై ఆడవచ్చని అన్నారు. ప్రస్తుతం ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌చీఫ్‌గా కూడా ఉన్న షా పాక్‌లో ఆసియాకప్ నిర్వహిస్తే భారత్ పాల్గొనదని స్పష్టంచేసారు. ఈఅంశంపై ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉందని, ఆసియాకప్ తటస్థ వేదికపై జరుగుతుందని, తాను ఎసిసి అధ్యక్షుడిగానే ఈ వ్యాఖ్యలుచెపుతున్నానని, మేం అక్కడికి వెళ్లబోమని వారు ఇక్కడికి రారని, గతంలో కడూఆ ఆసియాకప్‌లు తటస్థ వేదికలపైనే నిర్వహించామని చెప్పారు. ఇక భారత్ చివరిసారిగా 2006లో పాక్‌లోపర్యటించింది. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలుపెరగడంతో 2012:13నుంచి భారత్ పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడలేదు. ప్రపంచస్థాయి టోర్నీలు ఆసియాకప్‌ల్లో మాత్రమే పరస్పరం పోటీపడుతున్నాయి.భారత్‌పాక్‌లు చివరిసారిగా యుఎఇలో 2022 టి20 ఆసియాకప్‌లో తలపడ్డాయి. ఈనెల 23న టి20 ప్రపంచకప్‌లోకూడామరోసారి దాయాదులపోరు జరుగుతుంది.

# ఇండియన్ రైల్వే ఆదాయం రూ.2,500కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఇండియన్ రైల్వేస్ తన దగ్గర ఉండే స్క్రాప్ విక్రయం ద్వారా రూ.2,500 కోట్లు ఆదాయాన్ని పొందినట్లు భారతీయ రైల్వే వెల్లడించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి 6 నెలల్లో వచ్చిన ఆదాయం మాత్రమే ఇది. గత ఆర్థిక సమయంలో ఇదే కాలంతో పోలిస్తే ఇది దాదాపు 28.91శాతం ఎక్కువని సంస్థ నివేదించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రైల్వేలు పాత వస్తువుల విక్రయం ద్వారా రూ.4,400 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వేలం ద్వారా ఆన్‌లైన్‌లో దీనిని చేపడుతున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. పని చేయని స్క్రాప్ అమ్మడం అనేది నిరంతర ప్రక్రియగా ఉంది. రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకారం, 2022-23లో ఐరన్ స్క్రాప్ 3,93,421 మెట్రిక్ టన్నులకు విక్రయించబడింది. రైల్వే బోర్డు సాధారణంగా నిర్మాణ, గేజ్ మార్పిడి ప్రాజెక్టులలో ఉపయోగించే మెటీరియల్‌లు పనిచేయనప్పుడు వాటిని స్క్రాప్‌గా విక్రయిస్తుంది. ఇదే క్రమంలో దేశంలో మొదటిసారిగా హిండాల్కో తయారుచేసిన అల్యూమినియం ఫ్రైట్ రైలు ర్యాక్‌లను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. అల్యూమినియం రాక్‌లు సరకు రవాణాకు ఆధునీకరించే లక్ష్యంతో అభివృద్ధి చేయబడ్డాయి. భారతీయ రైల్వేలకు అధిక కార్బన ఉద్గారాలను తగ్గిస్తుందని హిండాల్కో అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ రాక్‌లు ప్రస్తుతం ఉన్నరాక్‌ల కంటే 180 టన్నుల తేలికైనవి. అయితే ఇది 5-10శాతం ఎక్కువ బరువును మోయగలవు. ఇది భవిష్యత్తులో స్క్రాప్ అమ్మకాలను తగ్గిస్తుందని తెలుస్తోంది.



# డిజిటల్ గోల్డ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత

**ముంబై, అక్టోబరు 18:** ఈ మధ్యకాలంలో డిజిటల్ గోల్డ్‌కు ప్రాధాన్యం పెరిగింది. బంగారంపై పెట్టుబడులు పెట్టడానికి ఉన్న ఎన్నో మార్గాల్లో డిజిటల్ గోల్డ్ కూడా ఒకటి. ఫోన్ పే, పేటిఎంతో పాటు ఎన్నో వేదికలు డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు వీలు కల్పిస్తున్నాయి. మార్కెట్ రేటు ఆధారంగా డిజిటల్ గోల్డ్‌ను కొనుగోలు చేసుకుని, విక్రయించుకోవచ్చు. ఈ సంస్థల్లో కొనుగోలు చేసిన డిజిటల్ గోల్డ్ వ్యాలెట్లలో స్టోర్ అవుతుంది. ఈ కొనుగోలు విలువకు సరిపడా భౌతిక బంగారాన్ని సేఫ్ గోల్డ్ తదితర సంస్థలు వోల్ట్‌లలో నిల్వ చేస్తాయి. కావాలంటే డిజిటల్ గోల్డ్‌ను భౌతిక బంగారం రూపంలో డెలివరీ తీసుకోవచ్చు. అయితే ఇలా కొనుగోలు చేసిన డిజిటల్ గోల్డ్‌పై రాబడి అందించే ఓ పథకాన్ని సేఫ్ గోల్డ్ అందిస్తోంది. మీ వద్దనున్న డిజిటల్ గోల్డ్ లీజుకు ఇస్తే చాలు, కస్టమర్లు నేరుగా జ్యుయెల్లర్స్‌కు తమ డిజిటల్ గోల్డ్‌ను లీజుకు ఇచ్చే సదుపాయాన్ని సేఫ్ గోల్డ్ తీసుకొచ్చింది. ఎంత కాలానికి లీజుకు ఇస్తున్నారనే దానిపై రాబడి ఆధారపడి ఉంటుంది. ఒక కస్టమర్ కనీసం అర గ్రాము నుంచి గరిష్టంగా 20 గ్రాముల వరకు లీజుకు ఇచ్చుకోవచ్చు. 30 రోజుల నుంచి 360 రోజుల కాలాన్ని ఎంచుకోవచ్చు. అయితే తమ ప్లాట్‌ఫామ్‌పై ఎక్కువ లీజులు 90-180 రోజుల కాలానికి ఉంటున్నట్లు సేఫ్ గోల్డ్ అంటోంది. వార్షిక రాబడి 3-6 శాతం మధ్య ఉంటుంది. ప్రతి నెలా ఈ వడ్డీ ఆదాయం కస్టమర్ డిజిటల్ గోల్డ్ అకౌంట్‌కు డిజిటల్ గోల్డ్ రూపంలోనే జమ అవుతుంది.



# దీపావళి బోనస్ ప్రకటించిన మహారాష్ట్ర సీమ్‌లెస్

**ముంబై, అక్టోబరు 18:** దీపావళికి ముందు స్టాక్ మార్కెట్లో బోనస్ షేర్ల కోలాహలం నడుస్తోంది. చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు ఉచితంగా షేర్లను అందిస్తున్నాయి. మహారాష్ట్ర సీమ్‌లెస్ కంపెనీ బోర్డ్ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించింది. ఈ వివరాలను సెబీకి తెలియచేసింది. ఈ నిర్ణయం వివరాలు బయటకు రావడంతో మార్కెట్లో కంపెనీ షేర్లు రెండు శాతం పడిపోయాయి. కంపెనీ స్టాక్ మార్కెట్‌కు ఇచ్చిన సమాచారం ప్రకారం, ఇన్వెస్టర్లు కలిగి ఉన్న ఒక్కో షేరుకుగాను మరో షేరును ఉచితంగా అందించాలని నిర్ణయించింది. అయితే బోన్ షేర్ల విషయంలో రికార్డ్ తేదీని కంపెనీ ప్రకటించలేదు. దీపావళి నాటికి కంపెనీ రికార్డ్ తేదీని ప్రకటించవచ్చని తెలుస్తోంది. అయితే స్టాక్ స్ప్లిట్ గురించి కూడా బోర్డు చర్చకు వచ్చినప్పటికీ దానిని ఆమోదించలేదు. ఈ యేడాది స్టాక్ మార్కెట్లో కంపెనీ పనితీరు బాగానే ఉంది. 2022లో మల్టీబ్యాగర్ మహారాష్ట్ర సీమ్‌లెస్ షేరు ధర రూ.518.70 నుంచి రూ.860 స్థాయికి పెరిగింది. ఈ క్రమంలో షేర్ దాదాపు 62 శాతం మేర పెరిగింది. అలాగే గడచిన 6 నెలల కాలంలో 45శాతం వృద్ధి చెందింది. ఎన్ఎస్ఇలో స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.910గా ఉంది. మహారాష్ట్ర సీమ్‌లెస్ స్టీల్ పైపులు, ట్యూబులను తయారు చేసే కంపెనీ. ఇది డిపి జిందాల్ గ్రూప్ కంపెనీ. కంపెనీ పెట్రో కెమికల్ కంపెనీలకు అవసరమైన ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఈ సంస్థ 1988లో స్థాపించబడింది. ముంబై సమీపంలో 100 ఎకరాల్లో కంపెనీ తయారు ప్లాంట్ కలిగి ఉంది. కంపెనీ అవసరాల కోసం భారీ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ కలిగి ఉంది.




# కంపెనీ బోర్డుల్లో మహిళలదే హవా!

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** దేశీయంగా కంపెనీల బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోంది. గడచిన దశాబ్ద కాలంలో 18శాతానికి చేరుకుంది. 2013లో ఇది 6శాతంగా ఉండేది. 4,500 మంది పైచిలుకు డైరెక్టర్లు ఉన్న నిఫ్టీ 500 కంపెనీలు, బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటా విశ్లేషణ ఆధారంగా కన్సల్టెన్సీ సంస్థ ఈవై రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. కంపెనీల చట్టంలో తప్పనిసరి చేసిన ఫలితంగానే బోర్డుల్లోమహిళల ప్రాతినిధ్యం పెరిగిందని నివేదిక పేర్కొంది. నిఫ్టీ 500లోని 95 శాతం కంపెనీల బోర్డుల్లో ఒక మహిళ ఉన్నారని వివరించింది. అయితే మహిళా చైర్‌పర్సన్‌లు ఉన్న కంపెనీల సంఖ్య 5 శాతం కన్నా తక్కువేనని పేర్కొంది. బోర్డుల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడంపై కంపెనీలు ఆసక్తిగానే ఉన్నప్పటికీ, ప్రయత్నాలు అంత వేగంగా పురోగమించడం లేదని వివరించింది. చారిత్రకంగా చూస్తే భారతీయ సంస్థల బోర్డుల్లోని మహిళలకు ఎక్కువగా ఫిర్యాదుల పరిష్కారం, కార్పొరేట్ సోషల్ సిఎస్ఆర్ కమిటీల్లోనే చోటు దక్కుతూ వస్తోందని, అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతోందని ఈవై తెలిపింది.




# వడ్డీరేట్లను పెంచిన యాక్సిస్ బ్యాంకు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రైవేట్ రంగ దిగ్గజం యాక్సిస్ బ్యాంకు వివిధ రుణాలపై ప్రభావం చూపే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును (ఎంసిఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. సవరించిన రుణ రేట్లు మంగళవారం నుంచే అమలవుతాయని బ్యాంకు తెలిపింది. అధికారిక వివరాల ప్రకారం, ఓవర్‌నైట్ నుంచి మూడేళ్ల కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్ఆర్ రేటు సవరించిన తర్వాత 8.15శాతం నుంచి 8.50శాతం మధ్య ఉండనుంది. ఇందులో మూడు నెలల ఎంసిఎల్ఆర్‌పై 8.25శాంత, ఆరు నెలల ఎంసిఎల్ఆర్ 8.30శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా వినియోగదారులు తీసుకునే రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలవ్యవధి కలిగిన ఎంసిఎల్ఆర్ 8.35 శాతానికి పెరిగింది. 2యేళ్ల కాలపరిమితికి 8.25 శాతంగా నిర్ణయించారు.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, అక్టోబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. మార్కెట్లు ఆరంభంలోనే లాభాలను కనబరచాయి. అదే ధోరణి రోజంతా కనిపించింది. ఒకదశలో సెన్సెక్స్ 59వేల మార్క్‌ను అధిగమించింది. చివరికి సెన్సెక్స్ 550 పాయింట్లు పుంజుకుని 58,960 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 175 పాయింట్లు పెరిగి 17,486 పాయింట్ల వద్ద స్థిరపడింది. దీనికి కారణంగా అంతర్జాతీయ సంకేతాలు, ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో మార్కెట్లు సానుకూలంగా కొనసాగాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటి, ఎఫ్ఎంసిజి రంగాలు లాభాలను సాధించాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, ఐషర్ మోటార్స్, నెస్లే ఇండియా, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, బ్రిటానియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అయితే మారకంలో రూపాయి విలువ 82.36 రూపాయల వద్ద స్థిరపడింది.




# మైక్రోసాఫ్ట్‌లో వెయ్యి మందికి ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 18:** ప్రపంచవ్యాప్తంగా ఐటి కంపెనీల్లో తొలగింపులు కొనసాగుతున్నాయి. టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ తాజాగా వెయ్యి మంది ఉద్యోగులను తొలగించింది. పలు డివిజన్ల నుంచి ఉద్యోగులు ఉద్వాసనకు గురయ్యారు. దీంతో పలువురు ఉద్యోగులు ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో తాము తొలగింపునకు గురైనట్లు పోస్టులు పెడుతున్నారు. మైక్రోసాఫ్ట్ తనను తొలగించినట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వద్ద పనిచేసే వర్క్ సూపర్ వైజర్ కేపీలెమ్మన్ ప్రకటించారు. మైక్రోసాఫ్ట్‌లో ఆమె చాలా సీనియర్. అంతేకాకుండా తాజాగా ఉద్వాసనకు గురైన వారిలో ఎక్కువ మంది దీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారే ఉన్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ అధికార ప్రతినిధి స్పందిస్తూ, అన్ని సంస్థల మాదిరే మేము కూడా మా ప్రాధాన్యతలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉంటాం. దానికి తగినట్లు మార్పులు చేస్తుంటామని అన్నారు. మైక్రోసాఫ్ట్‌కు ప్రపంచ వ్యాప్తంగా 1.8 లక్షల మంది ఉద్యోగులు ఉంటే, అందులో ఒక శాతాన్ని తగించుకోవాలన్నది సంస్థ లక్ష్యంగా ఉంది. మార్క్ జుకెన్‌బర్గ్‌కు చెందిన మెటా కూడా సుమారు 15శాతం మందిని తొలగించే ప్రతిపాదనతో ఉన్నట్లు తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14